అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 12-10-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 284 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

పాఠకులకు, ప్రకటనకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు



దసరా పండుగ సందర్భంగా శనివారం కార్యాలయానికి సెలవు. ఆదివారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.

- చీఫ్ జనరల్ మేనేజర్, నవతెలంగాణ

వర్గీకరణ కమిషన్ ఛైర్మెన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్

- మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకే
- షెడ్యూల్ కులాల శాఖ జీవో జారీ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఈ కమిషన్‌కు ఛైర్మెన్‌గా 2023 వరకు తెలంగాణ హైకోర్టు జడ్జిగా పనిచేసి రిటైరైన జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించింది. ఈ మేరకు శుక్రవారం జీవో నెంబరు 8ని విడుదల చేసింది. షెడ్యూల్ కులాలకు సంబంధించి వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేయాలని కమిషన్‌కు సర్కారు సూచించింది. అనంతరం సిఫారసులు చేయాలని కమిషన్‌ను కోరింది. ఈమేరకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్ ఉత్తర్వుల్లో...13లో

సమగ్ర కులగణనపై ఉత్తర్వులు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడి
- సర్వే బాధ్యత ప్రణాళిక శాఖకు అప్పగింత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో సమగ్ర కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్టు జీవోలో పేర్కొంది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే చేయనున్నట్టు ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. సర్వే బాధ్యతను ప్రణాళికశాఖకు అప్పగించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, ఇతర బలహీన వర్గాలకు సామాజిక, ఆర్థిక, విద్యా ఉద్యోగ, రాజకీయ అవకాశాలను మెరుగుపరిచేందుకు వీలుగా సర్వే చేయాలని రాష్ట్ర మంత్రివర్గం ఈ ఏడాది ...13లో

పార్టీలో నేను చెప్పిందే ఫైనల్

హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరిగాదు



- రిటైనింగ్ వాల్‌తో మూసీని సుందరీకరించొచ్చు
- బీఆర్ఎస్‌తో కలిసిపోం.. విడిగానే మా పోరాటం
- 370 పునరుద్ధరించే ప్రసక్తే లేదు
- జమ్మూకాశ్మీర్‌లో ఆశించిన దానికంటే ఎక్కువే సాధించాం :

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

6లో..

కొండా సురేఖను తప్పించం



- ఆమె ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదు
- మూసీ ప్రక్షాళన ఆగదు...హైడ్రా వెనక్కి తగ్గదు
- బీఆర్ఎస్ పదేండ్లలో వందేండ్ల దోపిడీకి పాల్పడింది
- తాత్కాలికంగా చేరికలకు బ్రేక్
- కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం...అపోహలొద్దు :

టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

5లో..

కులాల అంతరాలు తొలగాలి

మత విద్వేషాలకు తావివ్వొద్దు

- పేదలందరికీ మెరుగైన విద్యనందించడమే లక్ష్యం
- పేదలు బానిసలు కావొద్దు.. భావితరాలకు వెలుగవ్వాలి
- గత పాలకులు పేదలను గొర్రెలు, బర్రెల కాపరులను చేసిండ్రు
- కేసీఆర్ బడులను మూసిండు.. బంగళాలు నిర్మించుకుండు.. : కొందుర్గులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 28 నియోజకవర్గాల్లో క్యాంపస్‌లు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, కొందుర్గు


కుల మతాల మధ్య వైషమ్యాలు తొలగిపోవాలని, అదే తమ విధానమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ కుటుంబ సభ్యులే రాజ్యాలు ఏలాలన్నది కేసీఆర్ విధానమని సీఎం ఎద్దేవా చేశారు. 'మీ పిల్లలు రాజ్యాలు ఏలాలి కానీ.. పేదల పిల్లలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలా..' అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. బలహీన వర్గాలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోన్నదని సీఎం తెలిపారు. కుల, మత అంతరాలు తొలిగి సమాజంలో మార్పు రావాలన్న ఉద్దేశంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన విద్య, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని.. అందుకు అంకిత భావంతో కట్టుబడి పని చేస్తున్నామని స్పష్టంచేశారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో శుక్రవారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సీఎం, రాష్ట్ర మంత్రులు ...5లో

జపాన్ సంస్థ నిహాన్ హిడాంక్యోకు నోబెల్

అణుదాడి బాధితుల పక్షాన సంస్థ పోరాటం



స్టాక్‌హోం: ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి -2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థను వరించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు కృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. "హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించడానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించుకునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణయించాం' అని నోబెల్ బృందం...13లో



దసరా స్పెషల్ తాగుతూ..తూలుతూ



10 రోజుల్లో సర్కారుకి ఇచ్చిన ఆదాయం రూ.713.25 కోట్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ఆబ్కారీ శాఖ దసరా నవరాత్రుల సందర్భంగా పదిరోజుల్లో రూ.713.25 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. గత ఏడాదితో పోలిస్తే రూ.10 కోట్లు అదనంగా సంపాదించింది. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున డ్రై డే కావడంతో కొంత ఆదాయం తగ్గినట్టు ఆబ్కారీ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇక దసరా పండుగకు ముక్క, చుక్క కామన్ కావడంతో మద్యపాన ప్రియులు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. సర్కారుకు ఆదాయం పెంచడంపైనే దృష్టినిలిపారు. వారికి ఎక్కడా ఎలాంటి లోటు రాకుండా అబ్కారీ శాఖ కూడా ...13లో

ఇదీ మందు అమ్మకాల లెక్క (లక్షల కేసెస్)

సెప్టెంబర్ మాసంలో...	2024లో..	2023లో..
ఐఎమ్ఎల్ కేసెస్	28.82	26.46
బీర్ కేసెస్	39.77	40.07
మొత్తం అమ్మకాలు (రూ.కోట్లలో)	2,838.92	2,640.33
అక్టోబర్ నెల తొలి పదిరోజుల్లో అమ్మకాలు		
ఐఎమ్ఎల్ కేసెస్	7.03	6.61
బీర్ కేసెస్	12.18	12.99
మొత్తం అమ్మకాలు (రూ.కోట్లలో)	713.25	703.02





2లో..

తమిళనాడులో రైలు ప్రమాదం

- గూడ్స్ ట్రైన్‌ను ఢీకొట్టిన దర్భంగా ఎక్స్‌ప్రెస్
- పట్టాలు తప్పిన 13 బోగీలు
- 19 మందికి గాయాలు

నేటి నుంచి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు


ఉత్తర్వులు జారీ



13లో..

సీఏఏ లబ్దిదారుల వివరాల్లేవ్

కేంద్ర హోం శాఖ



13లో..



తమిళనాడులో రైలు ప్రమాదం



చెన్నై : తమిళనాడులోని చెన్నై శివారులో శుక్రవారం రాత్రి రైలు ప్రమాదం జరిగింది. తిరువళ్లూరు సమీపంలోని కవరైప్పెట్టై వద్ద ఆగివున్న గూడ్స్ రైలును మైసూర్ - దర్భంగా బాగమతి ఎక్స్‌ప్రెస్ వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు బోగీల నుంచి మంటలు చెలరేగాయి. 13 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. 19 మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. తమిళనాడు మంత్రి ఎస్ఎం నాసర్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. 19 మందిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని, 16 మందికి స్వల్పగాయాలయ్యాయని మంత్రి చెప్పారు. సమాచారం అందుకున్న వెంటనే రైల్వే అధికారులు, సహాయక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అధికారులు అంబులెన్స్‌లు, రెస్క్యూ వాహనాలను అందుబాటులో ఉంచారు. ప్రయాణికులను సురక్షితంగా తరలించేందుకు వీలుగా బస్సులు, తాగునీరు వంటి మౌలిక వసతులను సిద్ధం చేసినట్టు తిరువళ్లూరు జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ప్రమాదంతో నెల్లూరు - చెన్నై మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. పలు రైళ్లను దారిమళ్లించారు.

ప్రమాదం ఎలా జరిగింది?

శుక్రవారం రాత్రి 8.27 గంటల సమయంలో పొన్నేరి స్టేషన్ దాటిన రైలుకు కవరైప్పెట్టై స్టేషన్‌లో మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఆ స్టేషన్‌లోకి ప్రవేశిస్తున్న సమయంలో భారీ కుదుపు ఏర్పడినట్లు రైలు సిబ్బంది గుర్తించారు. అనంతరం మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన రైలు లూప్ లైన్‌లో వెళ్లి ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టినట్టు అధికారులు తెలిపారు.

2024లో రైల్వే ప్రమాదాలు

- **17 ఫిబ్రవరి 2024:** ఢిల్లీలోని సరాయ్ రోహిల్లా సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది, ఇందులో ఒకరు మరణించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడి గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.10 మార్చి 2024: విశాఖపట్నం-భవానీపట్న ప్యాసింజర్ ప్రత్యేక రైలు (08504) కొత్తవలస రైల్వే స్టేషన్ సమీపంలో డౌన్‌లైన్ లూప్ నుంచి బయలుదేరుతున్నప్పుడు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగనప్పటికీ రైల్వే సర్వీసుల్లో జాప్యం జరిగింది.మార్చి
- **18, 2024:** సబర్మతి ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టింది, ఇందులో చాలా మంది ప్రయాణికులు గాయపడ్డారు. సిగ్నల్ లోపం, ట్రాఫిక్ సమన్వయ లోపం కారణంగా ఈ ఘటన జరిగింది.
- **జూన్ 2, 2024:** పంజాబ్‌లోని సిర్హింద్ సమీపంలో లూథియానా-అంబాలా ప్రధాన లైన్‌లో రెండు గూడ్స్ రైళ్లు ఢీకొన్నాయి, ఇందులో ఇద్దరు లోకో పైలట్‌లు గాయపడ్డారు. ఈ ఘటనతో సరుకు రవాణాకు అంతరాయం ఏర్పడింది.
- **17 జూన్ 2024:** కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది, 15 మంది మరణించగా.. 60 మందికి పైగా గాయపడ్డారు.
- **జులై 18, 2024:** ఉత్తరప్రదేశ్‌లోని గోండా-మాన్కాపూర్ ప్రాంతంలో చండీగఢ్-దిబ్రూగఢ్ రైలు కనీసం నాలుగు కోచ్‌లు పట్టాలు తప్పడంతో నలుగురు వ్యక్తులు మరణించారు.
- **30 జులై 2024:** జార్ఖండ్‌లోని ముంబై-హౌరా మెయిల్ పట్టాలు తప్పిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించగా.. 20 మంది గాయపడ్డారు.
- **31 జులై 2024:** పశ్చిమ బెంగాల్‌లోని రంగపాణి రైల్వే స్టేషన్ సమీపంలో రెండు గూడ్స్ రైలు కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు కానీ, సరకుల రవాణాలో మాత్రం తీవ్ర సమస్య ఏర్పడింది.

రాష్ట్రానికి కేంద్రం మొండిచేయి

- మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరోసారి మొండిచేయి చూపడం సరికాదని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ. 100 కోట్లు ఇచ్చి, తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి బీజేపీకి ఇద్దరు మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలున్నారని గుర్తుచేశారు. అయినా రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారని విమర్శించారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఉండి ఉంటే, రాష్ట్రానికి అన్యాయం జరిగేది కాదన్నారు. కేంద్ర బడ్జెట్‌లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేసిందని విమర్శించారు. ఏపీకి అదనపు అడిషనల్ గ్రాంట్ కింద రూ. 15వేల కోట్లు ఇచ్చారని తెలిపారు.

ఏపీకి నిధులు ఇచ్చినందుకు తమకు బాధలేదనీ, రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందనేది తమ ఆవేదన అన్నారు. రాష్ట్రం పట్ల ఇంత వివక్ష ఎందుకు? తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలనీ, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

AUTHUM ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 707, రహేజా సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్, నారిమన్ పాయింట్, ముంబయి-400 021

బ్రాంచ్ ఆఫీసు: నెం.6-3-248/బి/1, భువన్ ఆర్కేడ్, 3వ అంతస్తు, రోడ్ నెం.1, నవీన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-300034

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే, దిగువ సంతకందారుడు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("AIIL") (26.06.2023నాటి అగ్రిమెంట్ ప్రకారం AIILకు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎస్‌బిఎఫ్‌సి") నుండి లెండింగ్ బిజినెస్ యొక్క అసైన్‌మెంట్ ఆఫ్ అగ్రిమెంట్‌ను అనుసరించి రిజల్టింగ్ కంపెనీ) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8తో చదవగల సదరుచట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగారుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేనిలావాదేవీలు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("AIIL")లకు బకాయి మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) క్రింద రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారుల శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు.

క్ర. నెం	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు	డిమాండ్ నోటీసుల తేది	స్వాధీనతా తేది/ స్వాధీనతా స్థితి	డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)
1.	1) సి.నె. గార్డెన్ ఫంక్షన్ హాల్, 2) యాదగిరి కదమంచి, 3) కదమంచి అశోక్, 4) కదమంచి పల్లవి, 5) కదమంచి కవిత, 6) కదమంచి నవీన, 7) కదమంచి శంకరయ్య, రుణ నెంలు :-LLSHYD000383562(PR00705681)	31-05-2021	09-10-2024 లాంఛనప్రాయ స్వాధీనతా	31.05.2021 నాటికి రూ.2,71,95,415/- (రూపాయలు రెండుకోట్ల డెబ్బైఒక లక్షల తొంభైఐదు వేల నాలుగువందల పదిహేను మాత్రమే)

ఆస్తుల వివరణ:

1) బ్లాక్ నెం.7, రాఘవేంద్ర నగర్, నాచారం, జి.హెచ్.ఎం.సి కాప్రా సర్కిల్ పరిధి, ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా ఎస్‌ఆర్‌ఓ ఉప్పల్ పరిధిలోని 90 చ.గ.లు లేదా 75.24 చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.లు 149& 150 లోని ప్లాట్ నెం.లు 7, 8& 9 యొక్క పార్ట్ కలిగిన ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: పాసేజ్, దక్షిణం: పొరుగువారి స్థలం, తూర్పు: ప్లాట్ నెం.లు 7, 8 &9 లో పార్ట్ 1, పడమర: ప్లాట్ నెం.లు 7, 8, &9లో పార్ట్ 3.

2) వెంగిచెర్ల గ్రామం మరియు గ్రామపంచాయత్, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లాలోని 3050 చ.గ.ల పూర్తి విస్తీర్ణంలోని 2420 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.76/9 మరియు 630 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నెం.108లోని ఖాళీ స్థలం మొత్తం భాగం మరియు క్రింది సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ప్లాట్లు, దక్షిణం: 40' వెడల్పాటి రోడ్డు నాచారం నుండి వెంగిచెర్ల వరకు, తూర్పు: ఆర్.మల్లేష్ స్థలం, పడమర: ఆర్.బాల్ మల్లేష్ స్థలం.

తేది: 09-10-2024, ప్రదేశం: రంగారెడ్డి

అధీకృత అధికారి, ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

EDUCATION
* B.TECH, AG. BSC (ICAR), BVSC, BAMS, BHMS, BPT LOW FEE
Ph: 9154097528

మల్లు స్వరాజ్యం అల్లుడు రాంసుందర్‌రెడ్డి మరణం

- సంతాపం తెలిపిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, నవతెలంగాణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


(ఫైల్)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కుమార్తె పాదూరి కరుణ భర్త రాంసుందర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన నల్లగొండ జిల్లాలోని తిప్పర్తి మండలం భట్టు గూడెంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. ఆర్అండ్‌బీ శాఖలో సివిల్ ఇంజినీర్‌గా పనిచేస్తూ వీఆర్ఎస్ తీసుకున్నారు. ఆయనకు ముగ్గురు పిల్లలున్నారు. రాంసుందర్ రెడ్డి మతి పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నవతెలంగాణ జనరల్ మేనేజర్లు భరత్, నరేందర్ రెడ్డి, మేనేజర్ వీరయ్య సంతాపం తెలిపారు. భార్య పాదూరి కరుణ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నవతెలంగాణ సాహితీ సంస్థ నిర్వహిస్తున్న మల్లు వెంకట నరసింహారెడ్డి స్మారక ప్రజా వైద్యశాలకు కరుణ - రాంసుందర్ రెడ్డి కుటుంబం అనేక విధాలుగా సహకరిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాంసుందర్ రెడ్డి మరణం తీరని లోటని వారు తెలిపారు.

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

SAREES

మా వద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణ పేట్ అన్ని రకముల పట్టు చీరలు, బెనారస్, కలకత్తా, సూరత్, ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. మియాపూర్, ఆల్విన్ కాలనీ, హైదరాబాద్. Ph: 7396099834

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

Sree Vigneshwara Colony Welfare and Development Society, Madinaguda, Chandanagar Post, R. R. District, Telangana State (Regd. No. 5093/1999) is conducting important Special GB meeting on 13th Oct 2024 (Sunday), at 11:30 AM onwards in IMA Convention Hall, Koti

ధరల అదుపు ఉత్తదే

- 93.3శాతం మందిలో అసంతృప్తి
- రిజర్వుబ్యాంకు 'కాన్ఫిడెన్స్' సర్వే
- ఉపాధి కల్పన పైనా పెదవి విరుస్తున్న జనం



న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వ పాలనలో అనేక కీలక రంగాలపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరల అదుపు, ఉపాధి కల్పన వంటి అంశాలపై ప్రజల్లో అసంతృప్తి గణనీయంగా పెరుగుతోంది. సాక్షాత్తు రిజర్వు బ్యాంకే ఈ విషయం వెల్లడించింది. ప్రతి రెండు నెలలకోసారి దేశ వ్యాప్తంగా కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ సర్వేను రిజర్వుబ్యాంకు ఇటీవల విడుదల చేసింది. సెప్టెంబర్ ఒకటవ తేది నుండి 10వ తేది వరకు దేశ వ్యాప్తంగా 19 ప్రధాన నగరాల్లో ఈ సర్వే నిర్వహించినట్టు ఆర్బీఐ తెలిపింది. సాధారణ ఆర్థిక పరిస్థితి, ఉద్యోగ, ఉపాధి కల్పన, ధరల స్థితి, సొంత ఆదాయం, ఖర్చులకు సంబంధించి వివిధ తరగతులకు చెందిన ప్రజలను కలిసి అభిప్రాయాలను సేకరించినట్టు ఆర్‌బీఐ తెలిపింది. ఆర్‌బీఐ సిబ్బంది కలిసిన వారిలో 49.2శాతం మంది మహిళలు ఉన్నారు. వీరిలో అత్యధికులు ధరల అదుపు ఉత్తదేనని, సొంత ఆదాయం పెరగకపోగా, ఖర్చులు భారీగా పెరుగుతున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా దాదాపుగా ఇటువంటి పరిస్థితులే కొనసాగుతాయని పలువురు అభిప్రాయపడటం విశేషం.

హద్దుల్లేని ధరలు

తాజాగా విడుదల చేసిన నివేదికలో ధరల పెరుగుదలపై సెప్టెంబర్ నెలాఖరుకు 93.3 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందను అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలపై మార్చి నెలాఖరు వరకు చేసిన సర్వేలో అసంతృప్తి వ్యక్తం చేసిన వారు 89 శాతంగా ఉండటం గమనార్హం. ధరలు ఇప్పుడప్పుడే తగ్గవని, మరింతగా పెరుగుతాయని 82శాతం మది అభిప్రాయ పడ్డారు.

ఉపాధి అవకాశాలపై

ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని 35.5శాతం మంది అభిప్రాయపడ్డారు. గత ఏడాది నవంబర్‌లో ఇదే అంశంపై జరిపిన అభిప్రాయ సేకరణలో 32 శాతం మంది ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడు వారి సంఖ్య మరింతగా పెరిగింది.

ఆదాయంపై అసంతృప్తి

ఖర్చులు పెరుగుతున్నా ఆ స్థాయిలో ఆదాయం పెరగడం లేదను అభిప్రాయం పెద్ద సంఖ్యలో వ్యక్తమవుతోంది. 51.6శాతం మది తమ ఆదాయంలో ఎ మాత్రం ఎదుగు,బదుగు లేదని పేర్కొన్నారు. 24.3శాతం మంది ఆదాయం తగ్గినట్లు చెప్పారు. అదే సమయంలో ఖర్చు మాత్రం గతంతో పోలిస్తే భారీగా పెరిగిందని 80.4శాతం మంది అభిప్రాయపడ్డారు. రానును సంవత్సరంలో ఇదే పరిస్థితి కొనసాగుతుందన్న అభిప్రాయాన్ని అత్యధికులు వ్యక్తం చేశారు.

ద్రవ్యోల్బణంపై..

ద్రవ్యోల్బణంను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని 80.7శాతం మంది పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతోం దను అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం.08/ఎస్ఇ(హెచ్)/జిహెచ్ఎంసి/2024-25/టికాల్ తేది: 10-10-2024

పని పేరు: మరమ్మత్తుల పనులు, **మొత్తం పనుల సంఖ్య:** 1 పని, **అంచనా మొత్తం (రూ.లక్షల్లో)** రూ.92.40 లక్షలు. **బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది/ చివరి తేది& సమయం:** బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది& సమయం: 11.10.2024న ఉ.11.00గం.లు. చివరి తేది& సమయం: 16.10.2024న మ.03.30గం.లు. **అధికారి పేరు& చిరునామా, సెల్ నెం:** పర్యవేక్షక ఇంజనీరు (హౌసింగ్) వారి కార్యాలయం, జిహెచ్ఎంసి, 2వ అంతస్తు, మున్సిపల్ బిల్డింగ్, హరిహర కళాభవన్, సికింద్రాబాద్-500003. ఏదేని విచారణలకు సంప్రదించండి: టి.దీప్తి, ఏఇఇ(హెచ్), జిహెచ్ఎంసి, సెల్ నెం.7337367268, ఇమెయిల్ ఐడి:se12bhkbousing@gmail.com, తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.telangana.gov.in నందు చూడవచ్చును.

సం/- పర్యవేక్షక ఇంజనీరు (హౌసింగ్), జిహెచ్ఎంసి

DIPR R.O.No.5251-PP/CL/ADVT/1/2024-25, Dt: 11.10.2024

కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd)

బ్రాంచ్ ఆఫీస్: ప్లాట్ నెం. 28, భ్రమరాంబిక కాలనీ, బీరంగూడ, ఆర్‌సి పురం, హైదరాబాద్-502032. ఫోన్ నెం.: 08455-280777

ఇ-మెయిల్: ramachandrapuram@canfinhomes.com, CIN NO. L85110KA1987PLC008699

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనలను చూడుము)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్, రామచంద్రాపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకొని కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతలైన శ్రీ నట్రాజ్ వీసం & శ్రీమతి విజయలక్ష్మీ వీసం (రుణగ్రహీతలు) నుండి ఇప్పటి వరకు భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని రూ.37,01,975/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఒక్క వెయ్యి తొమ్మిది వందల డెబ్బై ఐదు మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన తేది: 15-11-2024న అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క రిజర్వు ధర రూ.36,50,000/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల యాభై వేలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము రూ.3,65,000/- (రూపాయలు మూడు లక్షల అరవై ఐదు వేలు మాత్రమే)గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరణ:

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద మేడిపల్లి గ్రామం మరియు మండలం వద్ద మొత్తం 288 చ.గజాలు లేదా 241 చ.మీల భూమి విస్తీర్ణంలో 888 చ.అ.ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాతో కలుపుకొని) మరియు కార్ పార్కింగ్‌తోపాటు 36 చ.గ.లు లేదా 30.09 చ.మీ.ల అవిభాజ్య వాటాగాగల భూమిలో వైట్ కాజిల్ రెండవ అంతస్తులో ఉత్తరం భాగం ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 31, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 32 మరియు 33, దక్షిణం: పొరుగువారి భూమి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్, స్టైయిర్‌కేస్ మరియు లిఫ్ట్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.

తాకట్టు రుణభారాలు: లేవు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలకు అధికారిక వెబ్‌సైట్ కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద లభించును. https://sarfaesi.auctiontiger.net లింకును రెఫర్ చేయండి.

తేది: 11-10-2024, ప్రదేశం: హైదరాబాద్, రామచంద్రాపురం

సం/-అధీకృత అధికారి, కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ప్రొఫెషనల్, కండక్ట్, ఎటిక్వెట్టె అండ్ ఎథిక్స్) రెగ్యులేషన్స్ మరియు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్ 1956 యొక్క సెక్షన్ 20ఎ క్రింద అనుమతించినది., 1, జనవరి 2013 నుంచి 31, డిసెంబర్ 2014 వరకు డిశ్చార్జ్ చేయబడినవి. ఎవరైనా వ్యక్తి, పేషెంట్లు లేదా బంధువులు, లేదా థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్లు మెడికల్ రికార్డ్స్ కాపీ కావలసినవారు, సదరు వ్యక్తి హాస్పిటల్ యొక్క మెడికల్ రికార్డు మేనేజర్‌ను 17, అక్టోబర్ 2024న లేదా ముందుగా సంప్రదించగలరు. చెప్పబడిన తేదీ తర్వాత, రికార్డులు ఏవీ లభించవు.

సుప్రియ
మెడికల్ రికార్డ్స్,
లోటస్ హాస్పిటల్స్

ఆ డబ్బులకు నేనే ప్రత్యక్ష సాక్షిని

- సీఎంకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌంటర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేదలు బర్రెలు, గొర్రెలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గ్‌లో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ప్రతిభావంతులైన బిడ్డలకు క్షణాల్లో లక్షల రూపాయల ఇచ్చేవారనీ, అందుకు తానే ప్రత్యక్ష సాక్షినని తెలిపారు. " సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి ముగ్గురు సాఫ్ట్ బాల్ క్రీడాకారులు తైవాన్ ఇంటర్నేషనల్ టోర్నీకి సెలక్ట్ అయ్యారు. వారి చార్జీలకు ఐదు లక్షల రూపాయలు కూడా మీ అధికారులు ఇవ్వడం లేదంట! ఆ పిల్లలు ఇక గొర్రెలు, బర్రెలు కాయకపోతే ఏం చేస్తారు? కేసీఆర్ టైంలో అయితే ఇలాంటి ప్రతిభావంతులైన బిడ్డలకు క్షణాల్లో లక్షల్లో డబ్బులు పడేవి. దానికి నేనే ప్రత్యక్ష సాక్షిని." అని విమర్శించారు.

కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్ (CanFinHomes Ltd, Sponsor: CANARA BANK)

ఎల్‌బి నగర్ బ్రాంచ్, చిరునామా : 3-11-114, ఫ్లాట్ నెం.2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్టీసీ కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074. ఫోన్ :040-49501072/7625079163. Email : lbnagar@canfinhomes.com. (CIN No.: L85110KA1987PLC008699)

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX - IV - A [see proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకులకు తనఖా చేసిన స్థిరాస్తి విక్రయం కొరకు వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు అస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్‌బి నగర్ బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బకాయి రాబట్టుకొనుటకు తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా వసూలు కొరకు తేది.30.10.2024 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును.

వ. నెం.	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	డిమాండ్ నోటీస్ తేది	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయి మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా స్వభావం	స్థిరాస్తి వివరములు
1.	శ్రీ కాసోజు శ్రీనివాస్, తండ్రి: సోమయ్య కాసోజు, శ్రీమతి రమాదేవి, భర్త: శ్రీనివాస్ కాసోజు	02.05.2024	రూ.33,50,210/- (అక్షరాల ముప్పై మూడు లక్షల యాభై వేల రెండు వందల పది రూపాయలు మాత్రమే)	రూ.34,00,000/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.3,40,000/- (అక్షరాల మూడు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)	భౌతిక	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి గ్రామం, సర్వే నెం.116 భాగం & 17, ప్లాట్ నెం.112,113,114,115,116 & 25 భాగంలో నిర్మితమైన 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా), అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణం 22 చ॥గ॥ (మొత్తం భూమి విస్తీర్ణం 1031 చ॥గ॥లలోని) లోని ప్రియ టవర్స్, 2వ అంతస్తులోని ఇంటి నెం.5-74/207లో గల నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.207. **ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.208, **దక్షిణం:** ఫ్లాట్ నెం.206, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై. **భూమినకు హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.51, **దక్షిణం:** 25' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెంలు.114, 115 & 25 భాగం, **పడమర:** ప్లాట్ నెం.లు.117 & 111. **ఎన్‌కంబ్రెన్స్‌లు : లేవు.**
2.	శ్రీ జల్నా ఆకాష్, తండ్రి: జల్నా రాజు, శ్రీమతి జల్నా నీలిమ, భర్త: జల్నా రాజు	02.05.2024	రూ.22,15,007/- (అక్షరాల ఇరవై రెండు లక్షల పదిహేను వేల ఏడు రూపాయలు మాత్రమే)	రూ.16,00,000/- (అక్షరాల పదహారు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.1,60,000/- (అక్షరాల ఒక లక్షా అరవై వేల రూపాయలు మాత్రమే)	భౌతిక	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి రెవెన్యూ మండలం, బోడుప్పల్ మున్సిపాలిటీ, బోడుప్పల్, హేమ నగర్ కాలనీ, సర్వే నెం.206 నుండి 210 మరియు 212, ప్లాట్ నెం.82, మొత్తం విస్తీర్ణం 266.66 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా భూమి 20.00 చ॥గ॥లలో 550 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో ఎస్‌ఎపి రెసిడెన్సీ, రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.202. **ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం.203, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** 6' వెడల్పు కారిడార్. **భూమినకు హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.83, **దక్షిణం:** ప్లాట్ నెం.81, **తూర్పు:** 25 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.లు.69. **ఎన్‌కంబ్రెన్స్‌లు : లేవు.**
3.	శ్రీ సబ్బాని మల్లికార్జున, తండ్రి: ఎస్.శైలు, శ్రీమతి సబ్బాని రాధ, భర్త: ఎస్.మల్లికార్జున	02.05.2024	రూ.20,96,162/- (అక్షరాల ఇరవై లక్షల తొంభై ఆరు వేల నూట అరవై రెండు రూపాయలు మాత్రమే)	రూ.20,00,000/- (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)	రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే)	భౌతిక	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపాలిటీ, మియాపూర్ గ్రామం, సర్వే నెం.6, ప్లాట్ నెంలు.26,27,28 మరియు 29 భాగం, 650 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో కలిపి), మొత్తం 572 చ॥గ॥లలోని 17 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా భూమి విస్తీర్ణంలో ఫుల్కాండ బాల్ రెడ్డి ఆర్కేడ్, గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-6. **ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఫ్లాట్ నెం.జి-7, **పడమర:** ఫ్లాట్ నెం.జి-5. **భూమినకు హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.25, **దక్షిణం:** ప్లాట్ నెం.29 భాగం, **తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.లు.39,38,37 & 36. **ఎన్‌కంబ్రెన్స్‌లు : లేవు.**
4.	శ్రీ పంజాల నరేందర్, తండ్రి: పి.సత్తయ్య, శ్రీమతి పంజాల జ్యోతి, భర్త: పి.నరేందర్	02.05.2024	రూ.19,99,946/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే)	రూ.17,00,000/- (అక్షరాల పదిహేడు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.1,70,000/- (అక్షరాల ఒక లక్షా డెబ్బై వేల రూపాయలు మాత్రమే)	భౌతిక	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి కప్రా సర్కిల్ బ్లాక్ నెం.4, మల్లాపూర్ గ్రామం, నివాస ప్రాంతాలు, సర్వే నెం.174, మున్సిపల్ డోర్ నెం.3-4-106/జి/102, 450 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో, 15.00 చ॥గ॥ లేదా 15.04 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా భూమితో, 15 చ॥మీ॥ల రిజర్వుడు స్కూటర్ పార్కింగ్‌తో మేఫ్లవర్ పార్క్, బ్లాక్ జి, ఫస్ట్ ఫ్లోర్ నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.102 **ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం:** 4'-0" వెడల్పు దారి, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఫ్లాట్ నెం.101, **పడమర:** ఫ్లాట్ నెం.103. **ఎన్‌కంబ్రెన్స్‌లు : లేవు.**
5.	శ్రీ కుంట్ల మధు గౌడ్, తండ్రి: కె.శ్రీరాములు, శ్రీమతి కుంట్ల మౌనిక గౌడ్, భర్త: కె.మధు గౌడ్	02.05.2024	రూ.25,73,351/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే)	రూ.35,00,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.3,50,000/- (అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	భౌతిక	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, అంకుషాపూర్ గ్రామం మరియు జి.పి, సర్వే నెం.54, ఓపెన్ ప్లాట్ నెం.2, విస్తీర్ణం 223.21 చ॥మీ॥ల యావదాస్తినకు **హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.1, **దక్షిణం:** 25' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.3, **పడమర:** సిద్దిబ్బాది రోడ్డు. **ఎన్‌కంబ్రెన్స్‌లు : లేవు.**
6.	శ్రీ పి.లక్ష్మణ, తండ్రి: పి.లక్ష్మీనారాయణ, శ్రీమతి పి.సరస్వతి, భర్త: పి.లక్ష్మణ	31.01.2024	రూ.17,76,668/- (అక్షరాల పదిహేడు లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	రూ.26,00,000/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.2,60,000/- (అక్షరాల రెండు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	భౌతిక	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి రిజిస్ట్రార్, కీసర మండలం, కప్రా సర్కిల్, జిహెచ్ఎంసి, బృందావన్ హౌసింగ్ కాలనీ, సర్వే నెం.498, ప్లాట్ నెం.51, మున్సిపల్ డోర్ నెం.1-19-66/51/301, 835 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో, అన్ని కామన్ ఏరియాలు, స్టైయిర్‌కేస్, స్టిల్ట్ ఫ్లోర్‌లోని టూవీలర్ పార్కింగ్ మొ॥నవి, అవిభాజ్యపు వాటా భూమి 25.00 చ॥గ॥ (మొత్తం 500 చ॥గ॥లలోని) కృష్ణ సాయి అపార్ట్‌మెంట్స్, మూడవ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.301. **ఫ్లాట్ నకు హద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం.302, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** లాబీ మరియు ఫ్లాట్ నెం.304. **భూమినకు హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.55, **దక్షిణం:** ప్లాట్ నెం.47, **తూర్పు:** ప్లాట్ నెం.52, **పడమర:** 30'-00'8 వెడల్పు రోడ్డు. **ఎన్‌కంబ్రెన్స్‌లు : లేవు.**

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్: (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి, ఈ-వేలంలో పాల్గొనుటకు లింక్: https://sarfaesi.auctiontiger.net

తేది : 12.10.2024, ప్రదేశం : ఎల్‌బి నగర్ (హైదరాబాద్)

సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd)

బ్రాంచి ఆఫీస్: నెం.1-7-96/2, 1వ అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్ట్, ఎ.ఎస్. రావు నగర్, హైదరాబాద్-500062, టి.ఎస్. టెలి నెం. 7625079248.

ఇ-మెయిల్: asraonagar@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన - అనుబంధం-4-ఎ(రూల్ 9(1)కి సంబంధించిన నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎ.ఎస్. రావు నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనం చేసుకొని కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతల నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన తేది: 30-10-2024 న అమ్ముటకు నిర్ణయించడమైనది.

క్ర. సం.	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	డిమాండ్ నోటీసు తేది	11-10-2024 నాటికి బకాయి మొత్తం	రిజర్వు ధర	ధరావతు	ఆస్తి యొక్క వివరములు
1	శ్రీ పి. స్వరూప & శ్రీమతి పి. తేజశ్విని	03.08.2023	రూ. 41,49,918/- (రూపాయలు నలభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల పద్దెనిమిది మాత్రమే)	రూ. 37,00,000/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు మాత్రమే)	రూ. 3,70,000/- (రూపాయలు మూడు లక్షల డెబ్బై వేలు మాత్రమే)	జి.వి.ఆర్.కాలనీ, తట్టిఅన్నవరం గ్రామం, అబ్దుల్లాపూర్మెట్ లేదా మండలం, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ మరియు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం లోని ఆర్‌సిసి రూఫ్‌తో 60.50చ.గ.లు లేదా 50.58చ.మీ.ల యుడిఎస్‌తో పూర్తి గ్రౌండ్ ఫ్లోర్‌లో 599.17చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన121చ.గ.లు లేదా 101.16 చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నెం.లు 10 పార్ట్, 13 పార్ట్, 16, 15 పార్ట్, 17 పార్ట్ మరియు 213 పార్ట్‌ల ప్లాట్ నెం. పార్ట్ (దక్షిణ భాగం) మరియు సర్వే నెం.లు 65/ఏ, 66/ఏ, 67/1/ఏ, 67/2/ఏఏ లోని ప్లాట్ నెం. 20పార్ట్ (దక్షిణభాగం) మరియు ప్లాట్ నెం. 20 భాగం (ఉత్తర భాగం) పై అసంపూర్తి నివాసిత ఇంటి మొత్తం భాగం. **ఇంటి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ 133 పార్ట్ (దక్షిణ భాగం) & ప్లాట్ నెం. 20 పార్ట్ (ఉత్తర భాగం), **దక్షిణం:** ప్లాట్ నెం.20పార్ట్ (దక్షిణ భాగం), **తూర్పు:** 30' వెడల్పురోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 32. **స్థలానికి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 133 పార్ట్ (దక్షిణ భాగం) & ప్లాట్ నెం. 20 పార్ట్ (ఉత్తర భాగం), **దక్షిణం:** ప్లాట్ నెం. 20 పార్ట్ (దక్షిణ భాగం), **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ 30.32.
2	శ్రీ పెద్దోజు శ్రీహరి & శ్రీమతి పెద్దోజు విజయ లక్ష్మి	03.08.2023	రూ. 41,46,777/- (రూపాయలు నలభై ఒక్క లక్షల నలభై ఆరు వేల ఏడు వందల డెబ్బై ఏడు మాత్రమే)	రూ. 37,00,000/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు మాత్రమే)	రూ. 3,70,000/- (రూపాయలు మూడు లక్షల డెబ్బై వేలు మాత్రమే)	జి.వి.ఆర్.కాలనీ, తట్టిఅన్నవరం గ్రామం, అబ్దుల్లాపూర్మెట్ లేదా మండలం, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ మరియు సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని ఆర్‌సిసి రూఫ్ 60.50చ.గ.లు 50.58చ.మీ.ల యుడిఎస్‌తో పూర్తి గ్రౌండ్ ఫ్లోర్‌లో 599.17చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 121 చ.గ.లు లేదా 101.16 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంతో సర్వే నెం.లు 10 పార్ట్, 13 పార్ట్, 16, 15 పార్ట్, 17 పార్ట్ మరియు 26 పార్ట్ ని ప్లాట్ నెం .133 పార్ట్ (దక్షిణ భాగం) మరియు సర్వే నెం.లు 65/ఏ, 66/ఏ, 67/1/ఏ, 67/2/ఏఏ లోని ప్లాట్ నెం.20పార్ట్ (దక్షిణభాగం) మరియు ప్లాట్ నెం. 20 భాగం (ఉత్తర భాగం)పై అసంపూర్తి నివాసిత ఇంటి మొత్తం భాగం. **మొదటి అంతస్తు ఇంటి సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్ & మెట్లు. **స్థలానికి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 133 పార్ట్ (దక్షిణ భాగం) & ప్లాట్ నెం.20 పార్ట్ (ఉత్తర భాగం), **దక్షిణం:** ప్లాట్ నెం. 20 పార్ట్ (దక్షిణ భాగం), **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.32.
3	శ్రీ కె. సత్యనారాయణ & శ్రీమతి కుప్పచ్చి శ్రీలక్ష్మి	31.07.2023	రూ. 22,23,778/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)	రూ. 76,00,000/- (రూపాయలు డెబ్బై ఆరు లక్షలు మాత్రమే)	రూ. 7,60,000/- (రూపాయలు ఏడు లక్షల అరవై వేలు మాత్రమే)	తెలంగాణ రాష్ట్రం, (పూర్వపు రంగారెడ్డి జిల్లా, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, (పూర్వపు పీర్జాదిగూడ గ్రామ పంచాయితీ) పీర్జాదిగూడ గ్రామం మరియు మున్సిపాలిటీవద్ద సర్వే నెం. 133లో 180 చ.గజాలు లేదా 150.48 చ.మీటర్లు ఆర్‌సిసి తో 750 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ప్లాట్ నెం. 54లో ఇంటి నెం. 15-1/36 యావదాస్తి. **ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 55, **పడమర:** ప్లాట్ నెం. 53.

పై ఆస్తిపై తెలిసిన తాకట్టు రుణ భారాలు: లేవు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద లభించును.

తేది: 11-10-2024, ప్రదేశం: ఎ.ఎస్. రావు నగర్, హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, కెనఫిన్ హోమ్స్ లిమిటెడ్

తెర వెనుక..!

వినోద పరిశ్రమలో అంతా విషాదమే

దేశంలో ఉద్యోగ సంక్షోభానికి నిరుద్యోగం మాత్రమే కారణం కాదు. చాలా మందికి కనీస పని గంటలు అనేవి కాగితాలకే పరిమితం. ఏ పరిశ్రమలో చూసినా, ఏ సంస్థలో చూసినా శ్రమ దోపిడీయే కన్పిస్తుంది. పని ప్రదేశాలలో దుర్భర పరిస్థితులు తాండవిస్తుంటాయి. ఇష్టమున్నా లేకున్నా పొట్ట నిండాలంటే పని చేయాల్సిందే. మరి నిర్విరామంగా 27 గంటలు పని చేయాల్సి వస్తే...ఆలోచించడానికే భయం వేస్తుంది. ముంబయిలోని వినోద పరిశ్రమలో ఇలాంటి దృశ్యాలే మనకు కన్పిస్తాయి. కాస్త విరామం లభిస్తే... పడుకోవడం, మళ్లీ షూటింగ్‌కు సిద్ధపడడం సర్వసాధారణంగా జరిగేదే. నెలకు కేవలం రెండు రోజులు మాత్రమే విశ్రాంతి. మిగిలిన దినాలలో ఎప్పుడు చూసినా ఇలాగే ఉంటుంది. ఎప్పుడు తెల్లవారుతుందో, ఎప్పుడు చీకటి పడుతుందో వారికి అనవసరం. రోజంతా పని...పని...పని...

- వేళాపాళా, నిద్రాహారాలుండవు
- పొట్ట నిండాలంటే నిర్విరామంగా పని చేయాల్సిందే
- నిబంధనల ఊసే లేదు
- ఆరోగ్యం బాగోకపోయినా పట్టించుకోరు
- జూనియర్ ఆర్టిస్టులు, సిబ్బందిపై వివక్ష





న్యూఢిల్లీ : ప్రేక్షకులకు వినోదాన్ని అందించే సినీ పరిశ్రమలో కార్మికులకు అన్నీ కష్టాలు, కడగండ్లే. క్షేత్ర స్థాయిలో నిబంధనలంటూ ఏవీ ఉండవు. వారి భౌతిక, మానసిక ఆరోగ్యాన్ని గురించి పట్టించుకునే నాథుడే ఉండడు. అధిక పని ఒత్తిడి, కాలంతో సంబంధం లేని షెడ్యూల్స్ కార్మికులకు, చిన్నా చితకా ఉద్యోగులకు విశ్రాంతి అనేదే లేకుండా చేస్తాయి. సినీ, టీవీ పరిశ్రమలోనే కాదు...యాడ్స్ రూపకల్పనలోనూ అదే పరిస్థితి. ఓ వ్యాపార ప్రకటనను రూపొందించేందుకు అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్న ఒక మహిళ రెండు రోజులలో...అంటే 48 గంటలలో ఏకంగా 38 గంటల పాటు నిర్విరామంగా షూటింగ్ చేశారు. ప్రీ-షూట్స్ ఒత్తిడితో మరో అసిస్టెంట్ డైరెక్టర్ అనారోగ్యం బారిన పడ్డారు.

కాంట్రాక్ట్ కుదిరితే అంతే

నటీనటులకు కూడా ఈ బాధలు తప్పవు. ఆరోగ్య బాగా లేదని చెప్పినా ఎవరూ పట్టించుకోరు. ఎందుకంటే సిబ్బంది అంతా సిద్ధంగా ఉంటారు. నిజమైనా, కుంటిసాకు అయినా తేలికగానే తీసుకుంటారు. ఇలాంటి పరిస్థితులలో పనిని, జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడం సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తుతుంది. వ్యాపార ప్రకటనల తయారీ కోసం పనిచేసే నటీనటులు, ఇతర సిబ్బందికి ఒక్కోసారి పనే ఉండదు. గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవాల్సి వస్తుంది. ఎందుకంటే ప్రకటనలకు సంబంధించి కాంట్రాక్ట్ కుదుర్చుకోవడానికి చాలా సమయం పడుతుంది. అప్పుడు వారికేమీ పని ఉండదు. కాంట్రాక్ట్ కుదిరిందంటే ఇక అంతే....దానిని వేగంగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ సమయంలో నిబంధనలంటూ చెప్పినా ప్రయోజనం ఏమీ ఉండదు. ఉదాహరణకు పనిలో క్రియేటివిటీ చూపే వారు 12 గంటలకు మించి ఎక్కువ సమయం పని చేయకూడదు. ఒకవేళ చేస్తే ఓవర్‌టైమ్ అలవెన్సులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ దీనిని ఎవరూ పట్టించుకోరు.

వీరి గోడు వినేదెవరు?

వ్యాపార ప్రకటనల పరిశ్రమలో ఉండేది ఒకే నిబంధన...నిర్ణీత బడ్జెట్‌లో పని పూర్తి చేయాలి. అంతే. కోవిడ్ తర్వాత పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. అది ఇప్పటికీ కుదుటపడలేదు. తాను ఇటీవల ఓ సెట్‌లో పనిచేశానని, ఏడు యాడ్ ఫిల్మ్‌లను రూపొందించడానికి సిబ్బంది 27 గంటల పాటు అలుపెరుగకుండా పని చేశారని నటీమణి, దర్శకురాలు దివ్య ఉన్నీ చెప్పారు. 'ఈ పరిశ్రమలో పోటీ ఎక్కువ. బడ్జెట్‌ను బట్టి పని పూర్తి కావాలి. తప్పదు. అలాంటప్పుడు భౌతిక, మానసిక ఆరోగ్యంతో రాజీ పడాల్సిందే. ఆరోగ్యం దెబ్బతింటే ఎవరూ పట్టించుకోరు. పరిహారం ఇవ్వరు' అని తెలిపారు. దివ్య ఇటీవల ఓ తేయాకు కంపెనీ కోసం 22 గంటల పాటు ఏకధాటిగా పనిచేశారు. భోజనం చేయడానికి కేవలం 40 నిమిషాల విరామం మాత్రమే దొరికింది. సీనియర్ అయిన తన పరిస్థితే ఇలా ఉంటే జూనియర్ ఆర్టిస్టుల సంగతేమిటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఆ ప్రకటనకు 20 మంది జూనియర్ ఆర్టిస్టులు అవసరమయ్యారు. వారు ఆరు గంటల పాటు వర్షంలో నిలబడాల్సి వచ్చింది. వారికి మధ్యలో వేడి వేడిగా తినడానికి ఏమైనా ఇచ్చారా అంటే లేదు. తడిసిన బట్టలు మార్చుకునేందుకు పొడి బట్టలు కూడా ఇవ్వలేదు. వారి అవసరం కూడా లేదన్న విధంగా ప్రవర్తించారు. చివరికి బాగా ఇబ్బంది పడేది జూనియర్ ఆర్టిస్టులే. ఎందుకంటే వారు పేరున్న వారు కాదు. వారిని ఎవరూ పెద్దగా గుర్తించరు' అని వివరించారు. షూటింగ్ సమయంలో ప్రమాదం జరిగి చనిపోయినా దిక్కు లేదని ముంబయికి చెందిన ఓ కెమేరామన్ వాపోయారు. కార్మిక సంఘాలు కూడా వీరిని గురించి పెద్దగా పట్టించుకోవు. పని దొరికే అవకాశాలు పరిమితంగా ఉండడంతో ఎన్ని బాధలైనా పడేందుకు ఆర్టిస్టులు, సిబ్బంది సిద్ధపడుతున్నారు. కుటుంబాన్ని పోషించుకోవాలంటే డబ్బు కావాలి. అందుకోసం రోజుకు 22 గంటలైనా పని చేసేందుకు ముందుకు వస్తారు. పోనీ గౌరవం అయినా ఉంటుందా అంటే అది ఎండమావే. ఛీత్కారాలు, అవమానాలు, లైంగిక వేధింపులు తప్పవు. దక్షిణాదిన పరిస్థితులు మెరుగ్గా ఉంటాయని, కానీ బాలీవుడ్‌లో కాలాన్ని డబ్బుగా భావిస్తారని అంటూ ఓ ఆర్టిస్ట్ నిట్టూర్పు విడిచారు. రోజుకు 18 గంటలు పనిచేసే సిబ్బందికి ఇచ్చేది రూ.1,200 నుండి రూ.1,600 మాత్రమే.

వివక్ష ఎక్కువే

ఇక వివక్ష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సీనియర్ ఆర్టిస్టులకు రాచమర్యాదలు లభిస్తాయి. అదే జూనియర్ ఆర్టిస్టులు, సాంకేతిక సిబ్బందిని చిన్నచూపు చూస్తారు. భోజనం విషయంలోనూ తారతమ్యాలు ఉంటాయి. మౌలిక సదుపాయాల విషయంలోనూ వివక్ష కన్పిస్తుంది. సీనియర్ నటీనటులకు ప్రత్యేకంగా వానిటీ వ్యాన్లు ఉంటాయి. వాటిలోనే వాష్‌రూమ్స్ ఉంటాయి. కానీ ఇతర మహిళలకు అలాంటి సదుపాయాలేవీ ఉండవు. టీవీ రంగంలో మహిళలు నిర్మాతలుగా, ఎగ్జిక్యూటివ్‌లుగా రాణిస్తున్నప్పటికీ తోటి వారికి కనీస వసతులు కూడా కల్పించరు. అసిస్టెంట్ డైరెక్టర్లు, లైట్‌మెన్‌లకు తమ సామానులు పెట్టుకునే స్థలం కూడా ఉండదు. డబ్బు ఆదా చేసుకునేందుకు కొందరు నిర్మాతలు నాసిరకం ఆహారాన్ని అందిస్తుంటారు. లైట్‌మెన్, స్పాట్ బాయ్స్ పరిస్థితి అయితే మరీ ఘోరం. సెట్స్‌లో కాసింత జాగా చూసుకొని తినాల్సి వస్తుంది. 'ఇంటికి ఎప్పుడు తిరిగొస్తామో తెలీదు. సెట్‌లో ఎప్పుడు ఉండాలో మాత్రమే మాకు తెలుస్తుంది. అంతా నిర్మాతల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. షిఫ్ట్‌ని పొడిగిస్తే దానికి అంగీకరించి పని చేయాల్సిందే' అని ఓ జూనియర్ ఆర్టిస్ట్ వాపోయారు.

ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం

గవర్నర్‌ను కలిసి సంసిద్ధత తెలిపిన ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్ : నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా శుక్రవారం లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ శశాంక్‌ను కలిసి, తమను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. తనకు 54మంది సభ్యుల మద్దతు వుందని చెప్పారు. కాంగ్రెస్, సిపిఎం, ఆప్, ఇండిపెండెంట్లు తనకు మద్దతు తెలియజేస్తూ ఇచ్చిన లేఖలను కూడా గవర్నర్‌కు అందజేశారు. 2019లో జమ్ముకాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని కేంద్రం రద్దు చేసిన తర్వాత మొదటగా జరిగిన ఈ ఎన్నికల్లో గెలుపొందిన నేషనల్ కాన్ఫరెన్స్.. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తమ మద్దతు వుంటుందని కాంగ్రెస్ అంతకుముందు ప్రకటించింది. శుక్రవారం ఉదయం జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశానికి ఆరుగురు ఎంఎల్ఎలూ హాజరయ్యారు. ఎన్‌సికి మద్దతు తెలుపుతూ సమావేశం ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అనంతరం మద్దతు లేఖలపై సంతకాలు కూడా చేశారు. శాఖలపై ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవని, భాగస్వామ్య పక్షాలన్నీ కలిసి కూర్చుని చర్చించి, నిర్ణయం తీసుకుంటాయని పిసిపి అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా చెప్పారు. ఇండియా బ్లాక్ స్ఫూర్తితో జమ్ము కాశ్మీర్ ప్రజల కోసం ఎన్‌సికి మద్దతిస్తున్నామన్నారు. గవర్నర్ వద్దకు వెళ్లడానికి ముందుగానే ఆప్ కూడా మద్దతు లేఖను అందజేసింది.

రాజ్యసభకు ఫరూక్ అబ్దుల్లా

జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) అధ్యక్షులు ఫరూక్ అబ్దుల్లా రాజ్యసభలో పార్టీకి ప్రాతినిధ్యం వహించనున్నారు. కాశ్మీర్ సిఎంగా త్వరలో బాధ్యతలు చేపట్టనున్న ఒమర్ అబ్దుల్లా ది వీక్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ధ్రువీకరించారు. రాజ్యసభకు ఎన్నికలు నిర్వహిస్తే ఫరూక్‌ను ఎన్నుకుంటామని, ఆయన జమ్ము కాశ్మీర్ ప్రయోజనాల కోసం పోరాడతారని చెప్పారు. జమ్ముకాశ్మీర్‌లో రాజ్యసభ ఎన్నికలు 2015లో జరిగాయి. అప్పట్లో బిజెపి-పిడిపి కూటమి మూడు స్థానాలను, ఎన్‌సి - కాంగ్రెస్ కూటమి ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. వారి పదవీ కాలం 2021లో ముగిసింది. ఆ తరువాత ఎన్నికలు జరగకపోవడంతో ఇక్కడి నుంచి కొత్తగా రాజ్యసభకు ఎవరూ ఎంపిక కాలేదు.

సామాజిక భద్రతా కోడ్ నివేదిక జాప్యం

కేంద్రాన్ని నిలదీసిన ఎన్‌హెచ్చార్సీ

న్యూఢిల్లీ : సామాజిక భద్రతా కోడ్ అమలుపై అవసరమైన నివేదికను సమర్పించాల్సిందిగా కేంద్రాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్చార్సీ) హెచ్చరించింది. ఈ మేరకు భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శికి రిమైండర్ జారీ చేసింది. నివేదికను సమర్పించకపోతే.. కమిషన్ ముందు వ్యక్తిగత హాజరు కోసం సంబంధిత అధికారిని పిలిపిస్తూ, మానవ హక్కుల పరిరక్షణ (పీహెచ్‌ఆర్) చట్టం, 1993లోని సెక్షన్ 13 ప్రకారం బలవంతపు చర్యలను ప్రారంభించాల్సి ఉంటుందని ఎన్‌హెచ్చార్సీ హెచ్చరించింది. సామాజిక భద్రత లేని సమాజంలోని బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన సామాజిక భద్రతా కోడ్ అమలులో లేకపోవటంపై సుప్రీంకోర్టు న్యాయవాది, ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త రాధాకాంత త్రిపాఠి దాఖలు చేసిన కేసును అనుసరించి ఈ పరిణామం చోటుచేసుకున్నది. ప్రతిస్పందనను సమర్పించడానికి ఎన్‌హెచ్చార్సీ సంబంధిత మంత్రిత్వ శాఖకు నాలుగు వారాల గడువునిచ్చింది. కేంద్రం నోటిఫై చేసిన కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020ని అమలు చేయకపోవటం తక్కువ ఆదాయ వర్గాల ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసిందని త్రిపాఠి ఆరోపించారు. జాతీయ సామాజిక భద్రతా బోర్డు, రాష్ట్ర అసంఘటిత కార్మికుల బోర్డులు, వారి పాత్రలు, అధికారాలను నిర్వచించటం కోసం కోడ్ వివరణాత్మక నిబంధనలను కలిగి ఉన్నదని నొక్కిచెప్పారు. కేంద్రం నోటిఫై చేయాల్సిన తేదీ నుంచి కోడ్ అమలులోకి రావాల్సి ఉండగా నేటికీ సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను నెరవేర్చటంలో విఫలమైనందున.. త్రిపాఠి ఎన్‌హెచ్చార్సీ జోక్యాన్ని కోరుకున్నారు. ఫిర్యాదును పరిగణలోకి తీసుకున్న కమిషన్.. ఆరు వారాల్లోగా చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. జులై 2 నుంచి ఆగస్టు 22 నాటి విచారణలో ఎన్‌హెచ్చార్సీ కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శికి రిమైండర్‌లు జారీ చేసింది. అయినప్పటికీ.. కమిషన్‌కు సంబంధిత మంత్రిత్వ శాఖ నుంచి ఎటువంటి నివేదిక కూడా అందకపోవటం గమనార్హం.

పీఎస్‌యూ కార్మికులకు గుడ్‌న్యూస్

- బోనస్‌లు, అదనపు చెల్లింపులు ప్రకటించిన తమిళనాడు సీఎం



2,75,000 మంది కార్మికులకు లబ్ది

న్యూఢిల్లీ : రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూ), చట్టబద్ధమైన బోర్డుల్లోని కార్మికులకు తమిళనాడు సీఎం స్టాలిన్ తియ్యని కబురు అందించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2.75 లక్షల మంది ఉద్యోగులకు బోనస్, ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం.. గ్రూప్ సీ, డీ కింద లాభాలర్జించే పీఎస్‌యూలకు చెందిన అర్హులైన కార్మికులందరికీ కనిష్ఠ బోనస్ రూ. 8,400, గరిష్ఠంగా రూ. 16,800 చెల్లించబడుతుందని ప్రభుత్వ వర్గాల తెలిపాయి. అనుమతించదగిన మిగులు లేని పీఎస్‌యూల ఉద్యోగులకు 8.33 శాతం బోనస్, 1.67 శాతం ఎక్స్‌గ్రేషియా చెల్లించబడుతుందని వివరించాయి. "పండుగ (దీపావళి) సీజన్‌కు ముందు మొత్తం 2,75,670 మంది రాష్ట్ర పీఎస్‌యూ కార్మికులకు బోనస్, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తమిళనాడు ముఖ్యమంత్రి అక్టోబర్ 10న ఆదేశించారు" అని ప్రభుత్వ ప్రకటన పేర్కొన్నది. ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 369.65 కోట్ల భారం పడనున్నదని సమాచారం.

టాన్‌జెడ్కో, రాష్ట్ర రవాణా సంస్థలు, తమిళనాడు పౌర సరఫరాల కార్పొరేషన్, సహకార పాల ఉత్పత్తిదారుల సమాఖ్య కార్మికులు, ఉద్యోగులకు 20 శాతం బోనస్, ఎక్స్‌గ్రేషియా అందనున్నది. అయితే తమిళనాడు హౌసింగ్ బోర్డ్ అండ్ చెన్నై మెట్రోపాలిటన్‌లోని గ్రూప్ సీ, డీ ఉద్యోగులు, నీటి సరఫరా, డ్రైనేజీ బోర్డు 10 శాతం బోనస్, ఎక్స్‌గ్రేషియా పొందుతుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొన్నది. తమిళనాడు వాటర్ సప్లై అండ్ డ్రయినేజీ బోర్డు ఉద్యోగులకు 8.33 శాతం బోనస్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కార్మికులకు రూ.3,000 ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల పీఎస్‌యూ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



ఫైరింగ్ శిక్షణలో మిస్ ఫైర్

ఇద్దరు అగ్నివీరులు మృతి

హైదరాబాదీలుగా గుర్తింపు

విద్యార్థులను సమూలంగా మార్చే అద్భుతమైన ఆయుధం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో భట్టి మాట్లాడుతూ.. నాణ్యమైన విద్య, బోధన, ఆటలు తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. భవిష్యత్తు తరాలకు ఒకే క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యా బోధన అందిస్తామన్నారు. విద్యా వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రపంచంతో పోటీ పడే విద్యార్థులను తయారు చేయటమే ఈ పాఠశాలల ఉద్దేశమని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.73 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాలల్లో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఏడాది రూ.1100 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21,400 మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చామని, 34,706 మంది ఉపాధ్యాయులకు కోరుకున్న చోటకు బదిలీలు చేశామని తెలిపారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5000 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలపై ప్రతిపక్షం అర్థం లేని ఆరోపణలు చేసిందని, ఇది సాధ్యం కాదని ప్రచారం చేసిందని, కానీ తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇది సాధ్యమేనని నిరూపించిందని తెలిపారు. బోనకల్ మండల ప్రాంతం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలతో నిండిపోయిందని, అటువంటి స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

'ప్రవాసీ ప్రజావాణి'

మార్గదర్శకాలు జారీ

- ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వ్యవస్థ





నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల కార్మికులు, ఎన్నారైల కోసం ఏర్పాటు చేసిన 'ప్రవాసీ ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రజావాణి ప్రతి మంగళవారం, శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గల్ఫ్, ఇతర దేశాల్లో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సెప్టెంబర్ 16న జారీ చేసిన జీవో నెం.205కు కొనసాగింపుగా, సాధారణ పరిపాలనా శాఖలోని ప్రవాస భారతీయుల (జీఏడి - ఎన్నారై) విభాగం పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ నెల 9న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) మార్గదర్శకాలను విడుదల చేశారు. ప్రవాసీ ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి సంస్థాగతంగా గట్టి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రవాసీ ప్రజావాణి నిర్వహణ మార్గదర్శకాల ఉత్తర్వుల ప్రతులను శుక్రవారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి విడుదల చేశారు. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, దుబాయిలోని గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి అధ్యక్షులు గుండెల్లి నర్సింలు, స్వచ్ఛంద సేవకులు శాంతిప్రియ యాదవ్ (మలేషియా), బషీర్ అహ్మద్ (ఓమాన్ రిటర్న్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేసిన నోడల్ అధికారి దివ్యా దేవరాజన్‌ను చిన్నారెడ్డి అభినందించారు.

మార్గదర్శకాలు

గల్ఫ్, ఇతర గమ్యస్థాన దేశాల కార్మికులు, ఎన్నారైల కోసం ఏర్పాటు చేసిన ప్రవాసీ ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కేంద్రంలో విదేశాల్లో ఉన్న బాధితుల పక్షాన వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయవచ్చు. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవచ్చు. తదుపరి చర్యల కోసం ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపిస్తారు.

జీఏడి-ఎన్నారై విభాగం పరిధిలో..

గల్ఫ్ తదితర దేశాల నుంచి మతదేహాలను ఇండియాకు తెప్పించడం, విదేశాల నుంచి వచ్చిన శవపేటికలను హైదరాబాద్ విమానాశ్రయం దగ్గర నుంచి స్వగ్రామం తీసుకెళ్లేందుకు ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం (దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి), పేషెంట్లను స్వదేశానికి రవాణా చేయడం, విదేశీ జైళ్లలో ఉన్నవారికి న్యాయ సహాయం చేసి విడుదలకు కృషి చేయడం, వీసా గడువును మించి (ఓవర్ స్టే) అక్కడే నివసించడం, అత్యవసర పరిస్థితులు, క్షమాభిక్ష (ఆమ్నెస్టీ), జీతం బకాయిలు ఇప్పించడం, విదేశాల్లో మన వారికి అవసరమైన అన్ని సేవలను జీఏడి - ఎన్నారై విభాగం నేరుగా పర్యవేక్షిస్తుంది. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, ఢిల్లీలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో అనుసంధానం చేస్తుంది. ఈ సేవలు వినియోగించుకోవడానికి తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ మొదటి పేజీ, అడ్రస్ పేజీ, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విదేశాల్లోని వివరాలు, తెలంగాణలోని కుటుంబ వివరాలతో పాటు మొబైల్ నెంబర్లు ఇవ్వాలి.

ఎన్నారై మహిళా పోలీస్ విభాగం పరిధిలో

విదేశాల్లోని ఎన్నారై కుటుంబ వివాదాల పరిష్కారం గురించి వచ్చిన దరఖాస్తులను తదుపరి చర్యల కోసం హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని పోలీస్ కార్యాలయంలోని ఎన్నారై మహిళా విభాగానికి పంపిస్తారు. ఈ సేవలు వినియోగించుకోవడానికి తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ మొదటి పేజీ, అడ్రస్ పేజీ, ఆధార్‌కార్డు, మ్యారేజీ సర్టిఫికెట్, పోలీస్ ఎఫ్ఐఆర్, విదేశంలోని వివరాలు, తెలంగాణలోని కుటుంబ వివరాలు, మొబైల్ నెంబర్లు అందించాల్సి ఉంటుంది.

ఏజెంట్ల మోసాలు - పోలీస్ శాఖ పరిధిలో

నకిలీ ఏజెంట్లు, చీటింగ్ కేసులు, విదేశాలకు సంబంధించిన ఇతర సారూప్య సమస్యలపై తదుపరి చర్యల కోసం సంబంధిత పోలీస్ కమీషనర్(సీపీ), పోలీస్ సూపరింటెండెంట్(ఎస్పీ)కు బదిలీ చేస్తారు. ఈ సేవలు వినియోగించుకోవడానికి తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ తదితర వివరాలు అందజేయాలి.

గల్ఫ్ మతులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా (మతధన సహాయం) కోసం గల్ఫ్ దేశాల్లో చనిపోయిన వ్యక్తి జీవిత భాగస్వామి (భార్య లేదా భర్త), పిల్లలు, తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ విజ్ఞప్తిని సంబంధిత జిల్లా కలెక్టర్లకు బదిలీ చేస్తారు. బాధితులు నేరుగా జిల్లా కలెక్టర్లకూ దరఖాస్తు చేసుకోవచ్చు. తెల్లకాగితంపై అభ్యర్థన లేఖ, పాస్‌పోర్టు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, భారత రాయబార కార్యాలయాలు జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి.

గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు

గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల కొరకు వచ్చిన దరఖాస్తులను తదుపరి చర్యల కోసం విద్యాశాఖకు బదిలీ చేస్తారు. తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ మొదటి పేజీ అడ్రస్‌పేజీ, ఆధార్‌కార్డు, విద్యార్థి సర్టిఫికెట్లు అందజేయాలి.

ప్రజలకు గవర్నర్ దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నవరాత్రి పండుగ ఆనందం, ఉల్లాస స్ఫూర్తితో మనల్ని పునరుద్ధరిస్తుందని చెప్పారు. చెడుపై మంచి విజయానికి దసరా ప్రతీక అని తెలిపారు. సత్యమే విజయం సాధిస్తుందనేది మన జాతీయ విధానమని గుర్తు చేశారు. దసరా పండుగ సందర్భంగా వ్యాధులు, పర్యావరణ ప్రమాదాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన దేశాన్ని సృష్టించడానికి సమిష్టిగా ప్రయత్నించాలని సూచించారు. ఈ వేడుక సందర్భంగా ప్రజలకు దుర్గామాత ఆశీస్సులుండాలని ఆయన ప్రార్థించారు.

డీఏవో అభ్యర్థులకు 8 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో) గ్రేడ్-2 పోస్టులకు తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులకు వచ్చేనెల ఎనిమిదో తేదీ నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కానుంది. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో, వికలాంగులను 1:5 నిష్పత్తిలో ధ్రువపత్రాల పరిశీలనకు ఆహ్వానించామని తెలిపారు. వచ్చేనెల 8 నుంచి 12వ తేదీ వరకు హైదరాబాద్‌లోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ ప్రక్రియను చేపడతామని వివరించారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. 53 డీఏవో పోస్టుల భర్తీకి 2022, ఆగస్టు 4వ తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

న్యాయం కోసం 24 గంటల నిరాహార దీక్ష

- ఎండోక్రైన్ సొసైటీ ఆఫ్ ఇండియా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

న్యాయం కోసం ఆరోగ్యసంరక్షణ రంగంలో పని చేస్తున్న వారంతా 24 గంటల పాటు నిరాహారదీక్ష చేయనున్నట్టు ఎండోక్రైన్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఆ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పి.కె.జబ్బార్, కార్యదర్శి డాక్టర్ కె.వి.ఎస్.హరికుమార్ తదితర నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు. కోలకతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన ఘటనపై న్యాయం కోసం యువ వైద్యులు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని వారికి సంఘీభావం తెలిపారు. వైద్యరంగంలో పని చేస్తున్న తమ తోటి వారందరికి న్యాయం దక్కాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వారికి మద్దతుగా రావాలని పిలుపునిచ్చారు.

యిరిండియా విమానం సేఫ్ ల్యాండింగ్..

- సీఎం స్టాలిన్ ట్వీట్



చెన్నై: ఎయిరిండియా విమానం తిరుచ్చిలో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్లు ఎమర్జెన్సీ ప్రకటించడం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. కొన్ని గంటల పాటు గాల్లో చక్కర్లుకొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ కావడంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు. సేఫ్‌గా ల్యాండ్ అయిన వార్త విని ఎంతో సంతోషించానన్నారు. విమానం గాల్లో ఉండగా.. పైలట్లు ఎమర్జెన్సీ ప్రకటించినట్లు వార్తలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి వారితో సమన్వయం చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.

ఎయిరిండియా విమానానికి 'ఎమర్జెన్సీ'..

ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా అగ్నిమాపక యంత్రాలు, అంబులెన్స్‌లు, వైద్య సహాయంతో సహా అవసరమైన అన్ని భద్రతా చర్యలను పాటించాలని సూచించినట్లు తెలిపారు. ఈ విమానంలో ప్రయాణిస్తున్నవారందరినీ సురక్షితంగా చేర్చేందుకు తగిన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసినందుకు పైలెట్, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

ఆరో రోజుకు వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష

న్యూఢిల్లీ : లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శుక్రవారం ఆరవ రోజుకు చేరింది. లడఖ్ నుంచి 150మందితో కలిసి శాంతియుతంగా పాదయాత్ర చేపట్టి ఢిల్లీకి వచ్చిన వాంగ్‌చుక్ ఇక్కడ లడఖ్ భవనలో దీక్ష చేపట్టారు. జమ్మూ కాశ్మీర్ ప్రాంత సంస్కృతీ సాంప్రదాయాలను, పర్యావరణ వారసత్వాన్ని పరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సెప్టెంబరు 1న మొదలుపెట్టిన పాదయాత్ర ఇటీవల ఢిల్లీ చేరుకుంది. ఆ వెంటనే శాంతియుతంగా నిరసన తెలియచేయాలన్న ఆయన ప్రయత్నాలకు అనుమతినివ్వకుండా పోలీసులు కస్టడీలోకి తీసుకుని లడఖ్ భవన్‌కే పరిమితం చేశారు. దాంతో వారు అక్కడే నిరసన చేపట్టారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

మరణంలోనూ వీడని స్నేహం

- బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు..



నవతెలంగాణ- రాయపర్తి/గీసుగొండ/ వాజేడు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు యువకులు మృతిచెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. చిన్ననాటి స్నేహితులిద్దరూ.. పండుగ రోజున బైక్ పై పక్క గ్రామానికి వెళ్తూ బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీ కొని అక్కడిక్కడే మృతి చెందిన ఘటన రాయపర్తి మండలంలో జరిగింది. స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టాపురం గ్రామానికి చెందిన ఎర్ర లలిత, శ్రీనివాస్ దంపతుల కుమారుడు రాజు (24), ఈదునూరి కళ్యాణి, యాకయ్య దంపతుల కుమారుడు బన్నీ(18).. గురువారం సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. రాత్రి ఇద్దరు యువకులు కలిసి వెంటనే వస్తామని కుటుంబ సభ్యులకు తెలిపి తమ ద్విచక్ర వాహనంపై కిష్టాపురం నుంచి కాట్రపల్లి వెళ్తూ వాంకుడోత్ తండా క్రాస్ రోడ్డు తోడెల బండ మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పక్కనున్న చెట్టుకు ఢీ కొట్టింది. దాంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. యువకుల మృతదేహాల వద్ద వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలు అవిసెల విలపిస్తున్న తీరు అందరిని కంటతడి పెట్టించింది. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గుళ్లపల్లి అఖిల్ శుక్రవారం ఉదయం వరంగల్ వెళగా.. నగరంలోని 16వ డివిజన్ గొర్రెకుంట క్రాస్ వద్ద వరంగల్ నర్సంపేట హైవే పై అతని బైక్‌ను డీసీఎం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గీసుకొండ సీఐ మహేందర్ తెలిపారు. అఖిల్ మరణంతో ఉప్పరపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాలం భూపతిరావు (32)తో పాటు మరో ముగ్గురు మిత్రులు కలిసి కాటాపూర్‌కు వెళ్తున్న క్రమంలో తాడ్వాయి మండలం బీరెల్లి-కాటాపూర్ రోడ్డు బంజర వద్ద రోడ్డుపై పడి ఉన్న చెట్టుకు ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరు వాజేడులోని ఫెరిడో రిసోర్ట్స్ బోగత హోటల్ విధులు నిర్వహిస్తున్నారు.

శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్‌ను గుర్తించాలి

- యాజమాన్యం, ప్రభుత్వం నిరాకరణ
- నెల రోజులుగా సమ్మె
- అణచివేత పెరిగినా వెనక్కి తగ్గని కార్మికులు
- కార్మికులు, సంఘం నేతల అరెస్టు
- సమ్మె వేదిక కూల్చివేత



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్‌ను గుర్తించాలనే ప్రధాన డిమాండ్‌తో కార్మికులు చేపట్టిన సమ్మె నెలరోజులు పూర్తి చేసుకుంది. అయినా యూనియన్ గుర్తింపునకు శాంసంగ్ యాజమాన్యం, తమిళనాడు ప్రభుత్వం నిరాకరించాయి. మరోపక్క ప్రభుత్వ అణచివేత పెరిగింది. అయినా కార్మికులు వెనక్కి తగ్గలేదు. దీంతో శాంసంగ్ ఇండియాకు చెందిన చెన్నై ప్లాంట్‌లో సమ్మె చేస్తున్న వందలాది మంది కార్మికులను, కార్మిక సంఘ నేతలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసింది. అంతేకాక ఆ రాష్ట్ర పోలీసులు సమ్మె వేదికను కూల్చివేశారు. అరెస్టైన వారిలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. సౌందరరాజన్, శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్ఐడబ్ల్యూయూ) అధ్యక్షుడు ఇ. ముత్తు కుమార్ ఉన్నారు. మరోపక్క సమ్మె చట్టవిరుద్ధమని తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. కొన్ని గంటల నిర్బంధం అనంతరం కార్మిక నాయకులను బెయిల్‌పై విడుదల చేశారు.

ఎస్ఐడబ్ల్యూయూ గుర్తింపు, మెరుగైన వేతనాలు, పని పరిస్థితులపై డిమాండ్ చేస్తూ చెన్నై సమీపంలోని శ్రీపెరంబుదూర్ ప్లాంట్‌లో 1,300 మందికిపైగా శాంసంగ్ కార్మికులు సెప్టెంబర్ 9 నుంచి సమ్మె చేపట్టారు. వీరి డిమాండ్లపై యాజమాన్యం నేరుగా మాట్లాడేందు కు నిరాకరించారు. దీంతో వారు చేపట్టిన సమ్మె మంగళవారం నాటితో నెల రోజులు పూర్తి చేసుకుంది. చట్టం ప్రకారం సమ్మె ప్రారంభానికి 14 రోజుల ముందు యాజమాన్యానికి నోటీసు అందించినందున తాము చేస్తున్న సమ్మె చట్టబద్ధమైనదేనని కార్మికులు పేర్కొన్నారు.

తమిళనాడు రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల ప్రోత్సాహకాలు, వాణిజ్య శాఖ మంత్రి టి.ఆర్.బి. రాజాతో సహా ముగ్గురు మంత్రులు శాంసంగ్ యాజమాన్యం, కార్మికులు కలిసి ఒక తీర్మానం చేసుకున్నట్టు ప్రకటించారు. కంపెనీ వేతనాల పెంపునకు, మెరుగైన పని పరిస్థితులు కల్పించడానికి అంగీకరించినట్టు రిపోర్టులు వచ్చాయి. అయితే మంత్రుల ప్రకటనను కార్మికులు వ్యతిరేకించారు. కార్మికులను విభజించే ప్రయత్నమని పేర్కొంటూ సమ్మె చేస్తున్న కార్మికులు ఒప్పందాన్ని తిరస్కరించారు. యాజమాన్యం కొంతమంది కార్మికులను "వర్కర్స్ కమిటీ" అని పిలుస్తోందని, వారితో ఒప్పందంపై సంతకం చేసినట్టు నటించిందని, సమ్మె చేస్తున్న కార్మికులతో ఎటువంటి చర్చలు చేయలేదని కార్మికులు తెలిపారు.

దేశంలో శాంసంగ్ ప్లాంట్లు చెన్నై, ఢిల్లీలో రెండు ఉన్నాయి. చెన్నై ప్లాంట్ టీవీలు, ఫ్రిజ్‌లు వంటి గృహానికి సంబంధించిన వాటిని ఉత్పత్తి చేస్తోంది. ఢిల్లీ (నోయిడా)లో ఉన్న ప్లాంట్ ఎక్కువగా మొబైల్ ఫోన్‌లను ఉత్పత్తి చేస్తోంది. చెన్నై ప్లాంట్‌లో 1,700 మంది కార్మికులు ఉన్నారు. అందులో 1,550 మంది ఎస్ఐడబ్ల్యూయూ (సీఐటీయూ అనుబంధం) లో ఉన్నారు. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు జి. రామకృష్ణన్ సమ్మె చేస్తోన్న కార్మికులకు వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఐటీయూ ఇచ్చిన పిలుపుల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతుగా, యూనియన్‌ను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకంగా అక్టోబర్ 5న సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందితో ఆందోళన చేపట్టాయి.

యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు

కంపెనీకి ప్రతినిధిగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, కంపెనీకి మద్దతు ఇస్తోందని సీఐటీయూ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు ఎ. సౌందరరాజన్ విమర్శించారు. "మా ప్రధాన డిమాండ్ యూనియన్ గుర్తింపు. దానికి అంగీకరిస్తే వెంటనే సమ్మె విరమిస్తాం. ఇతర విషయాలు తరువాత చర్చించుకోవచ్చు" అని అన్నారు. శాంసంగ్ కార్మికుల సమ్మె కేవలం వేతనాల గురించి మాత్రమే కాదని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం సంఘం ఏర్పాటు చేసుకునే రాజ్యాంగ హక్కు కోసమని స్పష్టం చేశారు.

-సీఐటీయూ తమిళనాడు రాష్ట్ర నాయకుడు ఎ. సౌందరరాజన్

పూల ధరలకు రెక్కలు

- అధిక వర్షాలే కారణం
- యుద్ధాలు, దిగుమతి సుంకం ప్రభావంతో మండుతున్న నూనె ధరలు
- ఉడకని పప్పులు
- పండుగల నేపథ్యంలో చిటపటమంటున్న రేట్లు
- పక్షం రోజుల్లోనే రెట్టింపు



పండుగల వేళ పూజలు, ఇంటి అలంకరణకు వినియోగించే పూల ధరలకు రెక్కలొచ్చాయి. మరోపక్క ఆహారోత్పత్తుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. యుద్ధాలు, దిగుమతి సుంకం ప్రభావం తో వంట నూనెలు మండిపోతున్నాయి. అధిక వర్షాలు, ఆశించిన దిగుబడులు లేక పప్పులు ఉడకనంటున్నాయి. దసరా, దీపావళి పూట రెట్టింపైన ధరలతో పక్షం రోజులుగా వంటిల్లు నిర్వహణ భారంగా మారింది.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పండుగల పూట వంటింట్లో ధరల చిటపట మొదలైంది. పూలు, నూనెలు, పప్పుదినుసులు ఇలా ఏ వస్తువు ధర చూసినా మండుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు పండుగలు అత్యంత భారంగా మారాయి. అధిక వర్షాలు, వరదల కారణంగా స్థానికంగా పూల తోటలు దెబ్బతిన్నాయి. ఫలితంగా ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. తద్వారా కిలో రూ.50కి లభించే బంతి పూలకు రూ.100 వెచ్చించాల్సి వస్తోంది. యుద్ధాలు, దిగుమతి సుంకం పెంపుతో అన్ని రకాల వంటనూనెలపై కిలోకు రూ.40-50 పెంపుదల కనిపిస్తోంది. ఆశించిన దిగుబడులు లేకపోవడం, అధిక డిమాండ్‌తో పప్పుల ధరలు చుక్కలు చూపుతున్నాయి. కిలో రూ.50 నుంచి 70 వరకు పెరిగాయి. మిగిలిన వస్తువుల ధరల పరిస్థితీ అదే విధంగా మారింది.

నూనెల ధరలపై దిగుమతి సుంకం పెంపు ప్రభావం

వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగాయి. సగటున కిలోకు రూ.40 నుంచి రూ.50 వరకు ధరల పెంపుదల ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గృహ, వాణిజ్య అవసరాల కోసం నెలకు సుమారు 4,300 మెట్రిక్ టన్నుల వంట నూనెలను వినియోగిస్తున్నారు. పామాయిల్, రైస్‌బ్రాన్, పొద్దుతిరుగుడు, వేరుశెనగ నూనెలను వాడుతారు. ముడిచమురుపై దిగుమతి సుంకాన్ని 5.50శాతం నుంచి 22శాతం పెంచుతూ కేంద్రప్రభుత్వం గత నెలలో నిర్ణయం తీసుకుంది. దీనికి తోడు ఇరాన్-ఇజ్రాయిల్, ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధాలు నడుస్తుండటం కూడా నూనెల ధరలపై ప్రభావం చూపుతోంది. పొద్దుతిరుగుడు నూనెను 60శాతం వరకు ఉక్రెయిన్- రష్యా నుంచి భారతదేశం దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్- ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా ముడిచమురు ధరలూ పెరిగాయి. మలేషియా- ఇండోనేషియా నుంచి పామాయిల్‌ను అధికంగా దిగుమతి చేసుకుంటుండటంతో ముడిచమురు దిగుమతి సుంకం పెరిగిన నేపథ్యంలో నూనెల ధరలు పెరుగుతున్నాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.

స్థానిక హోల్‌సెల్ మార్కెట్‌లో నూనెల ధరల పెరుగుదలను పరిశీలిస్తే.. పామాయిల్ గత నెలలో రూ.90 ఉండగా ఇప్పుడు రూ.130, పొద్దు తిరుగుడు రూ.113 నుంచి రూ.140, వేరుశెనగ రూ.140 నుంచి రూ.150, రైస్‌బ్రాన్ రూ.110 నుంచి రూ.140కి పెరిగాయి. ఇందులోనూ క్వాలిటీ, కంపెనీని బట్టి రేట్ల పెంపుదల అధికంగా ఉంటుంది.

దిగుబడులు లేక పప్పుల ధరలు పైపైకి...

అధిక వర్షాలకు తోడు రైతులు పప్పు పంటలపై ఆసక్తి చూపకపోవడంతో దేశీయ అవసరాలకు విదేశాల నుంచి పప్పులను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. బ్రెజిల్, అర్జెంటీనా, మొజాంబిక్, టాంజినియా, మయన్మార్ తదితర దేశాల నుంచి పప్పుదినుసులను భారతదేశం దిగుమతి చేసుకుంటోంది. దేశీయంగా పప్పు ధాన్యాల ఉత్పత్తి ఏటేటా క్షీణిస్తోంది. 2022-23లో 261 లక్షల టన్నుల ఉత్పత్తి ఉండగా 2023-24 నాటికి 234 టన్నులకు ఉత్పత్తి పడిపోయింది. ఈ నేపథ్యంలో ధరలు సగటున రూ.50కి పైగా పెరిగాయి. హోల్‌సెల్ మార్కెట్ ధరల ప్రకారం.. కందిపప్పు రూ.115 నుంచి 160, పెసర పప్పు రూ.70- 130, శెనగ పప్పు రూ. 60- 100, మినప గుండ్లు రూ.90- 160, పల్లీలు రూ.100 నుంచి రూ.150, ఉప్మా రవ్వ కిలో రూ.35 నుంచి రూ.45కు పెరిగాయి. వీటికితోడు ఉల్లిగడ్డలు కిలో రూ.30 నుంచి రూ.80కి చేరాయి.

అధిక వర్షాలతో పూల ధరలకూ రెక్కలు

అధిక వర్షాలు, వరదలతో పూల ధరలకూ రెక్కలొచ్చాయి. బంతిపూలు హోల్‌సేల్‌గా రూ.70-80 వరకు ఉండగా బయట రూ.100కు పైగా విక్రయిస్తున్నారు. ఇటు బతుకమ్మ, శరన్నవరాత్రి ఉత్సవాలు, భవానీ, అయ్యప్ప మాలదారులు, పండుగల నేపథ్యంలో గుళ్ళు, గోపురాలు, ఇండ్లలోనూ పూజలు అధికం కావడంతో పూల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మొన్నటి వరకు కిలో రూ.250 ఉన్న గులాబీ ఇప్పుడు రూ.350 పలుకుతోంది. బయట రూ.400 వరకు కూడా వీటిని విక్రయిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 250-300 ఎకరాల్లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 350-400 ఎకరాల్లో పూల తోటలు సాగు చేస్తారు. బంతి, చామంతి, మల్లె, కనకాంబరం, లిల్లీ పూలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వరదల కారణంగా పూల తోటలు దెబ్బతిన్నాయి. ఫలితంగా ధరలపై ప్రభావం పడింది. శనివారం దసరా, ఆ తర్వాత సైతం దీపావళి, కార్తీకమాసం, సంక్రాంతి వరకు పూజలు పునస్కారాలు ఎక్కువగా నిర్వహిస్తారు. కాబట్టి పూల ధరలు ఇప్పట్లో తగ్గే పరిస్థితి ఉండదని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుంచి పూలను దిగుమతి చేసుకుంటున్నారు.

అర్జెంటీనాలో మిలే సంస్కరణలపై కార్మికవర్గం కన్నెర్ర

బ్యూనస్ ఎయిర్స్ : అర్జెంటీనాలో జేవియర్ మిలే నేతృత్వంలోని మితవాద ప్రభుత్వం చేపట్టిన కార్మిక సంస్కరణలపై కార్మిక వర్గం కన్నెర్ర చేసింది. ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఇంధన, జౌళి వంటి పలు పారిశ్రామిక రంగాలకు ప్రాతినిధ్యం వహించే అంతర్జాతీయ ఇండస్ట్రియల్ యూనియన్ ఈ సంస్కరణలు యాజమాన్యాలకు అనుకూలంగా వున్నాయని విమర్శిం చింది. కార్మికులు ఎంతగానో కష్టపడి సాధించిన హక్కులను కాలరా స్తున్నాయని పేర్కొంది. సమాజంలోని అన్ని తరగతులు, రంగాలకు చెందిన కార్మికులపైన ఇవి తీవ్ర ప్రభావం చూపిస్తాయని విమర్శించాయి. చర్చలు , సమిష్టి బేరసారాల ద్వారా కుదుర్చుకున్న ఒప్పందాలతో కూడిన వ్యవస్థను నీరుగార్చేలా ప్రభుత్వం కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. వీటివల్ల అనిశ్చితిని పరిష్కరించగలుగుతామని, కార్మికులను తొలగించిన సమయంలో తలెత్తే సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ సంస్కరణలు అనువుగా ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. నష్టపరిహారానికి సంబంధిం చిన నిబంధనల స్థానే కొత్త వ్యవస్థను అమలు చేయడం వల్ల కార్మికవర్గ ప్రయోజనాలు దెబ్బతింటాయని అర్జెంటీనా కార్మిక సంఘం సీటీఏ పేర్కొంది.

ప్రజావాణికి 295 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 295 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖకు 90, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు 32, విద్యుత్ శాఖకు 18, హోం శాఖకు 10, ఇతర శాఖలకు 145 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సులు షురూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. తొలి దశలో వేర్‌హౌజ్ ఎగ్జిక్యూటివ్, కీ కన్సైనర్ ఎగ్జిక్యూటివ్, ఫినిషింగ్ స్కిల్స్ ఇన్ నర్సింగ్ ఎక్సలెన్స్, ఫార్మా అసోసియేట్ ప్రోగ్రాం కోర్సులను నవంబర్ 4 నుంచి నిర్వహించనున్నారు. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబర్ 29 వరకు గడువుంది. తాత్కాలికంగా వీటిని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్ఐసీ), నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ప్రాంగణాల్లో చేపట్టనున్నారు. ఆసక్తి, అర్హులైన అభ్యర్థులు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు.

డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు అన్యాయం

- ఎస్సీ,ఎస్టీయూఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డీఎస్సీ ద్వారా చేపట్టిన ఉపాధ్యాయ నియామకాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్సీ,ఎస్టీయూఎస్‌టీఎస్ తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్, ప్రధాన కార్యదర్శి చావన్ సుభాన్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓపెన్ మెరిట్‌లో ఎంపికైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అభ్యర్థులను ఆయా రిజర్వేషన్ కేటగిరీల కింద నియామకం చేశారని తెలిపారు. దానివల్ల ఆ కేటగిరీలోని రిజర్వేషన్ అభ్యర్థులు నష్టపోయారని పేర్కొన్నారు. ఇంకోవైపు పోస్టింగ్‌ల కంటే ముందు నియామకాల సమయంలోనే లోకల్‌బాడీ, గవర్న మెంట్ అనే ఆప్షన్ అడగడం వల్ల అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారని తెలిపారు. నియామకం తర్వాత పోస్టింగ్‌లు ఇచ్చే సమయంలో వెబ్‌ఆప్షన్ల ద్వారా లోకల్‌బాడీ, గవర్నమెంట్ ఏది కావాలో అడగాలని వివరించారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ అభ్యర్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సామాజిక న్యాయం పాటించాలి : బీటీఏ

డీఎస్సీ నియామకాల్లో యాజమాన్య ఆప్షన్ ఫామ్‌తో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని బీటీఏ అధ్యక్షులు కె చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 1:1 నిష్పత్తిలో ఉపాధ్యాయ ఉద్యోగం వస్తుందనుకున్న రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు రాలేదని తెలిపారు. ఓపెన్ కోటాలో ఎంపికైన అభ్యర్థులను ఆ రిజర్వేషన్ కేటగిరీల్లో ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఓపెన్ కేటగిరీలో వారు ఉద్యోగం పొందితే రిజర్వేషన్ కేటగిరీలో మరొకరికి ఉద్యోగం వచ్చేదని తెలిపారు.

కానీ మెరిట్‌లో ఉన్న వారికి రిజర్వేషన్ కేటగిరీలో ఎంపిక చేయడం వల్ల ఆ కేటగిరీలో ఉన్న మరొకరికి ఉద్యోగం రాకుం డా పోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిం చాలనీ, వారికి ఉద్యోగాలు కల్పిం చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పార్టీలో నేను చెప్పిందే ఫైనల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మూసీ పరివాహక ప్రాంతాల్లో అనేక కష్టాలకోర్చి 30, 40 ఏండ్ల కింద పేదలు కట్టుకున్న ఇండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు హైడ్రాపేరుతో కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తప్పుబట్టారు. హైడ్రా విషయంలో బీజేపీ నేతల మధ్య భిన్నాభిప్రాయాలుండటంపై ప్రశ్నించగా.. పేదల ఇండ్లను కూల్చాలని తమ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎక్కడైనా చెప్పారా? అని అడిగారు. పార్టీలో తాను చెప్పిందే ఫైనల్ అనీ, అదే పార్టీ వాయిస్ అని చెప్పారు. దామగుండంలో రాడార్ స్టేషన్ ఏర్పాటు, దేవాదాయ భూముల బదిలీపై అడగ్గా..దానిపై పూర్తిస్థాయిలో అవగాహన లేదంటూనే రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామంటూ దాటవేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. జమ్మూకాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరు ద్ధరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హర్యానాలో ఈవీఎం ట్యాపరింగ్ వల్లనే బీజేపీ గెలిచిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణల ను ఖండిం చారు. కాంగ్రెస్ లేఖకు ఈసీ దీటుగా జవాబి చ్చిందని చెప్పారు. జమ్మూకాశ్మీర్‌లో రెండో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఎదగడం సంతోషంగా ఉందన్నారు. జమ్మూలో 29 సీట్లు గెలిచామనీ, కాశ్మీర్ లోయలోనూ తమ ఓటు బ్యాంకు పెరిగిం దని చెప్పారు. ఇండిపెండెంట్లు ఎక్కువ ఓట్లు చీల్చడం ద్వారా హంగ్ ఏర్పడుతుందని తాము భావించామన్నారు. కానీ, జమ్మూలో బీజేపీవైపు, కాశ్మీర్‌లో ఎన్‌సీవైపు ఏకపక్షంగా ఓటర్లు మొగ్గు చూపారని చెప్పారు. ఎలాంటి హింస లేకుండా, బైపోలింగ్ లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందన్నారు.

ఐదుగురు నామినేటెడ్ ఎమ్మెల్యేల ఎన్నిక పార్లమెంట్ చేతుల్లో ఉందని చెప్పారు. బీడీసీ, డీడీసీలను దారిలో పెట్టామనీ, పంచా యతీలకు ఎన్నికలు నిర్వహించి వాటా మేరకు నిధులు కేటాయించామని తెలిపారు. బీఆర్ఎస్‌తో కలిసిపోయే ప్రసక్తే లేదనీ, రాష్ట్ర సర్కారుపై తాము ఒంటరిగానే పోరాడుతామని చెప్పారు.

రిటైనింగ్ వాల్‌కట్టి మూసీని సుందరీకరించొచ్చు

మూసీ ప్రక్షాళన కోసం పేదల ఇండ్లను కూల్చాల్సిన పనిలేదనీ, రిటైనింగ్ వాల్ కట్టి సుందరీకరించొచ్చని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే అక్కడ పేదలు ఇండ్లు కట్టుకున్నారనీ, ప్రభుత్వమే రోడ్లు, డ్రయినేజీ, తాగునీటి సరఫరా, ఇంటి నెంబర్ల కేటాయింపు తదితర సౌకర్యాలు కల్పించిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ ఇండ్లను కూల్చడమేంటని ప్రశ్నించారు. పేదలకు అండగా తమ పార్టీ ఉంటుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మూసీపై కట్టిన మెట్రోస్టేషన్‌ను, ఎంజీ బస్‌స్టేషన్‌ను ప్రభుత్వం కూలుస్తుందా? అని నిలదీశారు. సీఎం కూర్చొని మూసీ పరివాహక ప్రాంతంలోని పేదలను ఒప్పించి వారిని మంచి ప్రాంతాలకు తరలిస్తే తమకు ఏ అభ్యంతరమూ లేదని స్పష్టం చేశారు. డ్రయినేజీ నీళ్లు మొత్తం మూసీలోనే కలుస్తు న్నాయనీ, దానికి ప్రత్యామ్నాయం చూపెట్టకుండా సుందరీకరణ ఎలా సాధ్యమని నిలదీశారు. 1.50 లక్షల కోట్ల రూపాయలతో ఏం చేయబోతున్నారు? దాని కోసం మలక్‌పేట రేసు కోర్సు స్థలాన్ని అమ్మాలని చూడటమేంటి? సుందరీకరణకు సమగ్ర కార్యాచరణ ఏది? ఇండ్లు కూలగొట్టిన తర్వాత సుందరీకరణ ఆగిపోతే బాధిత పేదల పరి స్థితేంటి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ముందు హైదరాబాద్ చుట్టు పక్కలున్న సబ్‌అర్బన్ ప్రాంతాల్లో డ్రయినేజీ, తాగునీటి, రోడ్ల లాంటి మౌ లిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.

గుట్టుగా లింగనిర్ధారణ పరీక్షలు

- ముఠా సభ్యులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలంలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్టు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఎస్పీ వివరాలు వెల్లడించారు. రాజంపేట్ మండల కేంద్రానికి చెందిన బల్ల రవీందర్ గతంలో రాజం పేట్‌తోపాటు, కామారెడ్డిలోని కౌసల్య ఆస్పత్రిలో స్కానింగ్ విభాగంలో పనిచేసేవారు. 2021లో కౌసల్య హాస్పిటల్ సీజ్ కావడంతో ఖాళీగా ఉన్నాడు. డబ్బులు సంపాదించాలనే ఆశతో గతంలో అనుభవం ఉన్నటు వంటి లింగ నిర్ధరణ పరీక్షలు నిర్వహించేందుకు ఆన్‌లైన్‌లో అల్ట్రా సౌండ్ స్కానర్ గురించి తెలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ అర్బన్ గాంధీనగర్‌కు చెందిన కొట్టాల సాంసంన్, కృష్ణా జిల్లా ప్రకాష్ నగర్‌లోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన చింతలపూడి దుర్గాప్రసాద్ నుంచి స్కానర్‌ను కొను గోలు చేశాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఇంట్లోనే స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. కాగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీఎంహెచ్ కాలనీకి చెందిన బోయిని యాదగిరి, దోమకొండ మండలం గొట్టుముక్కల గ్రామంలో ఆర్ఎంపీగా విధులు నిర్వహిస్తున్న భిక్కీ ప్రవీణ్ కుమార్‌ను గర్భిణులను లింగనిర్ధారణ కోసం ఆయన దగ్గరకు పంపేవారు. కాగా సమాచారం అందుకున్న సీసీఎస్ పోలీసులు.. స్థానిక రాజంపేట్ పోలీసులతో కలిసి గురువారం సోదాలు చేయగా.. ఆ సమయంలో సిద్దిపేట్ జిల్లా వర్గల్‌కు చెందిన మహిళకు లింగ నిర్ధారణ చేస్తుం డటంతో పోలీ సులు పట్టుకున్నారు. అనుమతి లేకున్నా స్కానర్‌ను విక్రయించినవారితో పాటు సహకరిస్తున్న ఇద్దరిని, ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి అల్ట్రా సౌండ్ (మిన్డ్రే కంపెనీ), ట్రెండుసర్ కేబుల్ (ప్రోబి), పవర్ కేబుల్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం అక్టోబర్ 12, 2024 www.navatelangana.com

విమలక్కను శాలువాతో సత్కరించిన ఉప్పల



నవతెలంగాణ- నాగోల్

బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా నాగోల్‌లోని తన నివాసానికి విచ్చేసిన ప్రజా గాయకురాలు విమలక్కను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా శాలువాతో సత్కరించి.. చీరను బహుకరించి బతకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆడి, పాడి అణగారిన ప్రజల పక్షం నిలబడుతూ..నిత్యం విమలక్క బడుగు జీవుల బతుకుల్లో వెలుగులు నింపాలన్నారు.

విజయదశమి మహోత్సవంలో కార్పొరేటర్



నవతెలంగాణ-చంపాపేట్

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చంపాపేట్ మంద నరసింహారెడ్డి గార్డెన్ ప్రాంగణంలో విజయదశమి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పద సంచలనం రూట్ మార్చ్ రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ వీధులలో వేలాది మంది కార్యకర్తలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని నగర్ అధ్యక్షులు లట్టుపల్లి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట వెంకట్, నాగేశ్వర్ రావు, రాజేందర్ గౌడ్, బద్రి, శ్రీధర్ రెడ్డి, సుధాకర్ చారీ, కుమార్, రాంరెడ్డి, చైర్మెన్ రంగారెడ్డి, శంకర్, యెశ్వంత్, అనిల్, శ్రీనివాస్ గౌడ్, వేణు, లక్ష్మీ నారాయణ రెడ్డి, రత్నమాచారీ, కృష్ణ కాంత్, ధరణిధర్, టి కృష్ణ పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు హెూల్డర్‌కు

మధుయాష్కీ గౌడ్ భరోసా



నవతెలంగాణ - వనస్థలిపురం

గిన్నిస్ రికార్డు హెూల్డర్ క్రాంతి కుమార్ శుక్రవారం టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంత్రి కుమార్‌కు మధుయాష్కీగౌడ్ నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ కాంత్రి కుమార్‌ను 'క్రాంతి డ్రిల్ మెన్'గా అందరూ పిలుచుకుంటారని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా అడ్డగూడూరు క్రాంతి కుమార్ సొంత గ్రామం అని, అతని తల్లీదండ్రులు మేస్త్రి పని చేస్తారన్నారు. చిన్నప్పటి నుంచి కాంత్రి కుమార్ కూడా కూలీ పని చేసుకుంటూనే ఎదిగాడని అన్నారు. ఎమ్మెస్సీ వరకు చదివిన అతను.. తనకంటూ ఒక గుర్తింపు ఉండాలన్న భావనతో వినూత్నంగా రికార్డులు సాధించేలా సాధనలు చేశాడని వెల్లడించారు. దాదాపు 10 ఏళ్లుగా సాధన చేయగా 4 విభాగాలలో గిన్నిస్ రికార్డులు సాధించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారని అన్నారు. నాలుకతో టేబుల్ ఫ్యాన్‌ను 60 సెకండ్లలో 57 సార్లు ఆపారు, రెండు అడుగుల కత్తిని నోట్లో పెట్టుకుని 1944 కేజీల వాహనాన్ని లాగడం, 60 సెకండ్లలో 22 మేకులను ముక్కులలో సుత్తితో కొట్టడం, సలసల కాగుతున్న నూనెలో నుంచి 60 సెకండ్లలో 17 చికెన్ పీసులు చేతితో తీయడం వంటి ప్రదర్శనలు చేశాడని వివరించారు. ప్రదర్శనలు ఇవ్వడానికి త్వరలో లండన్ వెళ్లనున్న అతనికి స్పాన్సర్షిప్ చేస్తానని మధుయాష్కీ హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ నుంచి తగిన సహాయం, ప్రోత్సాహం అందించేలా చూస్తానని భరోసా ఇచ్చారు.







నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు

రోడ్డుపై పారుతున్న మురుగునీరు..

నవతెలంగాణ వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లోని స్విమ్మింగ్ పూల్, ప్లే గ్రౌండ్ లో డ్రయినేజీ పొంగి ప్రవహించుకుంటూ, క్రాంతి హిల్స్ కాలనీ నుండి సుష్మా చౌరస్తా వరకు పారుతున్నది. గత మూడు నాలుగు రోజుల నుండి డ్రయినేజీ పొంగి రోడ్డుపై పారుతున్నదని జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు క్రాంతి హిల్స్ కాలనీ అధ్యక్షుడు బద్దం రామ్ రెడ్డి పలుసార్లు తెలిపారు. అయినప్పటికీ పరిష్కార మార్గం చూపలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలనీవాసులు పండుగ పూట బయటికి రావాలన్నా, ఇండ్లలో ఉండాలన్న దుర్గంధమైన వాసనతో ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్డుపై నడవాలంటే ప్రజలు, వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. ఈ పరిశీలనలో మిట్ట నరసింహ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పరిష్కార మార్గాన్ని చూపండి

సుష్మ థియేటర్ వెనకాల గల క్రాంతి హిల్స్ కాలనీ లోకి డ్రయినేజీ ఉప్పొంగి ప్రవహిస్తున్నది. పలు మార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధు లకు తెలియపరిచినా జీహెచ్ఎంసీ సిబ్బంది వచ్చి చూసి పొయ్యారు తప్పా దాని పరిష్కార మార్గాన్ని చూపలేదు. పండుగ పూట పిల్లలు, మహిళలు, కాలనీవాసులు బయటికి రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు.



క్రాంతి హిల్స్ కాలనీ
ప్రధాన కార్యదర్శి కంచర్ల సత్తిరెడ్డి

సమస్యను పరిష్కరించండి

క్రాంతి హిల్స్ కాలనీ లో రోడ్డు మీద దుర్గంధమైన వాసనతో మురుగునీరు ప్రవహి స్తున్నది. ప్రజలు, వాహన దారులు బయటికి రావాలంటే భయపడు తున్నారు. వెంటనే సంబం ధిత అధికారులు ఈ సమస్యను పరిష్క రించాలి.



సీపీఐ(ఎం)
ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య

వడ్డెరుల హక్కుల సాధనే ధ్యేయం

- వీఆర్పీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ - చంపాపేట్

వడ్డెరుల హక్కుల సాధనే ధ్యేయంగా వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి (వీఆర్పీఎస్) ముందుకు సాగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గుంజి సంతోష్ కుమార్ వడ్డెరాజ్, తమ్మిశెట్టి శివకృష్ణ వడ్డెరాజ్ అన్నారు. శుక్రవారం సంఘం ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. వీఆర్పీఎస్ రాబోవు రోజుల్లో వడ్డెర్ల సంక్షేమం కోసం చేయాల్సిన కార్యక్రమాలు, విధివిధానాలపై చర్చించినట్టు తెలిపారు. రాబోవు రోజుల్లో వీఆర్పీఎస్ వడ్డెర్ల సమస్యలపై పోరాటాలు చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వడ్డెర్ల పలు డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి వాటిని నేరవేర్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో వీఆర్పీఎస్ ముఖ్య నాయకులు బత్తుల ఉపేంద్ర, గంగాధర్, భానుప్రసాద్, శంకర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



నగర ప్రజలకు దసరా శుభాకాంక్షలు

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

దసరా పండుగ సందర్భంగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నగర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని, చెడుపై మంచి గెలుపు అని, అధర్మంపై ధర్మం విజయాన్ని సూచిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ పండుగ సమాజంలో స్నేహం, ఐక్యత, శాంతి, సత్ప్రవర్తనను ప్రోత్సహించాలని కోరారు. నగర ప్రజలకు సంక్షేమం, సుఖసంతోషాలు సర్వదా ఉండాలని మేయర్ ఆకాంక్షించారు. నగర ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య, శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఆమె కోరారు.

దసరా శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దసరా పండుగ సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ విజయానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. నగర ప్రజలు పండుగను సంతోషంగా, ఐక్యతతో, సహనంతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. విజయదశమి అందరి జీవితాల్లో విజయాన్ని ఆరోగ్యాన్ని, ఆనందాన్ని తీసుకురావాలని కోరారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి ఇది ఒక మంచి శుభారంభం కావాలని ఆమె ఆకాంక్షించారు.

పువ్వులను దేవతలా పూజించే పండుగ బతుకమ్మ

- కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్

నవతెలంగాణ - మీర్‌పేట్

రంగురంగుల తీరొక్క పూలను తీసుకువచ్చి బతుకమ్మగా పేర్చి చుట్టూ చప్పట్లు కొడుతూ ఆడే పండుగ తెలంగాణ ఆడపడుచుల గొప్ప పండుగ బతుకమ్మ, పువ్వులనే దేవతల భావించి పూజించే పవిత్రమైన గొప్ప సాంస్కృతి పండుగ బతుకమ్మ అని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని శ్రీసాయి కృపానగర్ కాలనీ, జయభారత్ నగర్ కాలనీ, విజయపురి కాలనీ, పాశ్ కాలనీ ఫేస్ 2, సాయి సామ్రాట్ నగర్ కాలనీ, దాసరి నారాయణరావు కాలనీల ఆడపడుచులు మంత్రాల చెరువు కట్టపై మున్నూరుకాపు సంఘం నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ తన సొంత డబ్బులతో మహిళలకు బతుకమ్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్మాన్ ఘాట్ దేవస్థానం డైరెక్టర్ మేకల యాదగిరి, జిల్లెల్లగూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎనుగుల అనిత, అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



దుర్గా మాత పూజలో పలువురు నాయకులు



నవతెలంగాణ-చంపాపేట్

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాధవ నగర్ కాలనీలో 9వ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మెన్ నల్ల రఘురామారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకలలో మాజీ వార్డ్ మెంబర్ జగదీష్ గౌడ్, బాలకృష్ణ, గోపాల్ ముదిరాజ్, శేఖర్ రెడ్డి, మనోహర్ కార్తీక్ ముదిరాజ్, శివ, వాసు, ప్రవీణ్ సంతోష్ రెడ్డి, మధుకర్, అజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లలో దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాముల యాదవ్ దర్శించారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్, బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్ నడికుడ



యాదగిరి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేటర్లు బంగారు అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలో 4వ డివిజన్‌లో కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, నాయకులు తుపాన్ రెడ్డి, మాధవ రెడ్డి, మహేందర్ రావు, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -నాగోల్



దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాగోల్‌లో 9వ రోజు సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మరియు ఉప్పల స్వప్న అమ్మవారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్న గౌడ్, ప్రదీప్, ఉమా మహేష్ గుప్త, సత్యనారాయణ, రాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అల్కాపురి శ్రీ విద్యా శక్తి పీఠంలో తొమ్మిదవ రోజు శుక్రవారం మహిశాసురమర్థిని అలంకరణలో అమ్మవారికి జరిగిన సుహాసిని పూజలో హైదరాబాద్ పార్లమెంటు బీజేపీ ఇంచార్జి మాధవి లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠం వ్యవస్థాపకులు దేవి



ఉపాసకులు బ్రహ్మశ్రీ నారాయణం చక్రవర్తి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని మూల మంత్రం జపంతో మాదవి లతకు అవాహణ చేసి అమెను అమ్మవారిగా భావించి భక్తులు దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా మాజీ ఇంచార్జి సుధాకర్ శర్మ, ఆద్యాత్మిక వేత్తలు గాయిత్రి వెంకట భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీరామ్ కాలనీలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గ ఉత్సవ సమితి, యంగ్ ఇండియన్స్ ఉత్సవ సమితి వారి దుర్గాదేవి మండపాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోజ్, నాయకులు సంతోష్, పెబ్బేటి నాగార్జున, సుమిత్, జి సురేష్, కిరణ్, ఏ శ్రీనివాస్, కృష్ణ, రణధీర్ కుమార్, సురేష్, వీరేష్, భరత్, ప్రదీప్, ఆకాష్, కిరణ్, హరి, దీపక్, వంశీకృష్ణ, ప్రదీప్, శేఖర్, మనోజ్ రెడ్డి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | అక్టోబర్ 12, 2024 | www.navatelangana.com

కేసీఆర్‌ను కలిసిన కార్పొరేటర్ పన్నాల



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావులను శుక్రవారం కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మల్లాపూర్‌లోని శ్రీ నందీశ్వరాలయంలో శ్రీనివాసరావు, ప్రదీప్ సాహు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి గౌడ్, రాజేష్, కుంటి కృష్ణ, వాసుగౌడ్, దయాకర్ రెడ్డి, రఘు, శ్రీశైలం, దత్తు, రాములు, సాయి, రాములు నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాష్ట్ర ప్రజలకు, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు దసరా ఒక ప్రత్యేకమైన వేడుక అని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో చెడు మీద మంచి విజయానికి సంకేతంగా విజయ దశమిని జరుపుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

భారత్ - బంగ్లాదేశ్ మ్యాచ్‌కు భారీ బందోబస్తు

- 2600 మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం
- రంగంలోకి 14 ప్లాటూన్స్, 250 మంది సెక్యూరిటీ వింగ్ బృందాలు
- ల్యాప్‌టాప్, హెల్మెట్లు, వాటర్ బాటిళ్లపై నిషేధం





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్‌నేషనల్ స్టేడియంలో జరగబోయే భారత్ - బంగ్లాదేశ్ టీ20 మ్యాచ్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు రాచకొండ సీపీ మహేశ్ భగవత్ స్పష్టం చేశారు. శనివారం జరిగే ఒక్కరోజు మ్యాచ్ ఏర్పాట్లపై మహేశ్ భగవత్ వివరించారు. భారత్ - బంగ్లాదేశ్ టీ20 మ్యాచ్ నేపథ్యంలో మరింత అప్రమత్తతో ప్రత్యేక బలగాలను రంగంలోకి దించామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా 250 ప్రత్యేక బలగాలతోపాటు, 400ట్రాఫిక్, 1662 లా అండ్ ఆర్డర్, ఆర్మ్‌డ్ ఫోర్సు 6 బలగాలతోపాటు అక్టోపస్ 2 టీమ్‌లు, 14ప్లాటూన్స్‌ను ఉపయోగిస్తున్నామన్నారు. మొత్తం 2600 మందితో భద్రతను కట్టుదిట్టం చేశామని, ప్రతొక్కరి కదలికలను గమనించేందుకు ప్రత్యేకంగా జాయింట్ కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్టేడియం పరిసరాలతోపాటు పార్కింగ్ ప్రాంతాల్లో 300 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మ్యాచ్‌కు వచ్చేవారు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని సూచించారు. శనివారం రాత్రినుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు మెట్రో రైళ్లు, బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు.

సెల్‌ఫోన్లకు అనుమతి

స్టేడియం దాదాపు 39వేల సిట్టింగ్ కెపాసిటీ ఉందని, మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్టేడియం గేట్లు సాయంత్రం 4 గంటలకే ఓపెన్ చేస్తారని సీపీ స్పష్టం చేశారు. ఒకసారి స్టేడియంలోకి ప్రవేశించిన తర్వాత బయటకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వరన్నారు. గాయపరిచే విధంగా ఉండే వస్తువులకు అనుమతి లేదన్నారు. ముఖ్యంగా ల్యాప్‌టాప్, కెమెరాలు, అగ్గిపెట్టెలు, బ్యానర్లు, సిగరెట్లు, హెల్మెట్లు, బ్యాటరీలు, బ్యాగ్స్, వాటర్ బాటిల్స్‌తో పాటు ఆహార పదార్థాలను స్టేడియం లోపలికి అనుమతించబడవన్నారు. సెల్‌ఫోన్లను, ఇయిర్ ఫోన్లను అనుమతిస్తామని తెలిపారు. తినుబండారులు, వాటర్ బాటిళ్లు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని, అలాంటి వారిని గుర్తిస్తే సమీపంలోని విజిలెన్స్ బృందాలు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

షీ టీమ్స్‌తో ప్రత్యేక నిఘా

మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేకంగా షీ బృందాలను రంగంలోకి దించుతున్నామన్నారు. ఈ బృందాలు పోకిరీల ఆగడాలను అరికడ్తాయన్నారు. పోకిరీలు వేధింపులకు గురిచేసినా షీ బృందాలకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. బ్లాక్ టికెట్లపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎలాంటి సహాయసహకారాలకైనా డయాల్ 100ను ఉపయోగించుకోవాలని కోరారు. పోలీసులు సూచించిన విధంగా పార్కింగ్ స్థలాల్లో వాహనాలను పార్క్ చేయాలన్నారు. ప్రతొక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.

అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పది



- శ్రీగంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బిర్రు బాలమల్లయ్య

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని శ్రీ గంగా చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ బిర్రు బాల మల్లయ్య అన్నారు. నేరేడ్‌మెట్ పరిధిలోని రేణుక నగర్‌లో భజరంగ్‌దల్ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద శనివారం బిర్రు బాల మల్లయ్య సమక్షంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్నం పరబ్రహ్మ స్వరూపమని తెలిపారు. ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రెటరీ కెఎల్ నారాయణ రెడ్డి, సంఘ సేవకులు సెర్ల అనిల్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మందముల పరమేశ్వర్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నియామకమైన బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, డైరెక్టర్లు నాగిళ్ల బాల్‌రెడ్డి, విఠల్ నాయక్, పూర్ణ యాదవ్‌లు కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. తమ నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పని చేస్తేనే గుర్తింపు



- మేడ్చల్ మార్కెట్ కమిటీ మెంబర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్

నవతెలంగాణ-జవహర్ నగర్

పార్టీ కోసం కష్టపడి పని చేస్తే తగిన సమయంలో పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని దమ్మాయిగూడ మున్సిపల్ మహిళా ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మార్కెట్ కమిటీ మెంబర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ అన్నారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ మెంబర్‌గా నియామమైన సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ ఎన్నికకు సహకరించిన తోటకూర వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్, దమ్మాయిగూడ ప్రెసిడెంట్ ముప్పు రామారావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గోగుల సరిత, కాంగ్రెస్ శ్రేణులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారందరినీ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిత్య బైక్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

- తన తల్లి చావు బతుకుల మధ్య ఉందని చెప్పినా కనికరించని వైనం
- సీపీఐ మండల కార్యదర్శి దుబ్బకోటి ఆంజనేయులు



నతెలంగాణ- మేడ్చల్

ఆదిత్య బైక్ జోన్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి దుబ్బకోటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఇటీవల బైక్ ఈఎంఐ కట్టలేదని ఉదయ్ అనే యువకుడిని షోరూంలో బంధించి దాడి చేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న బాధితుడు ఉదయ్ తన తల్లి ఆరోగ్య పరిస్థితి తీవ్ర విషమంగా ఉందని చెప్పినా వినకుండా బైక్ జోన్ సిబ్బంది ఇబ్బందులకు గురి చేయడం పట్ల మండిపడ్డారు. అంతటితో ఆగకుండా బైక్ జోన్ సిబ్బంది ఉదయ్‌ను వారి ద్విచక్ర వాహనంపై మేడ్చల్‌లోని ఆదిత్య బైక్ జోన్ వద్దకు తీసుకువచ్చి నానా దుర్భాషలాడి బంధించి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మేడ్చల్ పోలీసుల వెంటనే స్పందించి దాడి చేసిన బైక్ జోన్ యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదిత్య బైక్ జోన్ ఎదుట నిరసన చేస్తామని హెచ్చరించారు.



బతుమ్మ ఉత్సవాల్లో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన మహిళలకు కీసర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెజుగం శ్రీనివాస్ గుప్తా శుక్రవారం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలోగ్రామ పెద్దలు పాల్గొన్నారు. -నవతెలంగాణ,కీసర

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



- అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ సునీత రాము యాదవ్
- శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దసరా పండుగను పురస్కరించుకొని శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ సంతోష్ నగర్ లోని అంబా భవాని టెంపుల్ వద్ద టెంపుల్ చైర్మన్ తోట కిట్టు ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమాలకు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనమివ్వగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహికులు నాగభూషణం, రాము, నరసింహారావు, రాజు, గణేష్ ముదిరాజ్, భక్తులు, పాల్గొన్నారు.

దసరాకు జెండా ఆవిష్కరణ చేసేందుకు సహకరించడం అభినందనీయం

- మాజీ సర్పంచ్ బాబు యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసేందుకు గ్రామస్తులు సహకరించడం అభినందనీయ మని మాజీ సర్పంచ్ బాబు యాదవ్ ధన్యవాదాలు అన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడు తూ.. గ్రామ సర్పంచ్ హెూదాలో తాను జెండా ఆవిష్కరించేందుకు అన్ని విధాల సహకారం అందించి తోడుగా నిలిచిన గ్రామ నాయకులు, యువకులు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. దసరా పండుగ రోజున జెండా ఎగురవేసి అనంతరం జమ్మిచెట్టు పూజ, రావణ దహనం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నా రు. పటేల్, పట్వారీ వ్యవస్థను మాజీ సీఎం ఎన్టీ రామారావు ప్రభుత్వం 1984లో రద్దు చేసినప్పటికీ పూడూరులో ఇంకా కొనసాగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మజ్జిగ కుటుంబం వారే జెండా ఎగురవేస్తుం డడంతో తాను గ్రామ సర్పంచ్‌గా 2019 గెలిచిన తర్వాత పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు అయ్యిందని, సర్పంచ్ హెూదా ఉన్న వారే జెండా ఎగుర వేయాలని కోరగా కొందరు తమ స్వార్థ రాజకీయాల కోసం సాంప్రదాయం పేరుతో గ్రామంలో ఇంకా అదే వ్యవస్థను కొనసాగిస్తున్నారని అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో మరోసారి జెండా పంచాయితీ తెరపైకి వచ్చిందని గుర్తు చేశారు. దీంతో రెండు వర్గాల వారిని పోలీసులు రెండు సార్లు పిలిపించి మాట్లాడారని తెలిపారు. చివరకు పోలీసులు ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ బి నాగిరెడ్డి, తహశీల్దార్ శైలజ సమక్షంలో ప్రస్తుతం జెండా ఎగుర వేస్తున్న మజ్జిగ కుటుంబం వారు ఈ ఒక్కసారి జెండా ఎగుర వేసి వచ్చే సంవత్సరం 2025 నుంచి జెండా ఎగురవేయబోమని పోలీసుల సమక్షంలో ఒప్పంద పత్రం రాసి ఇచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుండి ఎవరు పదవిలో ఉంటే వారు లేక అధికారులు జెండా ఎగుర వేసేందుకు తమకు అభ్యంతరం లేదని చెప్పారు. దీంతో పోలీసులు, అధికారులు ఈ ఒక్కసారి ఓపికతో ఉండాలని, రెండు జెండాలు ఎగుర వేయవద్దని కోరారు. కాబట్టి ఈ ఏడాదితో పటేల్, పట్వారీ వ్యవస్థ పోతుందని పోలీసుల, అధికారుల రిక్వెస్ట్ మేరకు రేపు గాంధీ విగ్రహం వద్ద జెండా ఎగుర వేయడం లేదని చెప్పారు. పటేల్ పట్వారీ వ్యవస్థను గ్రామంలో రద్దు అవడంతో గర్వంగా ఉందన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు అయినప్పటికీ సాంప్రదాయం అనే ముసుగులో ఇంకా అదే కొనసాగించాలని ప్రయత్నానికి వ్యతిరేకం తప్పా.. ఏ వ్యక్తికో ఏ వర్గానికో వ్యతిరేకం కాదని వివరించారు.

ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు





- చెరువుల్లో బతుకమ్మ నిమజ్జనం
- ఆనందోత్సహాల్లో మహిళలు, యువతులు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లోని పలు కాలనీల మహిళలు శుక్రవారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మలను అలరించి, ఆటపాటలతో పోయిరావమ్మ బతుకమ్మ, మమ్ములను చల్లంగా చూడు బతుకమ్మ అంటూ బతుకమ్మలను నిజ్జనానికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో పలకల రేణుక, శోభ, నాగమణి, పద్మ, సుజాత, మున్ని, నరసమ్మ, యాదమ్మ, మేఘమాల, ప్రీతి, అనురాధ, స్థానిక కాలనీల లోని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి సర్కిల్ సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై ఏక్ కదం ఫౌండేషన్, దివ్యంగుల సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ లో పాల్గొన్నారు. వికలాంగులైన ఆడపడుచులు బతుకమ్మలను పేర్చి, పాటలు పడుతూ బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ సంస్కృతీ సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో బృంద, అమిత, కిరణ్, వినయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ప్రపంచంలో దేవుళ్ళను పూలతో పూజిస్తారు కానీ, పూలనే పూజించే ఒక గొప్ప సంస్కృతి మన తెలంగాణదని వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, రాష్ట్ర ఎస్ టి మోర్చ ఉపాధ్యక్షురాలు ఉమ మహేశ్వరి ల ఆధ్వర్యం లో వినాయక్ నగర్ కృపా కాంప్లెక్స్ మా ఫర్నిచర్ వద్ద గురువారం రాత్రి పెద్ద ఎత్తున స్టేజ్ ఎర్పాటు చేసి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బతుకమ్మల పాటలు పాడుతూ ఆటలను ఆడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు అంటే మహిళలకు ఎంతో ఇష్టమైన పండుగని, తెలంగాణ సంస్కృతిలో మిళితమైన బతుకమ్మ ఉత్సవాలు అనాదిగా వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు ప్రసన్న, సుశీల, జ్యోతిర్మయి, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, నాయకులు నరసింహ గౌడ్, బజ్రంగ్, నీలం శీను,గడప నవీన్,సంతోష్, సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రామిక నగర్, ప్రగతి నగర్ లో గురువారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలలో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, మహిళ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో కార్పొరేటర్ పాల్గొని మహిళలతో కలిసి ఆనందోత్సాహాల నడుమ, పాటలు పాడుతూ సద్దుల బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.

కాప్రాలో..

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కాలనీలోని మహిళలు తిరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, రకరకాల బతుకమ్మలతో ఆటలు పాటలు పాడుతూ బతుకమ్మలను ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు అంటే మహిళలకు ఎంతో ఇష్టమైన పండుగని, తెలంగాణ సంస్కృతిలో మిళితమైన బతుకమ్మ ఉత్సవాలు అనాదిగా వస్తున్నాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, పిల్లలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్యారడైజ్‌లో కాలనీలో ..

పల్లె పారడైజ్ కాలనీలో బతుకమ్మ సంబరాల సందర్భంగా మన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని పల్లె పారడైజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, అశోక్ రెడ్డి,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,దనసాగర్ రెడ్డి, కాలనీవాసులు అందరం కలిసి ఎమ్మెల్యే ని సత్కరించడం జరిగింది











మహానవమి సందర్భంగా 33వ డివిజన్ కార్పొరేటర్ మాజీ సర్పంచ్ నిజాంపేట్ కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి శనివారం 191లో నల్ల పోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులతో నిజాంపేట్ ప్రజలందరి మీద ఉండాలని అందరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకొన్నట్టు తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్

18, 19 తేదీల్లో టెక్నికల్ ఈవెంట్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఘట్కేసర్ మండలం కొండాపూర్ గ్రామంలోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 18,19 తేదీలలో టెక్నికల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. ఆశక్తి గల విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ లోగా రిజిష్టర్ చేసుకోవాలని ఈవెంట్ నిర్వాహకులు తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా విద్యను అందించేందుకే ఇంటిగ్రేటడ్ స్కూళ్లు



- టీపీసీసీ అధికార ప్రతినిధి

డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలిపారు. అందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన భూమి పూజ, జ్యోతి ప్రజ్వలన, బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అందరికీ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు నిర్మించడాం చాలా గర్వంగా ఉందన్నారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ పాఠశాలలు నాలుగు నుంచి పన్నెండవ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన అందించడంతో పాటు ఒక్కో లైబ్రరీలో ఐదు వేల పుస్తకాలు, అరవై కంప్యూటర్లు, తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, ప్రత్యేకంగా స్పోర్ట్స్ గ్రౌండ్ ను కూడా ఏర్పాటు చేస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు, తెలంగాణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు వేల పాఠశాలలను మూసివేసిందని, పేదలకు విద్యను దూరం చేయాలన్న కుట్రతో బీఆర్ఎస్ సర్కార్ పని చేసిందని అన్నారు.

విజయదశమి అంటేనే విజయం

- జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



విజయదశమి అంటేనే విజయం అని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. దసరా (విజయ దశమి) పండగ విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అని తెలిపినారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు దుర్గామాత ను వివిధ అలంకరణలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, అనంతరం విజయదశమి (దసరా) పండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహా ల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి





దసరా పండుగ పురస్కరించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చుతూ.. వారి వారి వ్యాపార, వారి ఉద్యోగాల్లో ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ అందరికీ విజయం చేకూర్చాలని, ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.

కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు..

దసరా పండుగ పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చుతూ .వారి వారి వ్యాపార కార్యకలాపాల్లో. వారి ఉద్యోగాల్లో ముందుకు వెళ్లాలని. విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ యువత ఉద్యోగ ఉపాధి వ్యాపారాలలో అభివృద్ధి సాధించాలని అందరికీ విజయం చేకూర్చాలని.. ఆ అమ్మవారు ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు.

నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలి



- సీఐ నరసింహ రాజు

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలోని దసరా నవరాత్రుల సందర్భంగా పండుగల వేళ ఏలాంటి నేరాలకు పాల్పడకుండా సత్రృవర్తన కలిగి ఉండాని బాలానగర్ సీఐ నర్సింహరాజు రౌడీషీటర్లను హెచ్చరించారు. దసరా పండుగ సందర్భంగా శాంతి భద్రతల నేపథ్యంలో గురువారం బాలానగర్ పోలీస్ స్టేషన్లో సిఐ నర్సింహరాజు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను పిలిపించి వారికి పండుగ సందర్భంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడవద్దని సత్రృవర్తన కలిగి ఉండాలని హితవు పలికి నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనాసరే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నర్సింహరాజు హెచ్చరించారు.

మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కొలన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్‌ని శుక్రవారం కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్. జీత్తయ్య ముదిరాజ్, సత్తి రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

నరేందర్ రెడ్డిని కలిసిన కొలన్..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం. నరేందర్ రెడ్డిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్.జీత్తయ్య ముదిరాజ్, సత్తి రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యలక్ష్మి ఇండస్ట్రీస్‌లో దసరా ఉత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి రంగారెడ్డి నగర్ డివిజన్, పంచశీల కాలనీలోని రాజలక్ష్మి ఇండస్ట్రీస్ పరిశ్రమలో దసరా ఉత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గాంధీనగర్ ఆర్య వ్యవస్థాపక అధ్యక్షులు,సంఘ సేవకులు డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దుర్గామాతకు పరిశ్రమ కార్మికులతో, పాటు పలువురు పారిశ్రామికవేత్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కార్మికులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుసూదన్ జంజుమ్,ఆత్మీయ అతిధులుగా వెంకటరమణ, అభినవ కవి, పుడమి రత్న అవార్డు గ్రహీత వాకిటి రామ్ రెడ్డి, పారిశ్రామికవేత్తలు గోపాలకృష్ణ రెడ్డి, రాఘవ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వాకాటి మనోహర్, రామారావు, అనురాధ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకిటి రామ్ రెడ్డి మాట్లాడుతూ స్వార్థం మీదనే సవారీ చేసే ఈ సమాజంలో మానవత్వం విలువలు కలిగిన చల్లని మనసున్న డా.చిల్లా రాజశేఖర్ రెడ్డి వికలాంగులకు, నిరాధారణకు గురైన అబాగ్యులకు, ఎంతో మంది నిరుపేదలకు, తాను సంపాదించిన దాంట్లో యాభై శాతం వంతు దానధర్మాలు చేస్తూ, సాహిత్య కళా రంగంలో సాహితీ ప్రియులను ప్రోత్సహిస్తూ, మానవసేవే మాధవ సేవగా తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేస్తున్న మహనీయులు అని కొనియాడారు. దుర్గదేవి, అయ్యప్ప నిండు దీవెనలతో ఆయన మరింత శక్తిని పొంది వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, కార్మికులు, పాల్గొన్నారు.

కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పూర్ణహుతి యజ్ఞం



నవతెలంగాణ-దుండిగల్

మహానవమి సందర్భంగా మహా పూర్ణాహుతి యజ్ఞాలతో నిజాంపేట ప్రజలందరూ ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలు కలగాలని ఆరోగ్యవంతులై జీవనం గడపాలని కోరుకుంటు నట్లు ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నవరాత్రులు సందర్భంగా పది రోజులుగా నిజాంపేట్ పరిధిలోని దేవాలయంలో జరుగుతున్నటువంటి మహా చండీయాగానికి శనివారం మహా పూర్ణాహుతిని జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల క్షేమమే మా సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, పంగా శ్రీనివాస్ రావు, ఆలయ ప్రథమ పూజారి సత్యం పంతులు, మల్లేష్, బిర్ర చందు, దేవేందర్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, రామానాయుడు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రకృతిని పార్వతి దేవిగా... పూలను గౌరమ్మగా ఆదరించే బతుకమ్మ తల్లి అందరి కుటుంబాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని... అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు చల్లగా ఉండాలని 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రరెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. 132 డివిజన్‌లోని మీనాక్షి ఎస్టేట్స్, కుత్బుల్లాపూర్ గ్రామంలో బతుకమ్మ వేడుకలలో ఆమె ఎంతో ఉత్సాహంగా ఆడారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తారా చంద్ర రెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మలో పేర్చే ప్రతి పువ్వుకు జీవం ఉంటుందన్నారు. సమాజంలో

అమ్మాయిలను బతకనీయండి... చదవనీయండి... గౌరవంగా ఎదగనీయండి అని ఆమె పిలుపునిచ్చారు. ఆడబిడ్డలను అన్ని రంగాల్లో రాణించే విధంగా సమాజంలో అందరూ సహకరించాలని కోరారు. వారి లక్ష్యానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఝాన్సీ, బాలమణి తదితరులున్నారు.

దుర్గామాత పూజల్లో సినీ,టీవీ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విజయదశమి (దసరా) పర్వదినం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి, గాంధీనగర్ పారిశ్రామిక వాడలో గల పవర్ టెక్ ట్రాన్స్ఫార్మర్స్ పరిశ్రమలో శుక్రవారం పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ పైడిపల్లి స్వామిగౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు దశరథ్, సినీ నటుడు బిగ్ బాస్ ఫేమ్ శివ బాలాజీ, జబర్దస్త్ మిమిక్రీ ఆర్టిస్ట్ రాకింగ్ రాకేష్,మన స్టూడియో ఎండి.మన చౌదరి, కిలారు సురేష్‌తోపాటు పరిశ్రమ డైరెక్టర్ సందీప్ గౌడ్, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎండి.పైడిపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ దుర్గమాత ఆశీస్సులతో పారిశ్రామికవేత్తలు,కార్మికులు,అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నగర్, చింతల్, రంగారెడ్డి నగర్, కుత్బుల్లాపూర్ విలేజ్, రాజీవ్ గాంధీ నగర్, చిత్తారమ్మా టెంపుల్ తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌ని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, దుర్గారావు చిత్తారమ్మ టెంపుల్ చైర్మెన్ అంతయ్య గౌడ్, యాదగిరి బాబు కూన జై కుమార్ గౌడ్, నరసింహారెడ్డి లింగం యాదవ్ వెంకటేష్ యాదవ్, మోతేశ్రీనివాస్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దసరా కానుక



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ గ్రామంలోని 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేట్ కార్యాలయం వద్ద 132 డివిజన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శుక్రవారం దసరా కానుకలను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి అందజేశారు. తన సొంత నిధులతో కానుకలను పంపిణీ చేసినట్లు తెలిపారు. నిత్యం జీడిమెట్ల డివిజన్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు కృషి చేస్తున్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి అన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కార్మికులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పారిశుధ్య కార్మికులు, బీజేపీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు వెండి ఆభరణాలు అందజేత



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అమ్మవార్ల దయతో డివిజన్ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు,అలివేలు మంగ అమ్మవార్లకు కార్పొరేటర్ కొలుకుల జగన్ శశికళ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి రెండు లక్షల ఐదు రూపాయల విలువగల వెండి కిరీటాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.అమ్మవార్లకు కానుకలను చెల్లించుకోవాలనే మొక్కును నవరాత్రుల సందర్భంగా చెల్లించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్.. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కృష్ణమాచార్యులు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, నరసింహారెడ్డి, తోక యాదగిరి, సాయిలు యాదవ్, సత్య రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో బతుకమ్మ..



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్‌లో బతుకమ్మ పండుగ సందర్భంగా వీధి దీపాలు కాకుండా అదనంగా రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరిం చారు. ప్రత్యేకంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో గౌర మ్మను పెద్ద పెద్ద బతుకమ్మలు తీసుకొచ్చి మంచినీటిలో నిమజ్జనం చేశారు. ఈ నేపథ్యంలో పులి మహాలక్ష్మి వీరేష్ గౌడ్ తీసుకొచ్చిన బతుకమ్మను కార్పొరేటర్ ఆవుల రవీం దర్ రెడ్డి భక్తితో తలపై పెట్టుకుని అమ్మవారి ఆశీస్సులకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి మండపాలలో ప్రత్యేక పూజలు..



కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్, పరిధిలోని దసరా ఉత్సవాలు అత్యంత వైభవపేతంగా జరుగుతున్నాయి. అమ్మవారి మండపాల వద్ద భక్తుల సందడి కొనసాగుతోంది. నియోజకవర్గ పరిధిలోని మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్, ఫతే నగర్, బేగంపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.

అసోసియేట్ డైరెక్టర్ అదృశ్యం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓ సినీ అసోసియేట్ డైరెక్టర్ అదృశ్యమైన ఘటన బంజారాహిల్స్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 13లో నివాసముంటున్న అసోసియేట్ డైరెక్టర్ చరణ్‌కు కొన్ని రోజులుగా ఆర్థిక పరిస్థితి బాగాలేదు. గత నెల 30న సికింద్రాబాద్ స్టేషన్‌కు తన తల్లి వస్తుందని ఇక్కడే ఉంటున్న మెహిదీపట్నంలోని బంధువుల ఇంటి వద్ద దింపేసి వస్తానని చెప్పి వెళ్ళిన చరణ్ తిరిగి రాలేదు. అతనికి స్నేహితుడు, రూమ్‌మేట్ అశ్విన్ ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. దాంతో బంజారాహిల్స్ పోలీసులకు అశ్విన్ ఫిర్యాదు చేశాడు. ఈ నెల 4న తన మెయిల్‌కు ఆర్థిక పరిస్థితి కుటుంబ పరిస్థితి ఆందోళనగా ఉందని, తన మానసిక పరిస్థితి బాలేదని చరణ్ మెయిల్ చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

రతన్ టాటాకు కార్పొరేటర్ నివాళ్లు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భారతదేశ పారిశ్రామికవేత్త రతన్ టాటా చిత్రపటానికి కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎస్‌ఆర్‌ఆర్ పురం సైట్ -1 లోని షహీద్ తుర్రే బాజ్ ఖాన్ కమ్యూనిటి హల్‌లో ఘన నివాళ్లర్పించారు. బోరబండ కార్పొరేటర్ బాబ ఫసియుద్దీన్, కాంగ్రెస్ ప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజారుద్దీన్, టీపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మెన్ మహమ్మద్ అసదుద్దీన్, కాంగ్రెస్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 6 కోట్ల ఆభరణాలు మాయం

- బంజారాహిల్స్ పోలీసులకు జ్యువెలరీ షాప్ యజమాని ఫిర్యాదు
- మేనేజర్ కూడా అదృశ్యం
- ఒత్తిడి కారణంగా అదృశ్యమయ్యాడని యజమాన్యంపై భార్య ఫిర్యాదు

నవతెలంగాణ-బంజారాహిల్స్

తమ జ్యూవెలరీ షాప్‌లో రూ. 6 కోట్ల ఆభరణాలు మాయమయ్యాయని ఓ జ్యూవెలరీ షాప్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంస్థలో పనిచేసే ఉద్యోగులపైనే అనుమానం వ్యక్తం చేశాడు. ఇదిలా ఉండగా ఆ షాప్ మేనేజర్ కూడా అదృశ్యమయ్యాడు. అయితే యాజమాన్యం వేధింపుల కారణంగా తన భర్త అదృశ్యమయ్యాడని బాధితుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వివరాల్లోకెళ్తే.. బంజారాహిల్స్‌లోని శ్రీ కష్ణ జ్యూవెలర్స్ షాప్‌లో రూ. 6 కోట్ల విలువైన ఆభరణాలు మాయమైనట్టు యజమాని కె. విజయ్‌కుమార్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు గురువారం కేసును సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఇటీవల ఆభరణాల ఆడిట్ జరిగిందని, పెద్ద ఎత్తున నగలు కనిపించకపోవడంతో ఉద్యోగులను ప్రశ్నించగా వారి నుంచి సరైన సమాచారం లేకపోవడంతో పోలీసులకు యజమాని సమాచారం అందించారు. ఇక్కడ బబ్బూరి శ్రీకాంత్ అనే వ్యక్తి సంస్థలో తీసుకున్న ఆభరణాలను కస్టమర్లకు ఇచ్చి రావాలంటూ ఇక్కడే పనిచేస్తున్న మరో ఉద్యోగి ఉదయ్ కుమార్ శెట్టికి అప్పగించినట్టు తెలిపారు. అయితే వీరిద్దరూ సంస్థ నమ్మకాన్ని వమ్ముచేస్తూ వినియోగదారులకూ ఇవ్వాల్సిన నగలను బయట మార్కెట్‌లో విక్రయించారని,అకౌంట్స్‌లో తేడాలు వచ్చినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.బబ్బూరి శ్రీకాంత్, ఉదయ్ కుమార్ శెట్టితో పాటు ఇదే సంస్థలో పనిచేస్తున్న చింటూ, సత్య,అజయ్, టింకూ,చంద్ర తదితరులు ఈ మోసానికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు చేయడంతో వీరందరిపై బీఎన్ఎస్ సెక్షన్ 316 (4), 318 (4)ల కింద పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా యజమాని మేనేజర్ సుకేతుషాకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. అయితే నగలు కనిపించకుండా పోయిన తర్వాత నుంచి సుకేతు షా కనిపించకుండా పోయాడని, అతని ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ ఉందని మేనేజర్‌పైనే యజమాని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు సుకేతుషాపై పోలీసులు కేసు నమోదు చేశారు. షాపులోనే పనిచేస్తున్న వారు అతనికి సహకరించి ఉండొచ్చనే అనుమానం వ్యక్తం చేయటంతో పోలీసులు షాపులో పనిచేసే వాళ్లను విచారిస్తున్నారు.

అయితే ఈ కేసులో మరో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. తన భర్త కనిపించడం లేదంటూ మేనేజర్ సుకేతు షా భార్య బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. శ్రీ కష్ణ జ్యువెలర్స్ మేనేజ్మెంట్ ఒత్తిడి కారణంగానే తన భర్త అదశ్యం అయ్యాడని ఫిర్యాదులో పేర్కొంది. ఒత్తిడి వల్ల మానసికంగా ఆందోళన చెందుతున్నానని సుకేతు షా ఓ లేఖ రాసి, వాయిస్ మెసేజ్ పెట్టి మిథిలా నగర్‌లో నివాసం ఉంటున్న తమ ఇంటి నుంచి ఆయన కనిపించకుండా పోయారని పేర్కొన్నారు. పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసుకుని అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఆర్థ్రైటిస్‌ను ముందస్తుగా గుర్తిస్తే ఎదుర్కోవచ్చు

- నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప
- ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో అవగాహన నడక



నవతెలంగాణ - బంజారాహిల్స్

ఆర్థ్రైటిస్ అనే వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ ప్రాథమిక దశలోనే గుర్తిస్తే సమర్థవంతమైన వైద్యాన్ని అందించి రోగిని సాధారణ స్థితికి తీసుకురావచ్చునని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. ప్రపంచ ఆర్థ్రైటిస్ డే సందర్భంగా జలవిహార్ వద్ద శుక్రవారం ఇండియన్ రుమటాలజి అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో అవగాహన నడకను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నిమ్స్ డైరెక్టర్ బీరప్ప,నిమ్స్ రుమటాలజీ విభాగం డీన్ లీజా రాజశేఖర్ హాజరై వాక్‌ను ప్రారంభించి మాట్లాడారు.

ముందుగా డా.బీరప్ప మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా రుమటాలజిస్టుల చాలా తక్కువ మంది ఉన్నారని తెలిపారు. వ్యాధిని గుర్తించడంలో చాలా మంది ఆలస్యం చేస్తున్నారని దాని వల్ల రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. వీరికి చేసే వైద్యం కూడా చాలా ఖరీదైన మందులతో కూడి ఉంటుందని ప్రభుత్వాలు కూడా ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జన్యుపరమైన లోపాల వల్ల చాలా మందికి చిన్న వయసులోనే, యుక్త వయసులో కూడా కీళ్ళవాతం రుమటైడ్ ఆర్థ్రైటిస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించిన వెంటనే రుమాటలజిస్ట్‌లను సంప్రదించి మంచి వైద్యం తీసుకుంటే వారు త్వరగా కోలుకుంటారన్నారు. చికిత్సలో జాప్యం చేయడం వల్ల రోగితో పాటు రోగి కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న వారికి మందులను అందజేశారు. రుమటాలజికల్ వ్యాధులపట్ల చాలా మందికి అవగాహన ఉండదని అన్నారు. ఆర్థ్రైటిస్‌పై అవగాహన కల్పించేందుకు రుమటాలజీ అసోసియేషన్లు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రుమటాలజీపై అవగాహన ప్లకార్డులను పట్టుకొని వాక్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపి ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ నర్సింహులు, రుమటాలజీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వర ప్రసాద్, సెక్రటరి డాక్టర్ విజయ ప్రసన్న, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



ఇండ్లల్లో చోరీలు చేస్తున్న దొంగ అరెస్ట్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఒక దొంగను కార్ఖానా పోలీసులు పట్టుకొని రూ. 10 లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రాయణగుట్టకు చెందిన మహ్మద్ అవేజ్ అహ్మద్ ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం సమయంలో కార్ఖానా ప్రాంతంలోని జవహర్ రైల్వే కాలనీలోని ఓ ఇంట్లోకి ప్రవేశించాడు. ఇనుప రాడ్‌తో తాళం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించాడు. అలాగే పడకగదిలోని అలమర కూడా పగలగొట్టి రూ. 4,000, ఒక మొబైల్ ఫోను ఎత్తుకెళ్లాడు. బాధితులు క్రైమ్ బ్రాంచ్ టీంకు ఫిర్యాదు ఇవ్వడంతో వారు సీసీ ఫుటేజీలను పరిశీలించి నిందితుడిని ఎస్సై శ్రీను పట్టుకున్నారు. అతని వద్ద నుంచి బంగారం వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో 107 ఇండ్ల చోరీల కేసుల్లో అతను నిందితుడు. నిందితుడిపై 2016లో మేడిపల్లి పీఎస్, 2021లో కూకట్‌పల్లి పోలీసులు పీడీ యాక్ట్ విధించారు. కార్ఖానా సీఐ పోలిశెట్టి రామకృష్ణ కార్ఖానా ఏసీపీ జి. రమేష్, నార్త్ జోన్. డీసీపీ రష్మీ పెరమాళ్ళు పర్యవేక్షణలో కేసును దర్యాప్తు చేస్తున్నారు.

విజయదశమి శుభాకాంక్షలు

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా

నవతెలంగాణ-సిటీబ్యూరో



జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట విజయదశమి పండుగ సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు ఐకమత్యంతో శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. నగర అభివద్ధి, పరిశుభ్రత, సుందరీకరణ లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. విజయదశమి అందరికీ సుఖసంతోషాలను, శాంతిని, సుభిక్షాన్ని అందించాలని కమిషనర్ పేర్కొన్నారు.

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్మండి డివిజన్ బీదల బస్తిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన నిధుల నుంచి ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో దృఢంగా ఈ జీమ్ ల ద్వారా ప్రయోజనం చేకూర్చుకోవాలని అన్నారు. ప్రపంచనికి నేడు యోగాను పరిచయం చేసిన వ్యక్తి మోడీ అని, ఈరోజు అందరూ యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతున్నారని తెలిపారు.తన పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీలలో అనేక ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేశానని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంకా తన నిధుల ద్వారా అన్ని నియోజకవర్గాలలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నానని తెలిపారు. అలాగే స్థానికంగా నామాలు గుండులోని వీరాంజనేయ స్వామి ఆలయంలో దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయంలో దుర్గామాతకు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాచమల్ల కష్ణమూర్తి,కనకట్ల హరి, కందటి నాగేశ్వర్ రెడ్డి,వేణు యాదవ్,పోచయ్య, రవి ప్రసాద్ గౌడ్, భాస్కర్ గిరి, ప్రభు గుప్తా,మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, శ్యామ్, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, కొల్లి నాగేశ్వరరావు,సేతు మహేష్, అనూష,మంజుల , పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ ప్రత్యేక పూజ

నవతెలంగాణ-ఓయూ



దసరా పండుగ సందర్భంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని డిప్యూటీ మేయర్ ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్ దంపతులు మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలు అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సాంప్రదాయ బద్ధంగా వ్రతాలను నిర్వహించి, పండుగ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. అలాగే, విజయదశమి విజయాలను, సుభిక్షతను, ఆయురారోగ్యాలను అందిస్తుందని చెప్పారు. అనంతరం కార్యాలయం సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రోజూ గుడ్లు తినండి.. ఆరోగ్యంగా ఉండండి



- పౌల్ట్రీ ఇండియా నెక్, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నూరేండ్లు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ గుడ్లు తినండంటూ పౌల్ట్రీ ఇండియా నెక్ (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ),ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్ మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడలోని పౌల్ట్రీ ఇండియా నెక్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా ప్రపంచ గుడ్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్ సలహాదారు డాక్టర్ కరనం బాలస్వామితో కలసి మాట్లాడుతూ 1996 లో వియన్నం ప్రపంచ పౌల్ట్రీ కాంగ్రెస్ సభల్లో జరిగిన తీర్మానం మేరకు కోళ్ల రైతులు ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ నెలలోని రెండవ శుక్రవారం ప్రపంచ గుడ్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. హైదరాబాద్ అనాదిగా గుడ్ల గంపగ పేరు పొందిందన్నారు. తల్లి పాల తర్వాత గుడ్డులో మాత్రమే అనేక పోషకాలు ఉన్నాయన్నారు. కరోనా లాంటి

అనేక రోగాల నుండి బయటపడటానికి గుడ్డు ఎంతో మేలు చేసిందని, అలాగే గర్భిణీలందరూ గుడ్లు తినాలని సూచించారు. గుడ్డులో విటమిన్ ఏ,విటమిన్ డి,విటమిన్ బి 12 వంటివి పుష్కలంగా ఉన్నాయన్నారు. నవంబర్ 26 నుంచి 29 వరకు జరిగే అంతర్జాతీయ కోళ్ల ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు.ఊబకాయం, మధుమేహం,గుండె జబ్బులు, క్యాన్సర్ , వ్యాధులు పిండి పదార్థాల ఆహారం ద్వారానే వ్యాప్తి చెందుతున్నందున వాటిని నివారించేందుకు ఆరోగ్య కరమైన ఆహారం గుడ్లు తినాలని సూచించారుగుడ్డు లోని కొలెస్ట్రాల్ ఆరోగ్యాన్ని పెంచేదిగా నిరూపితం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ సీపీఐ స్టేట్ సెక్రటరీ రామకష్ణ, ఫౌండర్ ఆరోగ్య డైట్ లక్ష్మణ్ పూడి, ఫిల్మ్ డైరెక్టర్ క్రిష్ బాలాజీ,మ్యూజిక్ డైరెక్టర్ రాధాకృష్ణ, పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.



వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తా చాటిన కార్ఖానా యువకుడు

నవతెలంగాణ-కంటోన్మెంట్

వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కార్ఖానా యువకుడు జే.శ్రీవర్ధన్ తన సత్తాను చాటారు హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి జూనియర్ విభాగంలో పాల్గొని రజన పతకాన్ని సాధించాడు. శ్రీ వర్ధన్ సికింద్రాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజీలో చదువుతున్నాడు. అలాగే మహారాష్ట్రలో కేలో ఇండియాలో శిక్షణ పొందుతున్నాడు. శ్రీ వర్ధన్ రాష్ట్రస్థాయిలో పలుమార్లు వివిధ ప్రాంతాల్లో పతకాలను సాధించాడు. జాతీయస్థాయిలో రజన పతకం పొందడం పట్ల పలువురు క్రీడాభిమానులు అతన్ని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ వర్ధన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావడమే తన ధ్యేయమని చెప్పారు .

కమ్మవారి సేవా సంఘం ఆయుధ పూజ



నవతెలంగాణ-ఓయూ

తార్నాక కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాకలో దసరా సంబరాల్లో భాగంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి దసరా పండుగకు ఇలా ఆయుధ పూజ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ,ప్రతినిధులు పాల్గొన్నారు.

బోరబండలో ఆడపడుచులకు కానుకల పంపిణీ

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు బోరబండలోని ఎస్ఆర్ఆర్ పురం సైట్ వన్ లోని షాహిద్ తుర్రె బాజీ ఖాన్ కమ్యూనిటీ హాల్లో కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిథిగా ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజరుద్దీన్ హజరై గిఫ్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అసదుద్దీన్, టీపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అశోక్, గౌడ నరసింహ, కాసుల మహెష్, దేవేందర్, అనంద్, లఖన్ నాయక్, స్తానికులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ శుక్రవారం మహంకాళి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె భక్తులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆలయ ప్రధాన అర్చకుల నుండి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ బ్లాక్ అధ్యక్షుడు త్రికల మనోజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట్



బల్కంపేటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సద్దుల బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ పాల్గొని అమ్మవారిని ప్రార్థించి వేదపండితుల ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది తెలంగాణ నిజమైన సంస్కతి, సాంప్రదాయం అన్నారు. తెలంగాణ సుసంపన్నమైన సాంస్కతిక వారసత్వాన్ని సంరక్షించడం, జరుపుకోవడం ప్రాముఖ్యత గురించి తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజలను ఏకం చేసే విలువలు, సాంప్రదాయాలను పునరుద్ఘాటించడం అని చెప్పారు. కాంగ్రెస్ అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, నాయకులు నవీన్ రాజ్, రవి, రజనీకాంత్, గోవింద్ రాజ్, శంకర్ గౌడ్, అమత, పద్మావతి, ఆండాలు, సుకన్య, శ్రీవేణి, శారద, దేవి, కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట



సంగీత నృత్య ప్రదర్శనలు కనువిందు

నవతెలంగాణ-కల్చరల్

వై ఎస్ ఆర్. మూర్తి చారిటబుల్ ట్రస్టు,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ నిర్వహణలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణం లో దసరా ఉత్సవాలు సంగీత నృత్య ప్రదర్శన తో చెవి పసందు కను విందుగా జరిగాయి.ముఖ్య అతిథిగా సిలికాన్ వ్యాలీ ఆంధ్ర ప్రొఫెసర్ డాక్టర్ వేలూరి సుమిత్ర పాల్గొని మాట్లాడుతూ కూచిపూడి నాట్యం కథ అభినయం ప్రదానం ప్రక్రియ అన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ వై ఎస్ ఆర్ మూర్తి నాట్య ప్రదర్శన చేసిన శోభిత డాక్టర్ మనస్విని ములుగు వర్ష కావేరి లను నాట్య శోభిత బిరుదుతో సత్కరించారు కవులు రాం కిషన్,అన్నపూర్ణ,మంజుల,అనంత రామకృష్ణ,సుబ్బ లక్ష్మి,ప్రసాద్,సుభద్ర వెంకటేశ్వర్లు తదితరులు స్వీయ కవితలు చదివారు. వై కామేశ్వరి కార్యక్రమ నిర్వహణ చేయగా ఆలయ నిర్వహణ అధికారి భాను ప్రసాద్, ఓ ఏస్ అర్ మూర్తి,ఎన్.ప్రసాద్, శ్రావ్య మృదుల,అరుణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

వారాహి సిల్క్స్‌లో ప్రత్యేకమైన ఫ్యాషన్ వాక్ షురూ..

నవతెలంగాణ-బంజారాహిల్స్



సాంప్రదాయ జాతి ఫ్యాషన్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ రోడ్ నంబర్ 36లోని వారాహి సిల్క్స్ తన సరికొత్త చీరల సేకరణను ప్రత్యేకంగా ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉంది. శుక్రవారం ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో జరిగిన అష్నా మిశ్రా, మహేంద్ర సౌమ్య రెడ్డిలు ప్రచారకర్తలుగా వ్యవహరించగా సాంఘికవేత్త పింకీ రెడ్డి, దర్శకులు మణిదీప్ అండ్ స్పందనతో కలిసి ఫ్యాషన్ వాక్‌లో క్లాసిక్ సిల్క్ వీవ్స్ నుండి ఆధునిక మహిళను ఆకట్టుకునే సమకాలీన డిజైన్‌ల వరకు అసాధారణమైన చీరలు ఉంటాయని తెలియజేస్తూ ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ షోకేస్ వివాహాలు పండుగ సమావేశాల నుండి అన్ని సందర్భాలలోనూ అందించే వారాహి సిల్క్స్ విభిన్న సేకరణ అత్యధిక అనుభూతిని కలిగిస్తుందన్నారు. "సంప్రదాయాలను ఆవిష్కరణలతో కలపడంలో వారాహి సిల్క్స్ ఎల్లప్పుడూ ముందంజలో ఉందనీ స్థిరమైన బట్టలు లేదా ప్రపంచ ఫ్యాషన్ ట్రెండ్‌ల నుండి ప్రేరణ పొందిన శక్తివంతమైన రంగుల ద్వారా మిగతా వాటికంటే ఇది వేరు అనేది మాత్రం నిజామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం అక్టోబర్ 12, 2024 www.navatelangana.com

జలమండలి భూమి ఆక్రమణకు యత్నం!

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలికి చెందిన భూమిని ఆక్రమించేందుకు ఓ వ్యక్తి కుట్ర పన్నారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం.7 మహీంద్ర హిల్స్ పరిధిలో సర్వే నంబర్.844/1లో బోర్డుకు 8072 చదరపు మీటర్ల భూమి ఉంది. అయితే ఈ స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నించగా, స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి అడ్డుకున్నారు. ఈ భూమి తమదిగా పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న జలమండలి విజిలెన్స్ బృందంతో పాటు జనరల్ మేనేజర్ ఇతర అధికారులు సదరు స్థలానికి వెళ్లి పరిశీలించగా వారు ఘర్షణకు దిగారు. దీంతో జలమండలి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. జలమండలి అధికారులు స్థానిక మారేడ్ పల్లి ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం ఆయన భూమిని పరిశీలించారు. జలమండలికి సంబంధించిన భూమేనని నిర్ధరించారు. పూర్తి సమాచారంతో ధృవపత్రాలను సైతం తుకారం గేట్ పోలీస్ స్టేషన్‌లో సమర్పించారు. జలమండలికి సంబంధించిన భూములు, స్థలాలను ఎవరైనా ఆక్రమించాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు హెచ్చరించారు.











ప్రజలు దసరా పండుగకు తమ సొంత గ్రామాలకు వెళ్తుండడంతో ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. శుక్రవారం పలు చోట్ల ఆర్టీసీ బస్టాండ్‌లు చిన్నారులు, మహిళలు, వృద్ధులతో కిటకిటలాడాయి. మహాత్మాగాంధీ బస్టాండ్ ప్రయాణికుల రద్దీతో నిండిపోయింది.
-నవతెలంగాణ,సిటీబ్యూరో

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT. AT : HAYATH NAGAR
O.S.No. 319 of 2021

BETWEEN:
S.Jangalah and another ... Petitioners/Plaintiffs
And
A Krishna Reddy and others ...Respondents/Defendants
To,
A. K.Krishna Reddy
S/o Chandra Reddy R/o H.No.5-2-420, Risala Abdullah,Hyderabad. ...Defendant No.1

Please take notice that the above named Plaintiffs filed the above suit seeking Declaration to declare the Registered documents as null and void and not binding on the Plaintiffs and also for Perpetual Injunction in respect of the suit schedule property against you and others and the same is posted to **22-10-2024** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

SCHEDULE OF PROPERTY

All that plece and parcel of the open land bearing Plot No.38 (West Part), admeasuring 111.66 sq. Yards or its equivalent to 93.347 sq. mtrs, in Sy.No. 201, situated at Bagh Hayath Nagar Village, Hayath Nagar Revenue Mandal, Ranga Reddy District, under ward No.4, Block No. 9 of GHMC, Hayath Nagar Circle and bounded by:-**NORTH**:: Existing Road.**SOUTH**::Plot No.39
EAST:: Plot No.38 (Eastern Part)
WEST ::Plot No.37

//BY ORDER OF THE COURT//
M/s. DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR, Hyderabad-60.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA, RANGA REDDY DISTRICT, AT: CHEVELLA
O.S.NO. 24 OF 2024

BETWEEN:-
SMT. DODLA CHENNAMMA & OTHERS ....PLAINTIFFS
AND
NAREGUDEM CHANDRA SHEKAR & OTHERS ...DEFENDANTS
To,
1. NAREGUDEM CHANDRA SHEKAR S/o.Late Naregudem Anantharamulu Aged about 39 Years, Occ: Agriculture, R/o.H.No.3-96, Antharam Village, Chevella Mandal, R.R. District, T.S.-501 503. ..Defendant No.1
2. 1.V.S.N. RAJU S/O. SATYANARAYANA RAJU Aged about: 55 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad ..Defendant No.2
3. I.S. DILIP RAJU S/O. SATYANARAYANA RAJU Aged about: 49 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad. ..Defendant No.3
4. KAMISETTI SRIKANTH S/O. K. SAMBASHIVA RAO Aged about: 50 years, Occ: Business, R/o. H.No.3-29-14/5, Flat No.101, Bharath Nivas, Krishna Nagar, 7th Lane, Kundularpad, Guntur District. Andhra Pradesh-522 006. ....Defendant No.4

NOTICE

Please take notice that the plaintiff has filed suit for Declaration of Title and Consequential Reliefs and Recovery of Possession and to declaration of registered sale deed as null and void against the defendants and the above suit was posted on **22/10/2024** for your appearance. So you are hereby informed to appear before the said Hon'ble Court on **22/10/2024** at 10.30 AM, failing which the above matter will be decided in accordance with law.

(By order of the court)
Sd/-
B. Srisailam, B.A. L.L.M
Advocate
Office at Hyderabad Main Road, Canara Bank Building, Ist Floor Chevella, Ranga Reddy District. Cell: 9908782261.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE:R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
E.P.NO. 114 OF 2023.

Between:
B.Subhadra and others ..... Decree Holders
And
Vishnu Bhotala Venkatachala Somayajulu ... Judgment Debtor
To,
Vishnu Bhotala Venkatachala Somayajulu,S/o. Late V.V. Subrmanyam,Aged about 44 years, Occ: Employee,R/o. H.No.8-87/1, New Dilsukhnagar,Hyderabad-60, T.G. ... Judgment Debtor

Please take notice that the Decree Holders have filed the above E.P. against you for execution and registration of sale deed in favour of the decree holders. The above E.P. is posted to 16-10-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on **16-10-2024,** at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Plot bearing No.441, admeasuring an area of 376 Sq.yds., or 314.37 Sq.mtrs, in Sy.Nos.7, 8, 9, 10, 11, 12/A, 12/1A, 12/C and 12/12E, situated at Piglipur Revenue Village, previously Hayathnagar Revenue Mandal, presently under Abdullapurmet Revenue Mandal, previously under Batasingaram Grampanchayath, presently under Piglipur Gram panchayath, Ranga Reddy District and bounded by:
North : 25' Wide Road
South : Neighbours
East : Plots No.439 and 440
West : Plot No.442

(BY ORDER OF THE COURT)
M/s. HEMANTH PRAVEEN KUMAR
Advocate &; Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Decree Holders.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA, RANGA REDDY DISTRICT, AT: CHEVELLA
I.A.NO.361 OF 2024
IN
O.S.NO. 24 OF 2024

BETWEEN:-
SMT. DODLA CHENNAMMA & OTHERS PETITIONERS/PLAINTIFFS AND NAREGUDEM CHANDRA SHEKAR & OTHERS ..RESPONDENTS/DEFENDANTS
To
1. NAREGUDEM CHANDRA SHEKAR S/o.Late Naregudem Anantharamulu Aged about 39 Years, Occ: Agriculture, R/o.H.No.3-96, Antharam Village, Chevella Mandal, R.R. District, T.S.-501 503. ..Respondent/defendant No.1
2. I.V.S.N. RAJU S/O. SATYANARAYANA RAJU Aged about: 55 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad. ..Respondent/defendant No.2
3. I.S. DILIP RAJU S/O. SATYANARAYANA RAJU Aged about: 49 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad. ..Respondent/defendant No.3
4. KAMISETTI SRIKANTH S/O. K. SAMBASHIVA RAO Aged about: 50 years, Occ: Business, R/o. H.No.3-29-14/5, Flat No.101, Bharath Nivas, Krishna Nagar, 7th Lane, Kundularpad, Guntur District. Andhra Pradesh-522 006. ...Respondent/defendant No.4

NOTICE

Please take notice that the plaintiff has filed suit for Declaration of Title and Consequential Reliefs and Recovery of Possession and to declaration of registered sale deed as null and void against the respondents/defendants and the above I.A was posted on **22/10/2024** for your appearance. So you are hereby informed to appear before the said Hon'ble Court on **22/10/2024** at 10.30 AM, failing which the above matter will be decided in accordance with law.

(By order of the court)
Sd/-
B. Srisailam, B.A. L.L.M
Advocate
Office at Hyderabad Main Road, Canara Bank Building, Ist Floor Chevella, Ranga Reddy District. Cell: 9908782261.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S.No.4737 of 2024

Between:-
1). D. Kumar Raju S/o. Late D. Kutumba Rao,Age: about 66 years, Occ: Business,
2). G. Sarala W/o. D. Kumar Raju, Age: 60 years, Occ: House wife, Both are R/o. 12-2-417/46/23, Saradanagar Colony, Gudimalkapur, Hyderabad. ...Plaintiffs.
and
1). All concerned.
2). The Tahsildar, Mandal Revenue Office, Asif Nagar Mandal, Vijay Nagar Colony, Hyderabad. ...Defendants.
To,
D1). All concerned:

Whereas the above named Plaintiffs have filed the above suit against the Defendants, praying the above Hon'ble Court to pass Judgment & Decree in their favour as under: to declare the Plaintiffs as the Legal heirs of late D. Vasudha.

You the above named Defendant No.1 take notice that, the above case is posted on 4-11-2024 at 10.30 AM for your appearance and written statement, if any and if you failed to appear before the above Hon'ble Court either in person or through advocate, otherwise the matter will be decided in your absence.

//BY THE ORDER OF THE COURT//
Counsel for the Plaintiffs
KAMTALA SREENIVAS
K.VENU MADHAV
Advocates
O/o. H.No.11-6-141, Pochammabagh Colony, Saroornagar, Hyderabad - 35
Cell No. 9440129813

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE: R.R.DISTRICT AT: AMANGAL
O.S.No. 237 of 2023

Between:
Smt. Shareefa Noor & others ..Plaintiffs
And
Mohammed Basheeruddin & another ..Defendants To1.Mohammed Basheeruddin S/o.late Mohammed Yousufuddin, aged 59 years Occ: Business R/o.H.No.2-2-647/80/1/A C.E. Colony, Bagh Amberpet Hyderabad

శాంతి పరిరక్షకులపై కాల్పులను ఖండించిన ఐరాస

ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షకులు ఉపయోగించే వాచ్ టవర్‌పై ఇజ్రాయిల్ బలగాలు కాల్పులు జరపడంతో ఇద్దరు గాయపడ్డారు. ఐరాస శాంతి పరిరక్షక బలగాల చీఫ్ గురువారం భద్రతా మండలి సమావేశంలో మాట్లాడుతూ, లెబనాన్‌లో శాంతి పరిరక్షకుల భద్రత, రక్షణ అనేది రాన్రాను ప్రమాదకరంగా తయారైందన్నారు.

టాటా ట్రస్ట్స్ ఛైర్మెన్‌గా నోయల్ టాటా..

ముంబయి: టాటా ట్రస్ట్స్ ఛైర్మెన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. రతన్ టాటాకు నోయల్ వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మెన్‌గానూ ఉన్నారు. రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు.టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌కే అత్యధికంగా 66 శాతం వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్స్‌కు ఛైర్మెన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, సంస్థ వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ ఛైర్మెన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం.

దసరా స్పెషల్ తాగుతూ..తూలుతూ

(మొదటిపేజీ తరువాయి)

వైన్స్, బార్లకు టార్గెట్లు పెట్టిమరీ, స్టాకును సరఫరా చేసింది. రాష్ట్రంలో మొత్తం 2,620 మద్యం షాపులు, 1,082 (2బీ) బార్లు, 89 ఎలైట్ బార్ల ద్వారా పదిరోజుల్లో ఈ ఆదాయం లభించినట్టు ఆబ్కారీ శాఖ తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో ఆబ్కారీ ఆదాయం రూ,2,838.92 కోట్లు. 2023లో ఇదే నెలలో ఆశాఖకు వచ్చిన ఆదాయం రూ.2,640.33 కోట్లు. అంటే గత ఏడాదితో పోలిస్తే రూ.198.59 కోట్లు అదనంగా సంపాదించింది. ఏ ఏటికి ఆ యేడు మద్యం అమ్మకాలు పెరుగుతున్నాయే తప్ప, తగ్గుతున్న దాఖలాలే లేవు. గమ్మత్తుగా ఆశాఖ పేరులో మద్య నియంత్రణ కూడా ఉండటం గమనార్హం!!

కృష్ణా'కు ఆగని వరద

రీచ్‌ల వద్ద లభ్యం కాని ఇసుక

గుంటూరు : ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలకు ఇసుక కష్టాలు మరో 15 రోజులపాటు తప్పేలా లేవు. గత 40 రోజులుగా ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు, నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో ఇసుక ధర లారీ రూ.30 వేలకుపైగా పలుకుతోంది. గత ప్రభుత్వంలో ఉన్న ధర కన్నా ఎక్కువ ధర పలకడంతో టీడీపీ ప్రభుత్వం విమర్శలకు గురవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని రీచ్‌లనూ ప్రారంభించకపోవడం వల్ల ఇసుక అందుబాటులో లేకుండా పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి 108 రీచ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజల అవసరం మేరకు ఇసుక అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ప్రస్తుతం క ష్ణా తీరానికి వరద కొనసాగుతోంది. సగటున రోజుకు 35 నుంచి 40 వేల క్యూసెక్కులు పులిచింతల, ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో, పులిచింతల, ప్రకాశం బ్యారేజి దిగువన ఉన్న రీచ్‌ల నుంచి ఇసుక తీయడం కష్టంగా మారింది. గత నెలలో లింగాయపాలెం, తాళ్లాయపాలెం, గుండిమెడ తదితర రీచ్‌ల వద్ద ఇసుక విక్రయాలకు స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేశారు. వరదకు ఇసుక నదిలోకి కొట్టుకుపోయిందని అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో వరద కొనసాగుతుండడం వల్ల ఇసుక తవ్వకాలు ఎలా చేపట్టాలనే అంశంపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. దీంతో, ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 16 కల్లా ఇసుక అందుబాటులోకి రాదని అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ అనుమతులు లేకపోవడం, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆంక్షల వల్ల ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 30 రీచ్‌ల వద్ద ఇసుక తీసే అవకాశం లేకుండాపోయింది. అనధికారికంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. గత 15 రోజులుగా జిల్లాలోని వేర్వేరు రీచ్‌ల వద్ద ఇసుక అక్రమ వ్యాపారం సాగుతోంది. ఉచిత ఇసుక సరఫరాకు కొరత ఉందని చెబుతున్న అధికారులు అనధికారిక విక్రయాలను నియంత్రించలేకపోతున్నారు. ఓపెన్ రీచ్‌ల వద్ద ఉన్న ఇసుకను అక్రమార్కులు తవ్వుకుని అధిక ధరలకు విక్రయించుకుంటున్నారు. వీరికి కొందరు స్థానిక అధికారులు, కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. మైనింగ్ శాఖ పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇసుక దొరక్క ఉమ్మడి జిల్లాలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

371 పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్లు

272 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మాసిస్ట్ పోస్టులు

మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీమా వైద్య సేవల సంచాలకుల పరిధిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. శుక్రవారం వైద్యారోగ్య సేవల నియామక మండలి వీటిని విడుదల చేసింది. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఐఎంఎస్) డైరెక్టర్ పరిధిలో 272 నర్సింగ్ ఆఫీసర్లు, 99 ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పోస్టులను వీటి ద్వారా భర్తీ చేయనున్నారు. ఇప్పటికే వైద్యారోగ్యశాఖ పరిధిలో 2050 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల కాగా, తాజా అనుబంధ నోటిఫికేషన్‌తో పోస్టుల సంఖ్య 2,322కు చేరింది. 633 ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కాగా తాజా అనుబంధ నోటిఫికేషన్‌లో 99 కలుపుకుని 732కు చేరాయి. నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ మొదలు కాగా ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తులకు చివరి గడువుగా ఉంది. నవంబర్ 17వ తేదీన ఆన్‌లైన్‌లో (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) రాత పరీక్షను నిర్వహించనున్నారు. ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువుంది. దీనికి నవంబర్ 30న ఆన్‌లైన్‌లో రాత పరీక్ష నిర్వహిం చనున్నారు. జోన్లు, కేటగిరీల వారీగా ఖాళీల సంఖ్యను బోర్డు వెబ్‌సైట్‌లో (https:// mhsrb. telangana. gov.in /MHSRB /home.htm) అందుబాటులో ఉంచారు.

నేటి నుంచి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించుకోవాలని ఆదేశిస్తూ రాష్ట్రప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో స్థలం ఉండి, ఇండ్ల నిర్మాణం చేసుకోవడం కోసం అర్హులైన పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ విధంగా తొలివిడతలో రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

గ్రామాల్లో...

లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ కమిటీ ఛైర్మెన్‌గా ఉంటారు. స్థానిక స్వయం సహాయక మహిళా గ్రూపుల నుంచి ఇద్దరు మహిళా సభ్యులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ తరగతులకు చెందిన మరో ముగ్గురు సభ్యులుగా ఉంటారు. పంచాయతీ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

పట్టణాల్లో...

పట్టణాల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ ఛైర్మెన్‌గా వ్యవహరిస్తారు స్వయం సహాయక మహిళా సంఘాల నుంచి ఇద్దరు సభ్యులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక తరగతులకు చెందిన మరో ముగ్గురు సభ్యులుగా ఉంటారు. కన్వీనర్‌గా వార్డ్ ఆఫీసర్ వ్యవహరిస్తారు. అర్హులైన లబ్దిదారుల ఎంపిక, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన, సోషల్ ఆడిట్, అధికారులతో సంప్రదింపులు వంటి కార్యక్రమాల్ని ఇందిరమ్మ కమిటీలు నిర్వహిస్తాయి. ఈ కమిటీల్లో సభ్యుల పేర్లను ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్‌లు నామినేట్ చేసి, కలెక్టర్‌కు సిఫార్సు చేస్తారు. విజయదశమి సందర్భంగా ఈనెల 12 నుంచే కమిటీల నియాకమాలు చేపడుతూ ఆయా జిల్లాల కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం పేర్కొంది.

జపాన్ సంస్థ నిహాన్ హిడాంక్యోకు నోబెల్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్యమాన్ని హిబాకుషా గా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించగా.. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి ని ప్రకటించారు. అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు : గోపీచంద్




శ్రీనువైట్ల, గోపీచంద్, కావ్యాథాపర్

గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో రూపొందిన ఎంటర్‌టైనర్ 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు.
దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పించారు. దసరా కానుకగా శుక్రవారం గ్రాండ్‌గా రిలీజైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో ఘన విజయాన్ని అందుకుంది.
ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ, "విశ్వం' మూవీని మేము ఏదైతే నమ్మామో ఈరోజు ప్రేక్షకులు మాకు అంత మంచి రెస్పాన్స్ ఇచ్చారు. కామెడీ, మదర్ ఎమోషన్, ఫాదర్ ఎమోషన్, యాక్షన్ సీక్వెన్స్.. ప్రతి ఎలిమెంట్‌ని చాలా బాగా ఎంజారు చేస్తున్నారు. ఫ్యాన్స్ ఫోన్ చేసి అద్భుతం, చాలా బాగుందని చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంకా చూడని వాళ్ళు తప్పకుండ చూడండి. మీ అందరికీ కూడా చాలా బాగా నచ్చుతుంది. ఇది కంప్లీట్ ఫ్యామిలీ మూవీ. దసరా మూవీ. ఫ్యామిలీతో కలిసి చూడండి, తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు
'నిన్న నైట్ లండన్‌లో షోస్ పడ్డాయి. ఆ టైం నుంచి నాకు వరుసగా కాల్స్, మెసేజెస్ వస్తున్నాయి. చూసిన ప్రేక్షకులు చాలా ఎగ్జైటింగ్‌గా ఫీలవుతున్నారు. ఈ రెస్పాన్స్ చాలా ఓవర్ వెల్మింగ్‌గా ఉంది. నా సినిమాల్లో ఎప్పుడూ జరగనిది ఈ సినిమాలో ఎమోషన్, సెంటిమెంట్‌ని ఎక్కువగా రిసీవ్ చేసుకోవడం నాకు చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. అలాగే డిస్ట్రిబ్యూటర్స్ అన్ని చోట్ల నుంచి కాల్ చేసి కలెక్షన్స్ గురించి చెబుతుంటే, చాలా సంతోషంగా అనిపించింది' అని దర్శకుడు శ్రీనువైట్ల చెప్పారు. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ, 'ఈరోజు మా అందరికీ చాలా పెద్ద పండగలా ఉంది. సినిమాని ప్రేక్షకులు విపరీతంగా ఎంజాయ్ చేస్తున్నారు. శ్రీను వైట్ల కామెడీ అద్భుతంగా వర్క్ అవుట్ అయిందని చెప్తున్నారు. అలాగే హీరో పర్ఫార్మెన్స్‌కి చాలా అద్భుతమైన అప్రిషియేషన్స్ వస్తున్నాయి. మదర్ ఎమోషన్‌కి చాలామంది కనెక్ట్ అవుతున్నారు. ఇంత మంచి సూపర్ హిట్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని తెలిపారు.

నవచిత్రం

నయా యాక్షన్ ఎంటర్‌టైనర్



నిఖిల్

హీరో నిఖిల్ నటిస్తున్న మరో వైవిధ్యమైన సినిమా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. సుధీర్ వర్మ దర్శకత్వంలో నటిస్తోన్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన సినిమా ఫస్ట్ లుక్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో దసరా సందర్భంగా మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు.
ఈ సినిమాలో రిషి అనే పాత్రలో నిఖిల్ కనిపించనున్నారని టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. తనకు, హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు మధ్య లవ్ ట్రాక్, వారి మధ్య కెమిస్ట్రీ చక్కగా ఉంది. అలాగే ఇద్దరి మధ్యలో తెలియని మరో సీక్రెట్ లవ్ స్టోరీ ఏదో ఉందనే క్యూరియాసిటీ కూడా కలుగుతోంది. అదే హీరోయిన్ దివ్యాంశ కౌశిక్. అసలు వీరి ముగ్గురు మధ్య లవ్‌ట్రాక్ ఎలా ఉండబోతుందో తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే. అలాగే టీజర్‌లోని యాక్షన్ ఎలిమెంట్స్ ఆసక్తికరంగా ఆకట్టుకంటున్నాయి.
గూజ్ బమ్స్ తెప్పించే ఛేజింగ్ సన్నివేశాలు, కథలోని కీలక మలుపులు ఇదొక యాక్షన్ ప్యాక్డ్ మూవీ అని రివీల్ చేస్తోంది. దీపావళి సందర్భంగా సినిమాను నవంబర్ 8న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, చక్కటి కామెడీ, రొమాన్స్ సహా అన్నీ అంశాలతో సినిమా రూపొందింది. కచ్చితంగా ప్రేక్షకులకు ఈ సినిమా మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనుంది. ఈసారి నిఖిల్, సుధీర్ వర్మ కాంబోలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ పక్కా అని తెలుస్తుంది.
కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తుండటం విశేషం. మరో నాయిక దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలో నటిస్తోంది. హర్ష చెముడు ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్స్. బాపినీడు.బి సమర్పిస్తున్నారు. సింగర్ కార్తీక్ ఈ చిత్రానికి సంగీతాన్ని, సన్నీ ఎం.ఆర్ బ్యాగౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు. రిచర్డ్ ప్రసాద్ సినిమాటో గ్రాఫర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

ఆ నమ్మకంతోనే ప్రీమియర్స్ వేస్తున్నాం



వెంకీ అట్లూరి, నాగవంశీ

దుల్కర్ సల్మాన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం దీపావళి కానుకగా ఈనెల 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.
ఈ నేపథ్యంలో దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ ప్రెస్‌మీట్ నిర్వహించి చిత్ర విశేషాలను పంచుకున్నారు.
దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, 'మా సినిమా చిత్రీకరణ పూర్తయింది. నిర్మాణాంతర కార్యక్రమాలు చివరి దశకు చేరుకున్నాయి. దీపావళి సందర్భంగా ఈనెల 31న రిలీజ్ చేస్తున్నాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది విభిన్న చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్నాను. నాకు తెలిసినంతవరకు ఇప్పటిదాకా బ్యాంకింగ్ సెక్టార్ మీద మన దేశంలో సరైన సినిమా రాలేదు. 1980-90 కాలంలో జరిగే కథ ఇది. వాస్తవ సంఘటనలను ఆధారంగా తీసుకొని రాసుకున్న కల్పిత కథ. తెలుగు ప్రేక్షకులకు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ఈ చిత్రం కొత్త అనుభూతిని ఇస్తుంది. జి.వి. ప్రకాష్ 'సార్'కి మాదిరిగానే ఈ సినిమాకి కూడా అద్భుతమైన సంగీతం అందించారు' అని అన్నారు.

ఈ నెల 21న ట్రైలర్ విడుదల చేస్తాం. అలాగే ఈనెల 26 లేదా 27 తేదీల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నాం. ఈ మధ్య కాలంలో రూపొందిన గొప్ప తెలుగు సినిమాల్లో ఇది ఒకటని ఖచ్చితంగా చెప్పగలను. కథ కొత్తగా ఉంటుంది. సాంకేతికంగా కూడా సినిమా గొప్పగా ఉంటుంది. ట్రైలర్ చాలా బాగా వచ్చింది. ట్రైలర్ విడుదల తర్వాత అంచనాలు పెరిగిపోతాయి. సినిమా మంచి వసూళ్ల రాబడుతుందనే నమ్మకం ఉంది. అందుకే రిలీజ్‌కి ముందు రోజు అంటే ఈనెల 30 నుంచి ప్రీమియర్లు ప్రదర్శించనున్నాం. ఈ సినిమాని ఐదు భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. హిందీలో ఒక వారం తర్వాత విడుదలవుతుంది.

- నిర్మాత సూర్యదేవర నాగవంశీ

నరుడి బ్రతుకు నటన ట్రైలర్ విడుదల



శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న

శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'నరుడి బ్రతుకు నటన'. శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వైవా రాఘవ్ ఇతర ప్రముఖ తారాగణంతో రాబోతోన్న ఈ చిత్రానికి రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించారు.
టిజి విశ్వ ప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి ఈ సినిమాను నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవరించారు. సుధీర్ కుమార్ ప్రాజెక్ట్ హెడ్. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను నిహారిక కొణిదెల విడుదల చేసి, యూనిట్‌కి అల్ ది బెస్ట్ తెలిపారు.
శివ కుమార్ నటుడు అవ్వాలని ఆడిషన్స్ ఇస్తూ ఫెయిల్ అయ్యే సీన్‌తో ఈ ట్రైలర్ ఓపెన్ అవుతోంది. అందరూ అతడ్ని నిరుత్సాహ పరుస్తూనే ఉంటారు. జీవితం అంటే ఏంటో తెలిస్తేనే.. నటన తెలుస్తుందని చెప్పడంతో.. ఓ తెలియని ఊరికి వెళ్తాడు. అలా కథ హైదరాబాద్ నుంచి కేరళకు షిఫ్ట్ అవుతుంది. ట్రైలర్‌లో చూపించిన కేరళ అందాలు, సినిమాలోని ఎమోషన్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచేలా ఉన్నాయి. హాస్యం, ప్రేమ, ఎమోషన్ ఇలా అన్ని రకాల అంశాలను జోడించి ఈ చిత్రాన్ని తీశారని ట్రైలర్ చెబుతోంది. శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్ తమ పాత్రలను సమర్ధవంతంగా పోషించారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ప్రత్యేకమైన స్క్రిప్ట్‌ని ఎంచుకున్న రిషికేశ్వర్ యోగి దానిని ఆకర్షణీయంగా మలిచారనిపిస్తోంది. డైలాగ్స్ ఎమోషనల్‌గా ఉన్నాయి.
ఫహద్ అబ్దుల్ మజీద్ కేరళలోని ప్రకృతి దృశ్యాలను చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఎన్‌వైఎక్స్ లోపెజ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎమోషన్‌ను మరింతగా పెంచేసింది. ఈనెల 25న గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతున్న ఈ సినిమాపై ట్రైలర్ ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది అని చిత్ర యూనిట్ తెలిపింది.

ది డెవిల్ ఈజ్ వెయిటింగ్..



నవీన్ చంద్ర

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'.
ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు.
ఇప్పటికే విడుదలైన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా కోసం నాయిక శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్‌ని రిలీజ్ చేశారు. కమల్ హాసన్ ఈ సాంగ్‌ని లాంచ్ చేసి మూవీ టీమ్‌కి బెస్ట్ విషెస్ అందించారు.కంపోజర్ డి.ఇమ్మాన్ ఈ సాంగ్‌ని ఎలక్ట్రిఫైయింగ్ బీట్స్‌తో టెర్రిఫిక్ నెంబర్‌గా ట్యూన్ చేశారు. లోకేశ్ అజ్ల్స్ రాసిన లిరిక్స్ స్టోరీ, హీరో క్యారెక్టర్ ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశాయి. శ్రుతిహాసన్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. ఆమె వాయిస్ సంగీత ప్రియుల్ని కట్టిపడేసింది. ప్రస్తుతం ఈ సాంగ్ సోషల్ మీడియా, మ్యూజిక్ చార్ట్స్‌లో ట్రెండ్ అవుతోంది.
'సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్' చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాలో నవీన్ చంద్ర నటన అందరినీ మెస్మరైజ్ చేస్తుంది. కథాకథనాలు, పాత్రలు.. వేటికవే వైవిధ్యంగా ఉంటూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సినిమాని చూసేలా ఉంటాయి అని చిత్ర యూనిట్ తెలిపింది. నవీన్ చంద్ర, రేయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, ఆడుకలం నరేన్, రవివర్మ అర్జై, కిరీటి దామరాజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం - లోకేశ్ అజ్ల్స్, నిర్మాత - అజ్మల్ ఖాన్, రేయా హరి, సంగీతం - డి.ఇమ్మాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ప్రభు సాలమన్, సహ నిర్మాత - గోపాలకృష్ణ.ఎం, డీవోపీ - కార్తీక్ అశోక్, ఎడిటర్ - శ్రీకాంత్.ఎన్.బి, ఆర్ట్ డైరెక్టర్ - పి.ఎల్. సుబెంథర్, యాక్షన్ డైరెక్టర్ - ఫీనిక్స్ ప్రభు.

దసరా ధమాకా

- ఉప్పల్‌లో భారత్, బంగ్లా టీ20 నేడు
- క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన సూర్యసేన
- రాత్రి 7 నుంచి జియో సినిమాలో..

నవతెలంగాణ-హైదరాబాద్

పొట్టి ఫార్మాట్ ప్రపంచ చాంపియన్ భారత్‌కు బంగ్లాదేశ్ కనీస పోటీ ఇవ్వటం లేదు. ఐదు రోజుల ఆటలో ఓ మాదిరి మెరిసిన బంగ్లాదేశ్.. 20 ఓవర్ల ఆటలో పూర్తిగా తేలిపోయింది. గ్వాలియర్, న్యూఢిల్లీ టీ20ల్లో టీమ్ ఇండియా ఏకపక్ష విజయాలు నమోదు చేసింది. బంగ్లాదేశ్ బ్యాటింగ్ పూర్తిగా తేలిపోయింది. బౌలర్లు మాత్రం కొన్ని స్పెల్స్ నాణ్యమైన బౌలింగ్ చేశారు. బ్యాట్‌తో, బంతితో నిలకడగా దంచికొట్టిన భారత్.. నేడు హైదరాబాద్‌లోనూ అదే జోరు చూపించేందుకు సై అంటోంది. క్లీన్‌స్వీప్ విజయం కోసం టీమ్ ఇండియా.. మహ్మదుల్లా వీడ్కోలు విజయం కోసం బంగ్లాదేశ్ అమీతుమీ తేల్చుకోనుండటంతో నేడు మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది.

కుర్రాళ్లకు చాన్స్? : మూడు మ్యాచుల సిరీస్‌ను 2-0తో భారత్ ఇప్పటికే సొంతం చేసుకుంది. నామమాత్రపు మూడో మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ఆలోచన చేస్తోంది. రవి బిష్ణోయ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ సహా హర్షిత్ రానాలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సొంత మైదానంలో జాతీయ జట్టు తరఫున తొలి అవకాశం కోసం తిలక్ వర్మ ఎదురుచూస్తుండగా.. నితీశ్ కుమార్ మరో మెగా ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. రెండో టీ20లో పవర్‌ప్లేలోనే భారత్ మూడు వికెట్లు కోల్పోయినా.. నితీశ్ కుమార్ రెడ్డి మెరుపులతో భారత్ భారీ స్కోరు సాధించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లు ఉప్పల్ స్టేడియంలో ఆడారు. ఇక్కడి పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. ధనాధన్ ఇన్నింగ్స్ బాకీ పడిన అభిషేక్ నేడు ఏం చేస్తాడో చూడాలి. సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్‌లు ఫామ్ కొనసాగిస్తే నేడు పరుగుల వరద లాంఛనమే. వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్‌లు స్పిన్ బాధ్యతలు.. మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.



మహ్మదుల్లాకు ఇదే ఆఖరు : బంగ్లాదేశ్ వెటరన్ ఆటగాడు మహ్మదుల్లా నేడు ఉప్పల్ స్టేడియంలో కెరీర్ ఆఖరు టీ20 ఆడనున్నాడు. ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు ప్రకటించిన మహ్మదుల్లా.. ఆఖరు మ్యాచ్‌లో విజయం సాధించాలని అనుకుంటున్నాడు. జట్టు సైతం వెటరన్‌కు విజయంతో వీడ్కోలు పలకాలని అనుకుంటుంది. 140 టీ20లు ఆడిన మహ్మదుల్లా రెండో మ్యాచ్‌లో 41 పరుగులు చేసినా.. జట్టును గెలుపు ట్రాక్‌పై నడిపించలేకపోయాడు. నేడు హైదరాబాద్ పరుగుల పిచ్‌పై మహ్మదుల్లా ఆఖరిసారి మెరుస్తాడేమో చూడాలి. ఆల్‌రౌండర్ మెహది హసన్ మిరాజ్ రాణిస్తున్నా.. టాప్ ఆర్డర్‌లో బ్యాటర్లు ఎవరూ నిలబడటం లేదు. లిటన్ దాస్, నజ్ముల్ శాంటో, పర్వేజ్‌లు మెరిస్తే బంగ్లాదేశ్ నేడు భారత్‌కు గట్టి పోటీ ఇవ్వగలదు.

వర్షం ప్రమాదం! : ఉప్పల్ స్టేడియం పరుగుల వరదకు చిరునామా. ఐపీఎల్ 2024లో ఇక్కడ తొలుత బ్యాటింగ్ చేసిన మూడు జట్లు 200 ప్లస్ పరుగులు చేసి విజయం సాధించాయి. నేడు భారత్, బంగ్లా మ్యాచ్‌కు సైతం పరుగుల పిచ్ సిద్ధం చేస్తున్నారు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. కానీ మ్యాచ్ ముంగిట వర్షం ప్రమాదం పొంచి ఉంది. సాయంత్రం చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కానీ మ్యాచ్‌కు ఆటంకం కలిగించే స్థాయిలో వర్షం ఉండకపోవచ్చు!.





Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కాంగ్రెస్ ఓటమికి కారణాలనేకం

బీజేపీతో ఐఎన్ఎల్‌డీ కూటమి లోపాయికారీ అవగాహన

- కొంపముంచిన అసమ్మతి
- హ్యాండిచ్చిన దళితులు
- ఐదు నెలల్లోనే ఓట్లకు భారీగా గండి
- హర్యానాపై పోస్ట్‌మార్టం

చండీగఢ్ : హర్యానా శాసనసభ ఎన్నికలలో వచ్చిన అనూహ్య ఫలితాలు రాజకీయ పరిశీలకులను సైతం ఆశ్చర్యానికి గురిచేశాయి. కాంగ్రెస్ విజయం తథ్యమంటూ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తప్పడమే దీనికి కారణం. ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అనేక అనుమానాలు వ్యక్తం చేస్తోంది. వీటిపై ఎన్నికల కమిషన్‌కు ఈ నెల 9న ఫిర్యాదులు కూడా అందజేసింది. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలను 'పూర్తిగా ఛార్జింగ్' చేశారన్నది కాంగ్రెస్ ప్రధాన అభియోగం. ఈవీఎంలను పూర్తిగా ఛార్జింగ్ చేయకూడదని, అలా చేస్తే వాటిని తారుమారు చేశారనో లేదా మార్చేశారనో అనుమానించాల్సి వస్తుందని ఆ పార్టీ వాదిస్తోంది.

కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ పది శాసనసభ స్థానాలకు సంబంధించి ఫిర్యాదులు అందించింది. మరికొన్ని స్థానాలపై కూడా ఫిర్యాదులు ఇస్తామని తెలిపింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరునాడే కాంగ్రెస్ తన తొలి ఫిర్యాదును అందజేసింది. ఫలితాలను న్యాయస్థానంలో సవాలు చేస్తామని కూడా కాంగ్రెస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఫలితాల ప్రకటనలో ఏవైనా అవకతవకలు జరిగాయా లేక ఓటమికి కాంగ్రెస్ పార్టీ సాకులు వెతుకుతోందా అనేది పరిశీలించాల్సిన అవసరం ఉంది.

బీజేపీతో ఐఎన్ఎల్‌డీ కూటమి 'అవగాహన'

శాసనసభ ఎన్నికలలో ఐఎన్ఎల్‌డీ, బీఎస్పీ, హెచ్‌ఎల్‌పీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ పార్టీలు ముందుగానే బీజేపీతో అవగాహన కుదుర్చుకున్నాయని వార్తలు వచ్చాయి. సిర్సా శాసనసభ స్థానంలో జరిగింది అదే. అక్కడ బీజేపీ తన అభ్యర్థిని ఉపసంహరించుకొని హర్యానా లోకహిత్ పార్టీ (హెచ్‌ఎల్‌పీ)కి మద్దతు తెలిపింది. ఇది కేవలం ఆ ఒక్క సీటుకే పరిమితం కాలేదు. సిర్సా లోక్‌సభ స్థానం పరిధిలోని దబ్వాలీ, రనియా, ఎలెనాబాద్ శాసనసభ స్థానాలలో బీజేపీ అభ్యర్థులకు చాలా తక్కువ ఓట్లు పడ్డాయి. ఈ మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు సిర్సా లోక్‌సభ స్థానం పరిధిలోనివి. ఐదు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు స్థానాలలో బీజేపీకి వచ్చిన ఓట్లతో పోలిస్తే ఇప్పుడు ఏకంగా లక్ష ఓట్లు తగ్గాయి. దబ్వాలీలో బీజేపీకి ఓటేసిన వారిలో 82 శాతం, ఎలెనాబాద్‌లో 72 శాతం, రనియాలో 65 శాతం మంది ఈసారి ఆ పార్టీకి ఓటేయలేదు. సంస్థాగతంగా ఎంతో బలముందని చెప్పుకునే బీజేపీ కొన్ని స్థానాలలో 70 శాతం ఓట్లను కోల్పోవడం సాధారణంగా జరిగే పని కాదని, దీని వెనుక ఏదో వ్యూహం ఉండవచ్చునని పరిశీలకులు తెలిపారు. అయితే ఈ ఓట్లు కాంగ్రెస్‌కు పడలేదు. వాస్తవానికి దబ్వాలీలో కాంగ్రెస్ పార్టీ కూడా 18 వేల ఓట్లను కోల్పోయింది. అంటే దీనర్థం బీజేపీ ఓట్లన్నీ ఐఎన్ఎల్‌డీ నేతృత్వంలోని కూటమికే పడ్డాయని స్పష్టమవుతోంది. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ఈ మూడు స్థానాలలో బీజేపీ ఓటింగ్ గణనీయంగా పడిపోయినప్పటికీ మిగిలిన మూడు స్థానాలలో మాత్రం పెరగడం గమనార్హం.

లోక్‌సభ ఎన్నికలలో సిర్సాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలలోనూ కాంగ్రెస్ ఆధిక్యత కనబరచింది. ఇప్పుడు వీటిలో రెండు స్థానాలను ఐఎన్ఎల్‌డీకి, ఒక దానిని బీజేపీకి కోల్పోయింది. కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా నిలిచిన జాట్లు, దళితుల ఐఎన్ఎల్‌డీ కూటమి కూడా వెంపర్లాడింది. రెండు స్థానాలలో బీజేపీకి వచ్చిన మెజారిటీ కంటే ఈ కూటమికే ఎక్కువ ఓట్లు లభించాయి.



ఆ ఓట్లన్నీ ఏమయ్యాయి?

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి 46 శాసనసభ స్థానాలలో అధిక్యత లభించింది. మిత్రపక్షమైన ఆప్‌తో కలిసి 47 శాతం ఓట్లు సాధించింది. శాసనసభ ఎన్నికలు వచ్చే సరికి దాని ఓట్లు ఏకంగా ఎనిమిది శాతం తగ్గాయి. అనేక స్థానాలలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ చెల్లాచెదురు కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 36 స్థానాలలో కాంగ్రెస్ ఓట్లు పది వేలు తగ్గాయి. 18 స్థానాలలో ఆ పార్టీ 20 వేల ఓట్లను కోల్పోయింది. 28 స్థానాలలో ఆ పార్టీ 20 శాతం ఓట్లను చేజార్చుకున్నదని గణాంకాలు చెబుతున్నాయి. అంటే ఈ 28 స్థానాలలో లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటేసిన ప్రతి ఐదుగురిలో ఒకరు అసెంబ్లీ ఎన్నికలలో వేరే పార్టీకి ఓటేశారు. కేవలం ఐదు నెలల వ్యవధిలోనే ఇంత మార్పు ఎందుకు వచ్చింది?

ఓట్ల కోన వేం

దెబ్బతీసిన 'తిరుగుబాట్లు'

తిరుగుబాటు అభ్యర్థుల కారణంగా కాంగ్రెస్ పార్టీ అనేక స్థానాలను కోల్పోయిన మాట వాస్తవం. ఉచనా కలాన్, కల్కా, బద్రా, గొహానా స్థానాలలో తిరుగుబాటు అభ్యర్థులు గణనీయంగా ఓట్లు సాధించి కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బతీశారు. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. కొన్ని స్థానాలలో కాంగ్రెస్ అధికార అభ్యర్థుల కంటే తిరుగుబాటు అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు వచ్చాయి. పుంద్రి, అంబాలా కంటోన్మెంట్, బల్లబ్‌ఘర్, బహదూర్‌ఘర్ వంటి స్థానాలు ఇందుకు ఉదాహరణ. టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని దీనిని బట్టి అర్థమవుతోంది. సర్వేలను విశ్వసించకపోవడం, సొంతగా నిర్వహించిన సర్వేలు కూడా తప్పుడు అంచనాలు వేయడం దీనికి కారణంగా చెప్పవచ్చు.

భూపీందర్ ఇలాకాలోనూ...

దీపేందర్ సింగ్ హుడా కుటుంబానికి కంచుకోటగా చెప్పుకునే రోహ్‌తక్‌లో సైతం కాంగ్రెస్ ఓట్లకు భారీగా గండి పడింది. లోక్‌సభ ఎన్నికలలో హుడాకు 7.83 లక్షల ఓట్లు రాగా ఆ స్థానం పరిధిలోని తొమ్మిది అసెంబ్లీ సెగ్మెంట్లలో కలిపి కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 5.93 లక్షలు మాత్రమే. అంటే ఆ పార్టీ రోహ్‌తక్ పరిధిలో 1.9 లక్షల ఓట్లను కోల్పోయింది. దీపేందర్ తండ్రి భూపీందర్ సింగ్ హుడా ముఖ్యమంత్రి పదవికి పోటీ పడినప్పటికీ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేయకపోవడాన్ని అర్థం చేసుకోవడం కష్టంగానే ఉంది. భూపీందర్‌కు సొంత ఇలాకాలోనే ప్రజాదరణ తగ్గడం గమనార్హం. ఏ ఒక్క సర్వే దీనిని పసిగట్టలేకపోయింది.

దూరమైన దళితులు

హర్యానా శాసనసభ ఎన్నికలపై కులాలు కూడా ప్రభావం చూపాయి. జాట్లు కాంగ్రెస్‌నే బలపరచినప్పటికీ దళితులు మాత్రం దూరమయ్యారు. దళిత నేత కుమారి సెల్జాను కాంగ్రెస్ అవమానించిందని, పట్టించుకోలేదని వారు భావించారు. బీజేపీ అవలంబించిన ఉప వర్గీకరణ విధానం కూడా కాంగ్రెస్ నుండి దళితులను దూరం చేసింది. కొన్ని స్థానాలలో బీఎస్పీ అభ్యర్థులకు దళితులు పెద్ద సంఖ్యలో ఓటేశారు. అంతర్గత కుమ్ములాటలు, వెన్నుపోట్లు కూడా కాంగ్రెస్ కొంప ముంచాయి. తిరుగుబాటు అభ్యర్థులు గణనీయంగా ఓట్లు పొందడమే దీనికి నిదర్శనం. దీనిని కూడా సర్వేలు పసిగట్టలేకపోయాయి. కాంగ్రెస్ పార్టీ అంతర్గత సర్వేలు కూడా అసమ్మతి ముప్పును పట్టించుకున్నట్లు లేవు. కర్ణుడి చావుకు కారణాలు అనేకం అన్నట్లు హర్యానాలో కాంగ్రెస్ పరాజయానికి ఇవన్నీ దోహదపడ్డాయి.

వరుస తుపానులతో ఉక్కిరిబిక్కిరి

- ప్రభుత్వ తీరుపై అమెరికన్ల అసంతృప్తి

తల్హసీ : కేవలం వారం రోజుల వ్యవధిలో రెండు భీకర తుపానులను అమెరికా ఎదుర్కోనాల్సి వచ్చింది. హెలెన్ తుపాను కలిగించిన విధ్వంసాన్ని, నష్టాన్ని పూర్తిగా సమీక్షించి, తగు చర్యలు తీసుకునేలోపునే మిల్టన్ హరికేన్ ఫ్లోరిడాను కకావికలం చేసింది. జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తమకు మరిన్ని నిధులు కావాలని ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఫెమా) కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేసింది. గురువారం ఉదయానికి 30లక్షల మందికి పైగా ఫ్లోరిడా వాసులు అంధకారంలో వున్నారు. కొన్ని కౌంటీల్లో అయితే ఏకంగా 80శాతం మంది జనాభా చీకట్లోనే మగ్గుతున్నారు. తుపాను ధాటికి 9మంది మరణించారు. తుపాను తీరం దాటే ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసినా చాలామంది వాటిని లెక్కచేయలేదు. ఫ్లోరిడా గవర్నర్ రాన్ డి శాంటిస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. వైకల్యంతో వున్నవారిని, వృద్ధులను విడిచి వెళ్లలేక చాలామంది ఇళ్ళకే పరిమితమయ్యారు. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లడమనేది నిముషాల వ్యవధిలో జరిగేది కాదని, పలు గంటల పాటు కొనసాగే ప్రక్రియ అని అటువంటపుడు ప్రభుత్వం చాలా ముందుగానే అప్రమత్తం చేయాలని ప్రజలు అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం వ్యవహరించలేదని విమర్శిస్తున్నారు.

క్యూబా ఆదర్శం

ప్రతి ఒక్కరూ తనకు తానుగా తరలివెళ్లే వ్యవస్థను కలిగి వుండాలనేది అమెరికా సిద్ధాంతం. అంటే, దీనర్థం ప్రభుత్వ పాత్ర పరిమితంగా ఉంటుందని చెప్పడమే. దీనికి పూర్తి భిన్నంగా విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం, వారిని సహాయక శిబిరాలకు తరలించడంలో క్యూబా చిన్న దేశమే అయినా పెద్ద ఆదర్శంగా ఉంది. జన సాంద్రత అధికంగా వుండే ఈ దేశంలో మరణాల సంఖ్య తక్కువగా వుంటుంది. 2004లో హైతి తుపాను భీకర నష్టం కలిగించినా క్యూబాలో ప్రాణ నష్టం ఏమీ లేకుండా జాగ్రత్త పడ్డారు. తుపాను హెచ్చరికలు వెలువడిన వెంటనే క్యూబా ప్రభుత్వం తీసుకునే అప్రమత్తత, సంసిద్ధత చర్యలు ఇందుకు ప్రధాన కారణం. ముందుగానే ఏర్పాటు చేసిన శిబిరాలకు బస్సులను ఏర్పాటు చేయడం, ఆహారం, నీరు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయడం వంటివి తీసుకుంటుంది. అంతేకానీ రవాణా, వసతి తదితర ఏర్పాట్లు ఎవరికి వారే చేసుకోవాలని వదిలేయదు.

నారీ శక్తిని ప్రోత్సహించాలి

- నారా భువనేశ్వరి
- 9 మందికి పసుపు-కుంకుమ అందజేత



అమరావతి : నారీమణుల్లో ఎంతో శక్తి దాగి ఉందని, ఆ శక్తిని బయటకు తీస్తే వచ్చే ఫలితాలు ఎంతో గొప్పగా ఉంటాయని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మహిళలు విజయాలు సాధించిన వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆధ్వర్యాన విజయవాడ పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌లో శుక్రవారం 'నారీ శక్తి' విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. దసరా అంటే తొలుత ప్రతి ఒక్కరికీ గుర్తుకొచ్చేది ఇంద్రకీలాద్రి అని అన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు మనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళల శక్తే ఈ నారీ శక్తి విజయమి అన్నారు. పంచాయతీ సర్పంచ్ నుంచి రాష్ట్రపతి వరకు అన్ని పదవులనూ మహిళలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులతోపాటు ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల వెనుక వారి సతీమణుల కృషి ఎంతో ఉందన్నారు. ఆస్తిలో సమాన హక్కులు ఇవ్వాలని చట్టాన్ని తేవడంతో పాటు అమలు చేసి చూపించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. తిరుపతిలో తొలి మహిళా యూనివర్సిటీని ప్రారంభించారన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తేవడంతోపాటు మహిళల ఆర్థికాభివృద్ధికోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. కుటుంబం కోసం పిల్లల కోసం శ్రమించే ప్రతి మహిళా తనకు ఆదర్శమన్నారు. చేనేత వస్త్రాలను ప్రతిఒక్కరూ వారంలో ఒక్క రోజైనా ధరించాలన్నారు. బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ.. మహిళల సాధికారతకు ఎన్‌టిఆర్ కృషి చేస్తే.. ఆయన స్ఫూర్తిగా సిఎం చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. వరదలు, విపత్తుల సమయంలో కలెక్టరేట్‌లోనే పది రోజులుండి పరిస్థితులు చక్కదిద్దేలా చేసేందుకు భువనేశ్వరి తోడ్పాటునందించారన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. స్త్రీని ఎలా గౌరవించాలని భావితరాలకు చెప్పే వేదికగా ఈ శక్తి విజయోత్సవం ఉండాలని ఆకాంక్షించారు. కృష్ణమ్మ, దుర్గమ్మ సాక్షిగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. మాతృత్వం, వీరత్వం, ధీరత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమేనన్నారు.

మహిళా హక్కులపై చైనా తీర్మానం

- మానవ హక్కుల మండలిలో ఆమోద ముద్ర



జెనీవా : మహిళా హక్కులపై చైనా మరికొన్ని దేశాలు కలిసి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ) సమావేశం ఏకాభిప్రాయంతో ఆమోదించింది. బీజింగ్ డిక్లరేషన్ అండ్ ప్లాట్‌ఫారమ్ ఫర్ యాక్షన్ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చైనా, స్విట్జర్లాండ్‌లోని ఇతర అంతర్జాతీయ సంస్థలు కలిసి ఈ తీర్మానాన్ని రూపొందించాయి. ఐరాసలో చైనా శాశ్వత ప్రతినిధి చెన్ జూ ఈ ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. చైనాతో పాటు డెన్మార్క్, ఫ్రాన్స్, కెన్యా, మెక్సికోలు కలిసి ఈ తీర్మానాన్ని మండలి సమావేశాల్లో ప్రవేశపెట్టాయి. ఈ చొరవకు 112 దేశాలు మద్దతిచ్చాయి. అంతర్జాతీయంగా మహిళా హక్కుల అభివృద్ధిలో చారిత్రిక మైలురాయిగా నిలిచిపోయిన బీజింగ్ డిక్లరేషన్, ప్లాట్‌ఫారమ్ ఫర్ యాక్షన్‌ను 1990వ దశకంలో జరిగిన నాల్గవ ప్రపంచ మహిళా సదస్సు ఆమోదించింది. గత మూడు దశాబ్దాల్లో మహిళల సామాజిక స్థితిగతులు గణనీయంగా మెరుగుపడ్డాయని చెన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. డిక్లరేషన్‌లో పేర్కొన్న లక్ష్యాలను పూర్తిగా సాధించడంలో ఇంకా సవాళ్లు మిగిలివున్నాయన్నారు. ఆ డిక్లరేషన్ స్ఫూర్తిని పునరుజ్జీవింప చేయడం ఈ తీర్మానం ప్రధాన లక్ష్యంగా వుంది. లింగ సమానతను శీఘ్రగతిన సాధించాలన్న ఆకాంక్ష ప్రతిబింబిస్తోంది. ఈ సవాళ్లను ఎదుర్కొనడంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని ఈ తీర్మానం కోరుతోంది. వచ్చే ఏడాదిలో లింగ సమానత్వంపై, మహిళా సాధికారతపై అంతర్జాతీయ నేతలతో సమావేశాలను ఏర్పాటు చేయాలని కూడా చైనా ప్రతిపాదించింది.

దరఖాస్తుల ఆదాయం రూ.1,742 కోట్లు

- ఏపీలో మద్యం షాపులకు 87,116 అప్లికేషన్లు స్వీకరణ
- 16 నుంచి కొత్త షాపుల్లో విక్రయాలు



అమరావతి : మద్యం నూతన పాలసీలో భాగంగా నోటిఫై చేసిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. ఈ దరఖాస్తుల ద్వారా నాన్ రిఫండబుల్ డిపాజిట్‌లతోనే ప్రభుత్వ ఖజానాకు రూ.1,742 కోట్ల ఆదాయం సమకూరింది. 3,396 షాపులకు 87,116 దరఖాస్తులు అందాయి. శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకూ దరఖాస్తులకు అధికారులు అవకాశం కల్పించిన విషయం విదితమే. ఆఫ్‌లైన్ విధానంలో సంబంధిత ఎక్సైజ్‌శాఖ కార్యాలయాల వద్ద దరఖాస్తులు సమర్పించే వారికి రాత్రి 7 గంటలకు క్యూ లైన్‌లో ఉన్నవారికి మాత్రమే టోకెన్లు ఇచ్చి వారి నుంచే దరఖాస్తులు స్వీకరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందించడానికి రాత్రి 7 గంటల వరకే డెడ్ లైన్‌గా నిర్ణయించగా, దరఖాస్తు చేసిన వారు రూ.2 లక్షల డిపాజిట్ చెల్లించేందుకు మాత్రం శుక్రవారం రాత్రి 12 గంటల వరకూ అవకాశం కల్పించారు. జిల్లాల వారీ వివరాలు పరిశీలిస్తే.. ఎన్‌టిఆర్ జిల్లాలో అత్యధికంగా 113 షాపులకు 5,764 దరఖాస్తులు అందగా, 175 షాపులకు 5,362 దరఖాస్తులతో పశ్చిమ గోదావరి జిల్లా ద్వితీయ స్థానంలో ఉంది. ఎఎస్ఆర్ జిల్లాలో 40 షాపులకు 1,179 దరఖాస్తులతో చివరి స్థానంలో నిలిచింది. తిరుపతి జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా 227 షాపులు ఉన్నా.. అధికారుల అంచనాలకు భిన్నంగా 3,659 దరఖాస్తులు మాత్రమే అందాయి. ఈ ప్రక్రియలో భాగంగా 12, 13వ తేదీల్లో దరఖాస్తుల పరిశీలన, లాటరీకి అవసరమైన ఏర్పాట్లు చేస్తారు, 14వ తేదీన డ్రా నిర్వహించి, ఎంపికైన వారి వివరాలు వెల్లడిస్తారు. 16 నుంచి ప్రైవేటు మద్యం షాపుల నుంచి విక్రయాలు చేపడతారు. రెండేళ్లపాటు ఈ పాలసీ అమలులో ఉండనుంది.

చివరి 4 రోజుల్లో అత్యధికం

సెప్టెంబరు 30వ తేదీన ఎక్సైజ్‌శాఖ నూతన పాలసీలో భాగంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పటి నుంచి అధికారులు దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపట్టారు.

జేపీ విగ్రహానికి నివాళులర్పించేందుకు నిరాకరణ

- యోగి ప్రభుత్వంపై అఖిలేశ్ ఆగ్రహం
- ఎన్డీఏకు మద్దతు ఉపసంహరించుకోండి : నితీశ్‌కు సూచన



లక్నో : సోషలిస్ట్ నేత లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసేందుకు వెళ్లాలనుకున్న మాజీ సీఎం, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్‌కు ఉత్తర ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. లక్నోలోని గోమతినగర్ ప్రాంతంలో ఉన్న జయప్రకాష్ నారాయణ్ ఇంటర్నేషనల్ సెంటర్ (జేపీఎన్ఐసీ) గేటు వద్ద ఉన్న జేపీ విగ్రహంపాంతాన్ని ఏటా సమాజ్‌వాదీ పార్టీ నేతలు సందర్శించి, నివాళులర్పిస్తారు. అక్కడ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, జెడ్ ప్లస్ భద్రత కల్పించడం సాధ్యం కాదని పేర్కొంటూ రాష్ట్రప్రభుత్వం అఖిలేశ్ యాదవ్ సందర్శనకు అనుమతిని నిరాకరించింది. దీంతో, ఆయన తన నివాసం వద్దకు చేరుకున్న వేలాదిమంది కార్యకర్తలతో కలిసి జేపీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలేశ్ మాట్లాడుతూ "లోక్‌నాయక్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేయకుండా అడ్డుకుంది. అయినప్పటికీ రహదారిపై ఆయనకు నివాళులర్పించాం. జయప్రకాష్ నారాయణ్ గౌరవార్థం నిర్మించిన విగ్రహాన్ని విక్రయించాలని బీజేపీ ప్రభుత్వం యత్నిస్తోంది. ఇటువంటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని ఎలా ఆశించగలమని' ప్రశ్నించారు. కేంద్రంలోని ఎన్డీఏలో ఉన్న జేడీయూ మద్దతు ఉపసంహరించుకోవాలని నితీశ్‌కుమార్‌కి అఖిలేశ్ సూచించారు. " జయప్రకాష్ నారాయణ్ ఉద్యమం నుంచి నితీశ్ కుమార్ వచ్చారు. సోషలిస్టు భావాలను అనుసరించని ప్రభుత్వం నుంచి నితీశ్ కుమార్ వైదొలగాలి" అని అన్నారు.

మహారాష్ట్రలో ముదిరిన రాజకీయం

- క్యాబినెట్ మీటింగ్ నుంచి డిప్యూటీ సీఎం వాకౌట్

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహాయుతి ప్రభుత్వంలోని భాగస్వామ్య పార్టీల మధ్య లుకలుకలు తీవ్రస్థాయికి చేరాయి. సీఎం ఏక్‌నాథ్ శిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో ఎన్సీపీ చీఫ్, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విభేదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం క్యాబినెట్ సమావేశం ప్రారంభమైన పది నిమిషాల తర్వాత ఆయన అజిత్ వాకౌట్ చేశారు. విరార్ - అలీబాగ్ కారిడార్ ప్రాజెక్ట్ ఈ వివాదానికి కారణంగా తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టుకు ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇవ్వాలని సీఎం శిండే ఆదేశించారు. కాగా, ఆర్థిక శాఖ బాధ్యతలు చూస్తున్న అజిత్ పవార్ ఆ ఫైల్‌పై ఇంకా సంతకం చేయలేదని తెలుస్తోంది. దీంతో శుక్రవారం మంత్రివర్గం సమావేశంలో ఈ విషయంపై చర్చ జరగడంతో అజిత్ పవార్ మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు అజిత్ పవార్‌ను పక్కన పెట్టేందుకు బీజేపీ, శివసేన ప్రయత్నిస్తున్నాయన్న లీకులు వినిపిస్తున్నాయి.

అమెరికా మిత్రదేశాలకు ఇరాన్ 'రహస్య హెచ్చరిక' జారీ

వాల్ స్ట్రీట్ జర్నల్



వాల్ స్ట్రీట్ జర్నల్ ఉదహరించిన పేరులేని అరబ్ అధికారుల ప్రకారం, ఇరాన్‌పై ఎటువంటి సంభావ్య దాడిలో ఇజ్రాయిల్‌కు సహాయం చేయవద్దని జోర్డాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఖతార్‌తో సహా మధ్యప్రాచ్యంలోని అనేక అమెరికా మిత్రదేశాలను టెహ్రాన్ హెచ్చరించింది. ఈ నెల ప్రారంభంలో ఇరాన్ ఇజ్రాయిల్‌పై సుమారు 180 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన తర్వాత తీవ్ర ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ చేస్తున్న బెదిరింపులకు ప్రతిస్పందనగా "రహస్య దౌత్య మార్గాల" ద్వారా ఇరాన్ ఇలా హెచ్చరికను జారీ చేసింది.

ఇరాన్ అణు కేంద్రాలు, చమురు మౌలిక సదుపాయాలపై విధ్వంసక ప్రతీకార దాడులకు దిగుతామని ఇజ్రాయిల్ అధికారులు ప్రకటిస్తున్న నేపథ్యంలో అమెరికా తన ప్రతిస్పందనను పరిమితం చేయడానికి, ఆ ప్రాంతం అంతటా వ్యాపించే విస్తృత యుద్ధాన్ని నివారించడానికి ప్రయత్నిస్తోంది. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సంఘర్షణ శక్తి-సంపన్నమైన పెర్షియన్ గల్ఫ్ దేశాల్లో వారి స్వంత చమురు సౌకర్యాల భద్రత గురించి ఆందోళనలను లేవనెత్తింది. వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రకారం, ఈ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలు, బలగాలు తప్పుడు అంచనాల కూడా ప్రమాదంలో పడవచ్చు, ఇది ఊహించని పరిణామాలకు దారితీయవచ్చు.

అమెరికా దళాలకు ఆతిథ్యం ఇస్తున్న పలు దేశాల అధికారులతో మాట్లాడుతూ తమ దేశాల్లోని సైనిక మౌలిక సదుపాయాలు లేదా గగనతలాన్ని ఇరాన్‌పై ఎలాంటి ప్రమాదకర కార్యకలాపాలకు ఉపయోగించకూడదని ప్రెసిడెంట్ జో బైడెన్ పరిపాలనకు తెలియజేశాయని చెప్పారు. గురువారం ఒక ప్రత్యేక నివేదికలో, రాయిటర్స్ మూడు మూలాలను ఉదహరిస్తూ, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈలు వాషింగ్టన్‌తో ఇజ్రాయిల్ జెట్‌లు తమ గగనతలాన్ని దాడికి అనుమతించబోమని చెప్పాయి.

కొంతమంది ప్రాంతీయ భాగస్వాములు తమ ఆందోళనలను పెంటగాన్‌కు వ్యక్తం చేశారని అమెరికా రక్షణ అధికారులు అంగీకరించారు. అయితే ఈ అభ్యర్థనలు వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రకారం అనధికారికంగా ఉన్నాయి.

ఇరాన్ తనను తాను రక్షించుకోవడానికి, ఇజ్రాయిల్ చేసే ఏదైనా సంభావ్య దాడికి వ్యతిరేకంగా ప్రతీకారం తీర్చుకోవడానికి పూర్తిగా సిద్ధంగా ఉంది. ఇంధన రంగంపై ఇజ్రాయిల్ దాడికి ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటుంది. ఇరాన్ చమురు మౌలిక సదుపాయాలను ఇజ్రాయిల్ లక్ష్యంగా చేసుకుంటే, ఆ దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలపై దాడి చేయడం ద్వారా టెహ్రాన్ ప్రతిస్పందిస్తుందని వాల్ స్ట్రీట్ జర్నల్‌కు తెలిసింది. పవర్ ప్లాంట్లు లేదా అణు సౌకర్యాలు వంటి ఇతర మౌలిక సదుపాయాలపై దాడులు కూడా ఇజ్రాయిల్‌లోని సంబంధిత ఇన్‌స్టాలేషన్‌లపై ప్రతీకార దాడులను ప్రేరేపిస్తాయి.

అక్టోబరు 1న ఇజ్రాయిల్‌పై జరిగిన భారీ బాలిస్టిక్ క్షిపణి దాడి ఫలితంగా ఇజ్రాయిల్ పౌరులకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, కేవలం సైనిక సౌకర్యాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ పేర్కొంది. క్షిపణి శిథిలాల కారణంగా నలిగిన పాలస్తీనియన్ వ్యక్తి మాత్రమే గాయపడ్డాడు. ఎటువంటి అసమాన ప్రతీకార చర్యలు తీసుకోవద్దని టెహ్రాన్ పశ్చిమ జెరూసలేంను హెచ్చరించింది. అయినప్పటికీ, సంభావ్య ఇజ్రాయిల్ దాడి పౌరులకు హాని కలిగించినట్లయితే, తమ అణు సిద్ధాంతాన్ని సవరించడానికి కూడా వెనుకాడమని ఇరాన్ ప్రకటించింది.

డాలర్‌ను ఆయుధీకరించిన అమెరికా

జెఫ్రీ సాక్స్



అమెరికా ప్రభుత్వం డాలర్‌ను మారకం మాధ్యమంగా లేదా విలువ నిల్వగా ఉపయోగించకుండా ఆయుధీకరించిందని అమెరికన్ ఆర్థికవేత్త, పబ్లిక్ పాలసీ విశ్లేషకుడు జెఫ్రీ సాక్స్ చెప్పాడు. బ్రిక్స్ ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశానికి వీడియో లింక్ ద్వారా గురువారం చేసిన ప్రసంగంలో సాక్స్ ఇలా వ్యాఖ్యానించాడు. ఈ నెలాఖరులో కజాన్‌లో జరగనున్న బ్రిక్స్ 2024 శిఖరాగ్ర సమావేశానికి ముందు అంతర్జాతీయ ద్రవ్య, ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడంపై చర్చించేందుకు అధికారులు మాస్కోలో సమావేశమయ్యారు.

అమెరికన్ ఆర్థికవేత్త ప్రకారం, స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం ద్వారా డాలర్ ఆయుధీకరణ స్పష్టంగా జరిగింది. ఇరాన్, వెనిజులా, ఆఫ్ఘన్, ఇతర దేశాల నిధులను అమెరికా ప్రభుత్వం స్తంభింపజేయడాన్ని కూడా అతను ప్రస్తావించాడు. అమెరికా, దాని మిత్రదేశాలు రష్యా సెంట్రల్ బ్యాంక్ ఆస్తుల్లో సుమారు 300 బిలియన్ డాలర్లను స్తంభింపజేసాయి. వీటిలో సుమారు 5 బిలియన్ల అమెరికన్ బ్యాంకుల్లో ఉన్నాయి. దాని ఉక్రెయిన్-సంబంధిత ఆంక్షల ప్రచారంలో భాగంగా ఏప్రిల్‌లో, అధ్యక్షుడు జో బైడెన్ అమెరికాలో ఉన్న రష్యన్ నిధులను స్వాధీనం చేసుకోవడానికి, వాటిని ఉక్రెయిన్ పునర్నిర్మాణ నిధికి బదిలీ చేయడానికి అనుమతించే బిల్లుపై సంతకం చేశాడు.

"మీరు డాలర్‌ను చెల్లింపుల విధానంగా ఉపయోగించలేరు" అని సాక్స్ చెప్పారు. ఒక అధ్యక్షుడు మాత్రమే ఆర్డర్లపై సంతకం చేయవచ్చు. రష్యన్ ఆస్తుల్లో బిలియన్ల డాలర్లను స్వాధీనం చేసుకోవచ్చు. అమెరికా కరెన్సీ "దూకుడు విధాన సాధనంగా మారింది" అని అతను ముగించాడు. "నేను గత 15 ఏండ్లుగా నా స్వంత ప్రభుత్వానికి చెప్పాను. ఇది చేయడం ఆపండి అని, ఇది వెర్రితనం అని, ఇది డాలర్‌పై నమ్మకాన్ని నాశనం చేస్తుందని, మీరు ఇలాంటి వ్యవస్థతో కొనసాగలేరు అని కూడా చెప్పాను" అని జెఫ్రీ సాక్స్ అన్నాడు.

అమెరికా ఆంక్షల బెదిరింపులు లేకుండా సాధారణ వాణిజ్యాన్ని కలిగి ఉండాలని చైనా కోరుకుంటోందని, అయితే, చైనా బ్యాంకులు స్విఫ్ట్ సిస్టమ్‌లో భాగమైనప్పటికీ, అంతర్జాతీయ ఆర్థిక నెట్‌వర్క్ తెగిపోతుందనే భయంతో వారు కట్టుబడి ఉండాలని ఆయన సూచించాడు. "కాబట్టి, పాయింట్ మాకు ప్రత్యామ్నాయాలు కావాలి, ఇది స్పష్టంగా ఉంది," అని సాక్స్ పేర్కొన్నాడు. "వాస్తవానికి, దేశాలకు డాలర్ యేతర చెల్లింపు విధానాలు అవసరం. డాలర్ చెల్లింపు వ్యవస్థల్లో నిమగ్నమై లేని కొన్ని శీఘ్ర, ప్రత్యేక-వెహికిల్ సంస్థలు మాకు అవసరం అవుతాయి..." "అమెరికా భావాన్ని, మర్యాదను, చట్టబద్ధతను తిరిగి పొంది, ఏకపక్ష ఆంక్షలు విధించడాన్ని ఆపివేస్తేనే ఉత్తమ ప్రత్యామ్నాయం" అని ఆర్థికవేత్త నొక్కిచెప్పాడు. అంతర్జాతీయ చట్టం, ఐక్యరాజ్య సమితి చార్టర్ ప్రమాణాల ప్రకారం అమెరికా చర్యలు పూర్తిగా తప్పు, చట్టవిరుద్ధం అని ఐక్యరాజ్య సమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సొల్యూషన్స్ నెట్‌వర్క్ అధ్యక్షుడు కూడా అయిన సాక్స్ అన్నాడు.